మన ప్రజావాణి
manaprajavaani.net
Follow us on :
సమగ్ర తెలుగు దిన పత్రిక

విలేకరులు కావలెను
హైదరాబాద్ కేంద్రంగా దిగ్విజయంగా నడుపబడుతున్న
మన ప్రజావాణి మన ప్రజావాణి NEWS TV కు
తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో పనిచేయుటకు జిల్లాల వారిగా, మండలాల వారిగా విలేఖరులు కావలెను.
( అనుభవం గల వారికి ప్రాధాన్యత )
మన ప్రజావాణి మన ప్రజావాణి NEWS TV
Ph: 9440032006

తెలంగాణ - ఆంధ్రప్రదేశ్ సంపుటి : 01 సంచిక : 306 మంగళవారం , నవంబర్ 04, 2025 , పేజీలు -12 వెల: 2/-
Circulated to Hyderabad, Rangareddy, Karimnagar, Nalgonda, Adilabad, Mahaboobnagar, Khammam, Medak, Warangal, Nizamabad

# దూసుకొచ్చిన మృత్యువు

## చేవెళ్ల వద్ద ఘోర రోడ్డు ప్రమాదం

### ఆర్టీసి బస్సును ఢీకొన్న కంకర టిప్పర్ -ప్రమాదంలో 24 మంది మృతి

**పులువురికి తీవ్ర గాయాలు**

**క్షతగాత్రులు ఆస్పత్రికి తరలింపు**

**మృతుల సంఖ్య పెరిగే అవకాశం**



రంగారెడ్డి,నవంబర్ 03: రంగారెడ్డి జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. తాండూరు డిపోనకు చెందిన ఆర్టీసీ బస్సును కంకర లోడుతో వెళ్తున్న లారీ ఢీకొట్టింది. చేవెళ్ల మండలం మిర్జాగూడ సమీపంలో ఈ ఘటన చోటుచేసుకుంది. ఈ ప్రమా దంలో 24 మంది మృతి చెందగా.. 20 మంది తీవ్రం గా గాయడ్డారు. బస్సుపై కంకర లోడు పడిపోవడంతో పలువురు ప్రయాణికులు దానికింద కూరుకుపోయారు. మృతుల్లో 10 మంది మహిళలు, 8 మంది పురుషులు, ఒక చిన్నారి ఉన్నారు. ప్రమాద సమయంలో ప్రయాణికుల ఆర్తనాదాలతో ఆ ప్రాంతం హృదయ విదారకంగా మారింది. పోలీసులు ఘటనాస్థలికి చేరుకుని మూడు జేసీబీల సాయంతో సహాయక చర్యలు చేపట్టారు. కంకరలో కూరుకుపోయిన వారిని బయటకు తీసారు. క్షతగాత్రులను చేవెళ్ల ప్రభుత్వాసుపత్రికి తరలించారు. మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశముంది. 14 మృతదేహాలకు చేవెళ్ల ప్రభుత్వాసుపత్రిలో పోస్టుమార్టం పూర్తయినట్లు మంత్రి దామోదర రాజనర్సింహ వెల్లడించారు. క్షతగాత్రుల్లో ఐదుగురి పరిస్థితి విషమంగా ఉన్నట్లు చెప్పారు. టీఎస్ 34 టీఏ 6354 మిగతా2లో...



## రాజకీయ దురుద్దేశంతోనే

# ఎస్ఎల్‌బిసి పడవు

- పదేళ్లలో పనులు చేయలేకపోయిన కెసిఆర్
- కమిషన్లు రావనే ప్రాజెక్టుపై అశ్రద్ధ
- ఇప్పుడేమో హరీష్ రావు అవాకులుచవాకులు
- ఎట్టి పరిస్థితుల్లోనూ టన్నెల్ పనులు పూర్తి చేస్తాం
- టన్నెల్ నిర్మాణపనులపై సిఎం రేవంత్ పరిశీలన

నాగర్‌కర్నూల్,నవంబర్3: రాజకీయ దురుద్దేశంతోనే కేసీఆర్ హయాంలో ఎస్ఎల్‌బీసీ ప్రాజెక్టును పక్కకు పెట్టారని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. తప్పులు చేసి.. అప్పులు చేసి దోపిడీ చేశారనే కారణంతోనే ప్రజలు బీఆర్ఎస్‌ని పక్కన బెట్టారని ఆరోపించారు. ఈ ప్రాజెక్టు పూర్తి చేయకపోతే తెలంగాణ ప్రజలు బీఆర్ఎస్ నేతలని క్షమించరని హెచ్చరించారు. ఎట్టి పరిస్థితుల్లోనైనా ఎస్ఎల్‌బీసీ టన్నెల్‌ని తమ ప్రభుత్వంలో పూర్తి చేస్తామని సీఎం రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు. ఎస్ఎల్‌బీసీ విషయంలో తమ ప్రభుత్వంపై మాజీ మంత్రి హరీశ్‌రావు చిల్లర మాటలు మానుకోవాలని మిగతా2లో...

## పేదలపై బుల్‌డోజర్లు

# అడ్డుకుందాం

**కారు, బుల్డోజర్‌కు మధ్యపోటీ**

**జూబ్లీహిల్స్‌లో సునీతను గెలిపించాలి**

**రేవంత్ హయాంలో అన్నీ లూటిఫికేషన్‌లే**

**బోరబండ రోడ్‌షోలో కెటిఆర్ విమర్శ**




హైదరాబాద్,నవంబరు3: పేదల ఇళ్లపైకి బుల్డోజర్లు రాకూడదంటే సునీతమ్మను గెలిపించాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపునిచ్చారు. కారు, బుల్డోజర్లు మధ్య ఎన్నికలు జరుగుతున్నాయని తెలిపారు. బుల్డోజర్ ప్రభుత్వానికి బుద్ధి చెప్పాలని సూచించారు. మిగతా2లో...



## ప్రమాద ఘటనపై సిఎం రేవంత్ దిగ్భ్రాంతి

**- తక్షణ సహాయక చర్యలకు ఆదేశం**

రంగారెడ్డి, నవంబర్ 03: చేవెళ్ల మండలంలో జరిగిన రోడ్డు ప్రమాదంపై సీఎం రేవంత్ రెడ్డి మిగతా2లో...

# కోదండరామ్‌తో మంత్రుల భేటీ

### - జూబ్లీహిల్స్‌లో కాంగ్రెస్‌కు తెజస మద్దతు



హైదరాబాద్,నవంబరు 3: జూబ్లీ హిల్స్ బైపోల్‌లో కాంగ్రెస్‌కు టీజేఎస్ మద్దతివ్వడాన్ని స్వాగతిస్తున్నామని మంత్రి వివేక్ వెంకటస్వామి అన్నారు. షేక్ పేట డివిజన్ బూత్ ఇన్ చార్జ్ లతో మంత్రి వివేక్, అజారుద్దీన్ , కొండా సురేఖ, టీజేఎస్ అధ్యక్షులు కోదండరాం సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడిన మంత్రి వివేక్ వెంకటస్వామి.. తెలంగాణ ఉద్యమంలో కోదండరాం కీలక పాత్ర పోషించారని తెలిపారు. కోదండరాం తెలంగాణ మిలియన్ మార్చ్ లో ముందుండి పోరాటం చేశారన్నారు. నవీన్ యాదవ్ కు టీజేఎస్ మద్దతూ ఇస్తోందన్నారు. కోదండరాం తమకు మద్దతివ్వడం సంతోషంగా మిగతా2లో...

## రాష్ట్రపతి, ప్రధాని మోడీ

# సంతాపం

**మృతుల కుటుంబాలకు 2లక్షల సాయం ప్రకటన**



న్యూఢిల్లీ, నవంబర్ 03: తెలంగాణలోని చేవెళ్లలో జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంపై రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, ప్రధాని నరేంద్ర మోదీ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. క్షతగ్రాతులు త్వరగా కోలుకోవాలని ప్రార్థిస్తున్నట్లు తెలిపారు. మృతుల కుటుంబాలకు రూ.2 లక్షలు, గాయపడిన వారికి రూ.50 వేల చొప్పున ఆర్థిక సాయం అందించనున్నట్లు ప్రధాని తెలిపారు. రంగారెడ్డి జిల్లా చేవెళ్ల మండలం మిర్జాగూడ సమీపంలో చోటుచేసుకున్న ఘోర రోడ్డు ప్రమాదంలో 19 మంది మృతి చెందారు. పలువురు తీవ్రంగా గాయపడ్డారు.

## శీతాకాలం అతిథులకు

# పులికాట్ ఆహ్వానం

- ఫ్లెమింగో పక్షుల రాకపై పవన్ పోస్ట్
- ఫ్లెమింగోల రక్షణకు చర్యలు తీసుకోవాలని ఆదేశం



అమరావతి,నవంబర్ 03: పులికాట్ సరస్సుకు శీతాకాలం అతిథుల రాక మొదలైందని డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ తెలిపారు. సైబీరియన్ పక్షుల రాకపై సోషల్ మీడియా ఎక్స్ వేదికగా పవన్ స్పందించారు. పులికాట్ సరస్సుకు సైబీరియన్ పక్షులు వస్తున్నాయని.. వేల కిలోమీటర్లు ప్రయాణం చేసి వస్తున్న సైబీరియన్ పక్షులు, ఫ్లెమింగోలు అందరికీ కనువిందు చేయడానికి సిద్ధమయ్యాయన్నారు. ఆహారం, విశ్రాంతి నిమిత్తం ఆరు నెలలపాటు మన పులికాట్ పరిసరాల్లో ఉంటా యని తెలిపారు. అందుకే ప్రతి ఏటా ఈ నీటి పక్షుల రాకను 'ఫ్లెమింగో ఫెస్టివల్' పేరిట ఘనంగా వేడుక చేసుకుంటామన్నారు. మూడు రోజుల పండుగకు రాష్ట్రం నలుమూలల నుంచి ఏడు నుంచి ఎనిమిది లక్షల మంది పక్షి ప్రేమికులు హాజరవడం ఫ్లెమింగోలతో ఉన్న అనుబంధానికి నిదర్శనమని ఉప ముఖ్యమంత్రి చెప్పుకొచ్చారు. ముద్దుగా రాజహం స అని పిలుచుకునే ఫ్లెమిం గోలు జీవ వైవిధ్యానికి ప్రతీకలుగా నిలుస్తా యన్నారు. అక్టోబర్ మాసంలో వచ్చి మార్చిలో మిగతా2లో...

## చేవెళ్ల ప్రమాదంలో

# ఇరుకు రోడ్డు కూడా ఓ కారణం

- అతివేగం కూడా ప్రమాదాలకు కారణం అవుతోంది
- స్పీడ్ కంట్రోల్ అమలుపై దృష్టి సారించాలి
- అధికారులతో సమీక్షించిన మంత్రి పొన్నం



హైదరాబాద్,నవంబరు3: చేవెళ్ల వద్ద జరిగిన బస్సు ప్రమాదంలో రెండు వాహనాలకు ఫిట్‌నెస్ సర్టిఫికెట్ ఉన్నప్పటికీ.. ఇరుకు రోడ్డు, డివైడర్ లేకపోవడం ప్రమాదానికి ఒక కారణంగా తోస్తున్నదని రవాణాశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. ప్రమాద. తీవ్రత కూడా అధికంగా ఉందన్నారు. అలాగే వాహనాల స్పీడ్ లాక్ ఎంతవరకు అమలవు తుందో చూడాలని అధికారులకు సూచించారు. రంగారెడ్డి జిల్లా చేవెళ్లలో బస్సు దుర్ఘటన నేపథ్యంలో తెలంగాణ రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ఉన్నతస్థాయి సమావేశం నిర్వహించారు. వరుస ప్రమాదాలు, నివారణా చర్యలపై జూమ్ వేదికగా నిర్వహించిన ఈ కీలక భేటీలో స్పెషల్ చీఫ్ సెక్రటరీ వికాస్ రాజ్, రవాణాశాఖ కమిషనర్ ఇలంబర్తి , జేటీసీలు, డీటీసీలు, ఇతర రవాణాశాఖ అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అధికారులకు ఆయన పలు కీలక ఆదేశాలు జారీ చేశారు. వాహనదారులు నిబంధనలు ఉల్లంఘిస్తే ట్రిపుల్ పెనాల్టీ వేయాలి. రవాణాశాఖ అధికారులు ఎన్‌ఫోర్స్‌మెంట్ సీరియస్‌గా, క్రియాశీలంగా ఉండాలి. లారీలు ఇసుక, డస్టును తరలిస్తే.. టార్పాలిన్లు కప్పి ఉంచాలి. రైతులు ధాన్యం తరలింపు వాహనాలపై వేధింపులకు మిగతా2లో...

# దూసుకొచ్చిన మృత్యువు

(మొదటి పేజీ తరువాయి)

నంబరు గల ఆర్టీసీ బస్సు తాండూరు నుంచి హైదరాబాద్ వెళ్తుండగా ఈ ప్రమాదం జరిగింది. తాండూరులో ఉదయం 4.40 గంటలకు బస్సు బయల్దేరింది. అక్కడ 30 మందికి పైగా ఉద్యోగులు, కళాశాలలకు వెళ్లే ఉద్యోగులు ఎక్కారు. మొత్తంపై బస్సులో సుమారు 72 మంది ప్రయాణికులు ఉన్నారు. విద్యార్థులు హైదరాబాద్‌లోని పలు కళాశాలల్లో చదువుతున్నట్లు సమాచారం. ఆదివారం సెలవు కావడంతో ఇళ్లకు వెళ్లి.. తిరిగి నగరానికి వస్తుండగా ఈ ఘటన జరిగింది. రోడ్డు ప్రమాదంతో హైదరాబాద్-బీజాపూర్ హైవేపై భారీగా ట్రాఫిక్‌జామ్ అయింది. ఈ ఘటనతో చేవెళ్ల-వికారాబాద్ మార్గంలో పెద్ద ఎత్తున వాహనాలు నిలిచిపోయాయి. ఘటనాస్థలంలో సహాయక చర్యలు కొనసాగుతున్నాయి. ఇప్పటి వరకు 15 మంది ప్రయాణికులతో పాటు బస్సు కండక్టర్ రాధను పోలీసులు రక్షించారు. కండక్టర్‌కు గాయాలు కావడంతో ఆమెను ఆస్పత్రికి తరలించారు. సహాయక చర్యలు జరుగుతున్న సమయంలో చేవెళ్ల సీఐ భూపాల్ శ్రీధర్‌పైకి జేసీబీ ఎక్కడంతో ఆయన ఎడమ కాలికి గాయమైంది. సీఐను చేవెళ్ల ఆస్పత్రికి తరలించి చికిత్స అందించారు. ఆర్టీసీ బస్సు, టిప్పర్ ఢీ కొనడంతో బస్సులోకి టిప్పర్ దూసుకెళ్ళింది. ఈ ప్రమాదం జరిగినప్పుడు బస్సులో 70 మంది ప్రయాణికులు ఉన్నట్లు సమాచారం. ప్రమాదం జరగటంతో సీట్లలోనే వీరు ఇరుక్కుపోయారు. టిప్పర్ లోని కంకర బస్సులో పడడంతో ముందు వరుసలో ఉన్న 5 సీట్లు డ్యామేజ్ అయ్యాయి. అయితే ఈ ప్రమాదంలో మృతి చెందిన వారి సంఖ్య పెరిగే అవకాశం ఉందని అధికారులు అంచనా వేస్తున్నారు. కాగా ఇప్పటికే ఈ ప్రమాదంలో బస్సులో ఇరుక్కుపోయి.. గాయపడిన 15 మందిని స్థానిక ఆసుపత్రికి తరలించారు. ఇంకా సహాయక చర్యలు కొనసాగుతున్నాయి. ప్రమాదానికి గురైన బస్సు తాండూరు నుండి హైదరాబాద్ వెళ్తుండగా చేవెళ్ల మండలం మిర్జాగూడ దగ్గర రోడ్డు ప్రమాదం జరిగింది. దీంతో చేవెళ్ల-వికారాబాద్ మార్గంలో ట్రాఫిక్ జామ్ ఏర్పడింది. ఇటీవల జరిగిన కర్నూల్ బస్సు ప్రమాదంలో 19 మంది సజీవ దహనం అయిన ఘటన మరువకముందే.. ఈ ఘటన జరగడం రాష్ట్రంలో విషాదాన్ని నింపింది. రంగారెడ్డి జిల్లా చేవెళ్ల మండలం మిర్జాగూడ సమీపంలో జరిగిన ఘోర రోడ్డు ప్రమాద దృశ్యాలు పలు హృదయాలను కలిచివేస్తున్నాయి. వాహనాలు వేగంగా ఒకదానికొకటి ఢీ కొనడంతో మృతదేహాలు చెల్లాచెదురుగా పడ్డాయి. ఈ ప్రమాదంలో ఇప్పటివరకు 20 మంది మృతి చెందారు. మరికొంత మంది తీవ్రంగా గాయపడ్డారు. మృతుల్లో బస్సు, లారీ డ్రైవర్లు సహా 10 మంది పురుషులు, 9 మంది మహిళలు, ఒక చిన్నారి ఉన్నారు. ఘటన సమయంలో ప్రయాణికుల ఆర్తనాదాలు చేయడం గుండెను పిండేసేవిగా ఉన్నాయి. పోలీసులు ఘటనాస్థలికి చేరుకుని మూడు జేసీబీల సాయంతో సహాయక చర్యలు చేపట్టారు.

# ప్రమాద ఘటనపై సీఎం రేవంత్ దిగ్భ్రాంతి

(మొదటి పేజీ తరువాయి)

విచారం వ్యక్తం చేశారు. ఘటనపై దిగ్భ్రాంతి చెందారు. అధికారులు వెంటనే అక్కడికి చేరుకొని, అవసరమైన సహాయక చర్యలు చేపట్టాలని సీఎం ఆదేశాలు జారీ చేశారు. ప్రమాదానికి సంబంధించిన పూర్తి వివరాలు ఎప్పటికప్పుడు తెలియజేయాలని రేవంత్ రెడ్డి తెలిపారు. బస్సు ప్రమాదంలో గాయపడిన వారందరినీ వెంటనే హైదరాబాద్‌కు తరలించి మెరుగైన వైద్య చికిత్స అందించేలా ఏర్పాట్లు చేయాలని డీజీపీలను సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు. అందుబాటులో ఉన్న మంత్రులు వెంటనే ప్రమాద సంఘటనకు చేరుకోవాలని పేర్కొన్నారు. సహాయక చర్యలను ముమ్మరం చేయాలని, అందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్‌కు సీఎం సూచించారు. ప్రమాదంపై టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. చేవెళ్ళలో జరిగిన రోడ్డు ప్రమాదంపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. గాయపడ్డ వారికి తగిన వైద్య చికిత్సలు చేయాలని సూచించారు. అవసరమైన సహాయక చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. మృతులకు మహేష్ కుమార్ గౌడ్ ప్రగాఢ సంతాపం తెలియజేశారు.

# శీతాకాలం అతిథులకు పులికాట్ ఆహ్వానం

(మొదటి పేజీ తరువాయి)

తిరిగి వెళ్లిపోయే ఈ విదేశీ అతిథులు... ఏపీ ఆతిథ్యం నచ్చిందో ఏమో ఈ మధ్య ఏడాది పొడుగునా కనువిందు చేస్తున్నాయని అన్నారు. ఎకో టూరిజాన్ని అభివృద్ధి చేసే కార్యక్రమంలో భాగంగా ఫ్లెమింగోలు ఇక్కడ స్థిర నివాసం ఏర్పాటు చేసుకునేందుకు వీలుగా అటవీ శాఖ ఆధ్వర్యంలో అనుకూల పరిస్థితులు కల్పిస్తున్నామని వెల్లడించారు. ఫ్లెమింగోల ఆహారం, విశ్రాంతి, భద్రతకు ఇబ్బందులు కలగకుండా గత కొంత కాలంగా తీసుకుంటున్న చర్యలు సత్ఫలితాలనిస్తున్నాయన్నారు. ఈసారి మూడు రోజుల పండుగతో సరిపెట్టకుండా ఎకో టూరిజాన్ని విస్తరించే పక్రియలో భాగంగా ఫోటోగ్రఫీ, బర్డ్ సీయింగ్, ఎకో క్లబ్ పేరిట వివిధ కార్యక్రమాలకు శ్రీకారం చుట్టామని తెలిపారు. మొంథా తుఫానుకు ముందు నుంచే ఫ్లెమింగోల రాక మొదలయ్యిందని పవన్ అన్నారు. పెను గాలులు, భారీ వర్షాలకు వాటి స్థావరాలకు ఇబ్బంది కలగకుండా అటవీ శాఖ ఆధ్వర్యంలో తగు చర్యలు చేపట్టామన్నారు. రానున్న మూడు నెలలు ఫ్లెమింగోల రక్షణపై ప్రత్యేకంగా శ్రద్ధ పెట్టాలని అటవీ అధికారులకు దిశానిర్దేశర చేశామని తెలిపారు. పులికాట్‌ను ఫ్లెమింగోల శాశ్వత నివాస స్థావరంగా మార్చేందుకు అనుకూలమైన పరిస్థితులు కల్పించేందుకు కృషి చేస్తున్నామన్నారు.

# సైబర్ నేరాల పట్ల సుప్రీంకోర్టు ఆందోళన

## బాధితులు సుమారు 3000 కోట్లు కోల్పోవడం దారుణం

## డిజిటల్ అరెస్టు కేసుల్లో కఠిన శిక్షలు విధించాల్సిందే

**న్యూఢిల్లీ, నవంబర్ 03:** డిజిటల్ అరెస్టు కేసుల్లో కఠిన శిక్షలు విధించాల్సిన అవసరం ఉందని సుప్రీంకోర్టు అభిప్రాయపడింది. చాలా విస్తృత స్థాయిలో జరుగుతున్న సైబర్ నేరాల పట్ల అత్యున్నత న్యాయస్థానం షాక్ వ్యక్తం చేసింది. డిజిటల్ అరెస్టు కేసుల్లో బాధితులు సుమారు 3000 కోట్లు కోల్పోవడం పట్ల కోర్టు ఆందోళన వ్యక్తం చేసింది. సైబర్ నేరాలకు పాల్పడుతున్న మోసగాళ్లు తమకు తాము భద్రతా సిబ్బందిగా, కోర్టు అధికారులుగా, ప్రభుత్వాధికారులు పరిచయం చేసుకుని బెదిరింపులకు పాల్పడు తున్నారు. ఆడియో, వీడియో కాల్స్‌తో బాధితులను పీడిస్తున్నారు. బాధితులను కాల్స్‌తో బందీలుగా చేసి .. డబ్బులు చెల్లించేలా వత్తిడి తెస్తున్నారు. చీఫ్ జస్టిస్ సూర్య కాంత్, ఉజ్వల్ భుయాన్, జోయ్‌మాలా బాగ్చిలతో కూడిన ధర్మాసనం డిజిటల్ అరెస్టు కేసులపై విచారణ చేపట్టింది. ఈ విషయంలో కోర్టుకు సూచనలు చేసేందుకు అమికస్ క్యూరీని నియమించారు. కేంద్ర హోంశాఖ, సీబీఐ సమర్పించిన రెండు నివేదికలను కోర్టు పరిశీలించింది. డిజిటల్ అరెస్టుతో బాధితుల నుంచి సైబర్ నేరగాళ్లు సుమారు మూడు వేల కోట్లు వసూల్ చేయడం షాకింగ్‌గా ఉందని, బాధితుల్లో సీనియర్ సిటిజన్లు ఉన్నారని, ఒకవేళ ఇలాంటి కేసుల్లో కఠినమైన ఆదేశాలు ఇవ్వకుంటే, ఈ సమస్య మరింత జఠిలంగా తయారు అవుతుందని ధర్మాసనం పేర్కొన్నది. జుడిషియల్ ఆదేశాలతో భద్రతా ఏజెన్సీలను బలోపేతం చేయాలని, ఇలాంటి కేసులపై ఉక్కుపాదం మోపాలని కోర్టు పేర్కొన్నది. డిజిటల్ అరెస్టుల కేసులపై నవంబర్ 10వ తేదీ మళ్లీ విచారణ చేపట్టనున్నారు. అమికస్ క్యూరీ ఇచ్చే సూచనల ఆధారంగా కొన్ని ఆదేశాలు ఇవ్వనున్నట్లు కోరింది. సిండికేట్ నేరగాళ్లు ఆఫ్‌షోర్



లొకేషన్ల నుంచి ఇలాంటి నేరాలకు పాల్పడుతున్నారని సీబీఐ తన రిపోర్టులో చెప్పినట్లు జస్టిస్ కాంత్ పేర్కొన్నారు. కేంద్రం, సీబీఐ తరపున సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా వాదించారు. కేంద్ర హోంశాఖకు చెందిన సైబర్ డివిజన్ ఇలాంటి కేసుల్ని డీల్ చేస్తున్నట్లు ఆయన తెలిపారు. హర్యానాకు చెందిన ఓ మహిళ సీజేఐ బీఆర్ గవాయ్‌కి ఇచ్చిన ఫిర్యాదు ఆధారంగా ఈ కేసును వాదిస్తున్నారు. తప్పుడు కోర్టు ఆదేశాలను చూపిస్తూ నేరగాళ్లు ఫ్రాడ్‌కు పాల్పడినట్లు ఆమె ఆరోపించింది. ఆ వృద్ధ మహిళ నుంచి నేరగాళు కోటికిపైగా లూటీ చేశారు. సీబీఐ, ఈడీ, జుడిషియల్ అధికారులమని చెప్పి ఆడియో, వీడియో కాల్స్‌తో బెదిరించారని ఆమె పేర్కొన్నది. అంబాలాలో ఈ ఘటనపై రెండు కేసులు నమోదు అయ్యాయి.

# కోదండరామ్‌తో మంత్రుల భేటీ

(మొదటి పేజీ తరువాయి)

ఉందన్నారు గత ప్రభుత్వ హయాంలో కేటీఆర్ మున్సిపల్ మంత్రిగా ఉన్నా చేసిందేమీ లేదన్నారు మంత్రి వివేక్. తాము రెండు నెలల నుంచి గల్లీగల్లీ తిరిగి సమస్యలు పరిష్కరించామన్నారు. జూబ్లీహిల్స్ ను రోల్ మోడల్ గా తీర్చి దిద్దుతామని చెప్పారు. ఇటీవలే అజారుద్దీన్ ను మంత్రిని చేశామని..ఆరు నెలల్లోపు ఎమ్మెల్సీగా గెలిపిస్తామన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 12 మందిని చైర్మన్ లను చేశాం.. జిల్లాలో మైనార్టీలకు పదవులు ఇచ్చామన్నారు వివేక్.. కోదండరాం పేరు చరిత్రలో నిలిచిపోతుందన్నారు మంత్రి అజారుద్దీన్. తెలంగాణ కోసం గొప్ప పోరాటం చేశారన్నారు. గత ఎన్నికల్లో పోటీ చేసిన తనకు చాలా మంది మద్దతుగా నిలిచారని.. ఇప్పుడు నవీన్ యాదవ్ మద్దతిచ్చి గెలిపించాలన్నారు. కాంగ్రెస్ పార్టీ హామీ ఇస్తే తప్పకుండా నెరవేరుస్తుందన్నారు. 10 ఏళ్లలో బీఆర్ఎస్ చేయని పని కాంగ్రెస్ పార్టీ చేసిందన్నారు. ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని గెలిపించాలన్నారు అజారుద్దీన్. జూబ్లీహిల్స్ ఎన్నికల్లో తెలంగాణ జన సమితి కాంగ్రెస్ పార్టీకి పూర్తిగా మద్దతు ఇస్తుందన్నారు కోదండరాం. ఎన్నికల తరువాత కూడా కాంగ్రెస్ తో కలిసి పని చేస్తామన్నారు. జూబ్లీహిల్స్ లో జన సమితి నాయకులు పూర్తిగా కాంగ్రెస్ కు మద్దతు ఇవ్వాలని పిలుపునిచ్చారు. తాము కాంగ్రెస్ పార్టీకి మద్దతు ఇవ్వాలని తీర్మానం చేశామన్నారు కోదండరాం.

# రాజకీయ దురుద్దేశంతోనే ఎస్ఎల్‌బిసి పడవు

(మొదటి పేజీ తరువాయి)

హితవు పలికారు. నాగర్ కర్నూల్ జిల్లాలోని ఎస్-ఎల్‌బీసీ టన్నెల్ ప్రాంతంపై సీఎం రేవంత్‌రెడ్డి జియో ఫిజికల్ సర్వే నిర్వహించారు.ఎస్ఎల్‌బీసీ టన్నెల్‌ను పూర్తి చేసేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం ఎంతో కృషి చేస్తోందని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. ఈ ప్రాజెక్టు 1983లో మంజూరైందని, ఇప్పటికీ పూర్తికాకపోవడం బాధాకరమని చెప్పారు. నాగర్‌కర్నూల్ జిల్లా మన్నేవారిపల్లెలో పర్యటించిన సీఎం.. హెలీ మాగ్నటిక్ సర్వేకు సిద్ధంగా ఉన్న సర్వే హెలికాప్టర్, అధునాతన పరికరాలను పరిశీలించారు. అనంతరం మాట్లాడుతూ.. టన్నెల్ బోర్ మిషన్‌తో పనులు చేయడం కష్టంగా మారిందని, పనులపై భారత రాష్ట్ర సమితి నాయకులు రాజకీయం చేయడం తగదని అన్నారు. ఎన్ని అవాంతరాలు ఎదురైనా.. టన్నెల్ పనులు పూర్తి చేసి తీరుతామని స్పష్టం చేశారు. ప్రాజెక్టు మంజూరు చేసినప్పుడు టన్నెల్ పనుల అంచనా విలువ రూ.1,968 కోట్లు. రెండు దశాబ్దాలుగా సాగుతున్న టన్నెల్ పనుల్లో ఎన్నో అవాంతరాలు ఎదురయ్యాయి. తెలంగాణ ప్రభుత్వం ఏర్పడేనాటికి 30 కిలోమీటర్ల టన్నెల్ నిర్మాణం పూర్తయింది. కేసీఆర్ ప్రభుత్వం పదేళ్లలో మిగతా 10కి.మీ టన్నెల్ పూర్తి చేయలేదు. పెద్దగా కమిషన్లు రావని ఈ ప్రాజెక్టును పక్కకు పెట్టారు. ఏపీలో జగన్ ప్రభుత్వం పోతిరెడ్డిపాడును విస్తరిస్తుంటే కేసీఆర్ చూస్తూ ఊరుకున్నారు. రూ.2 వేల కోట్లు ఖర్చు చేసి ఉంటే ఉమ్మడి నల్గొండ జిల్లాలకు నీరు అందేది. ఈ ప్రాజెక్టు పూర్తయితే.. కాంగ్రెస్ ప్రభుత్వానికి మంచిపేరు వస్తుందనే దురుద్దేశంతో పట్టించుకోలేదు. కృష్ణా నది మీద చేపట్టిన అన్ని ప్రాజెక్టులను కేసీఆర్ నిర్లక్ష్యం చేశారని విమర్శించారు. గత పదేళ్లలో సాగునీటి ప్రాజెక్టు కాంట్రాక్టర్లకు కేసీఆర్ ప్రభుత్వం రూ.1.86 లక్షల కోట్లు చెల్లించింది. ఆ మొత్తంలో కాళేశ్వరం కాంట్రాక్టర్లకే రూ.1.06 లక్షల కోట్లు చెల్లించారు. గత పదేళ్లలో ఏపీ ప్రభుత్వం కృష్ణా నదిపై ఎన్నో ప్రాజెక్టులు చేపట్టి పూర్తి చేసింది. తెలంగాణలో మాత్రం కేసీఆర్ ప్రభుత్వం కృష్ణానదిపై ప్రాజెక్టులు పూర్తి చేయలేదని రేవంత్‌రెడ్డి అన్నారు.గత పదేళ్లలో ఏ ప్రాజెక్టునూ కేసీఆర్ పూర్తి చేయలేదని మండిపడ్డారు. ఇప్పుడు ఆయా ప్రాజెక్టులపై ఏపీ అభ్యంతరం చెబుతోందని పేర్కొన్నారు. కేసీఆర్ నిర్వాకం వల్లే ఆంధ్రప్రదేశ్‌కు అలుసైపోయామని ఆవేదన వ్యక్తం చేశారు. కేసీఆర్‌కు చిత్తశుద్ధి ఉండి ఉంటే టన్నెల్ పనులు ఎప్పుడో పూర్తయ్యేవని చెప్పుకొచ్చారు. ఎస్-ఎల్‌బీసీని గత కేసీఆర్ ప్రభుత్వం గాలికొదిలేసిందని ధ్వజమెత్తారు. కమిషన్లు రావని మాజీ సీఎం కేసీఆర్, మాజీ మంత్రి హరీశ్‌రావు ఎస్ఎల్‌బీసీని పట్టించుకోలేదని ఫైర్ అయ్యారు. పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో 10 కిలోమీటర్లు కూడా టన్నెల్ పనులు పూర్తికాలేదని చెప్పుకొచ్చారు. టన్నెల్ పూర్తి చేస్తే కాంగ్రెస్‌కు పేరొస్తుందనే కారణంతోనే గాలికొదిలే శారని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. 30 టీఎంసీల తరలింపు, 3 లక్షల ఎకరాలకు సాగునీరు అందించే లక్ష్యంతో 1983లో ఎస్ఎల్‌బీసీ ప్రాజెక్టు మంజూరైందని గుర్తుచేశారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో 2004లో దివంగత మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి ఎస్ఎల్‌బీసీ టన్నెల్-1, టన్నెల్-2 పనులను ప్రారంభించారని చెప్పుకొచ్చారు. రూ.1968 కోట్లతో టెండర్లు పిలిచారని గుర్తుచేశారు. ఈ పనుల నేపథ్యంలో దురదృష్టవశాత్తూ 8 మంది కార్మికులు చనిపోయారని ఆవేదన వ్యక్తం చేశారు. తమకు బాధ ఉన్నా.. ఆ కుటుంబాలను ఆదుకుని పనులు పూర్తి చేసేందుకు ప్రయత్నం చేస్తున్నామని చెప్పుకొచ్చారు. మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డికి ఆర్మీలో ఉన్న పరిచయాలతో ఎస్ఎల్‌బీసీ ప్రాజెక్టును పూర్తి చేసేందుకు కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. ముంపునకు గురవుతున్న మర్లపాడు, కేశ్యతండా, నక్కలగండి తండా ప్రజలను ఆదుకుని, డిసెంబర్ 31వ తేదీలోగా సమస్యలని పరిష్కరిస్తామని మాటిచ్చారు. ఇప్పుడు కాకపోతే ఈ ప్రాజెక్టును ఇంకెప్పుడూ పూర్తి చేసుకోలేమని చెప్పుకొచ్చారు. ఎన్ని అడ్డంకులు వచ్చినా పరిష్కరించి ఈ ప్రాజెక్టు పూర్తి చేస్తామని స్పష్టం చేశారు. ఈ ప్రాజెక్టు పూర్తి చేసుకోకపోతే నల్గొండ, మహబూబ్‌నగర్ జిల్లాల ప్రజలకు తీరని నష్టం కలుగుతుందని సీఎం రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు.

# చేవెళ్ల ప్రమాదంలో ఇరుకు రోడ్డు కూడా ఓ కారణం

(మొదటి పేజీ తరువాయి)

పాల్పడొద్దు. వాణిజ్య, సరుకు రవాణా, ప్రయాణికుల వాహనాలను క్షుణ్ణంగా తనిఖీ చేయాలని అధికారులకు సూచించారు. ఘటన జరిగినప్పుడే దాడులు చేయడం కాదు.. నిరంతరం కార్యాచరణ ప్రణాళిక ఉండేలా కఠినంగా వ్యవహరించాలి. రవాణాశాఖ పట్ల ప్రజలు, ప్రభుత్వంలో గౌరవం పెంపొందించేలా ఉద్యోగులు పనిచేయాలి. సమర్థంగా పనిచేయండి.. నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవు. అధికారులు ప్రత్యేక కార్యాచరణ ప్రణాళికతో ప్రతి జిల్లాలో కఠినంగా వ్యవహరిస్తే రోడ్డు ప్రమాదాలను నియంత్రించవచ్చు. డీటీసీ, ఆర్టీవోలు ఇతర రవాణా శాఖ అధికారులు ఒక్కో జిల్లాలో మూడు బృందాలుగా ఏర్పాటు చేసుకొని నిరంతరం పర్యవేక్షించాలి. నిబంధనలు పాటించని స్లీపర్ బస్సులు, అందులో కార్గో సరుకులు తరలిస్తే కఠినంగా వ్యవహరించండి. స్కూల్ బస్ ఫిట్‌నెస్, హైర్ బస్ ఫిట్‌నెస్, ట్రక్కులు, టిప్పర్‌లు, లారీలు.. వాటి ఫిట్‌నెస్ పర్మిట్‌లపై యాక్షన్ ఎలాన్ సిద్ధం చేయాలి. రాబోయే రోడ్డు భద్రతా మాసంలో మరింత అవగాహన కల్పించాలని ఆదేశించారు.

# పేదలపై బుల్‌డోజర్లు అడ్డుకుందాం

(మొదటి పేజీ తరువాయి)

జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల ప్రచారంలో భాగంగా హైదరాబాద్ బోరబండలో కేటీఆర్ రోడ్ షో నిర్వహించారు. వినాయక నగర్, ఎస్పార్టీ నగర్‌తో పాటు వివిధ ప్రాంతాల నుంచి వేలాదిగా హాజరయ్యారు. కిలోమీటర్‌ల మేర ఇసుకేస్తే రాలనంత మందితో నిండిపోయింద ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.. హైడ్రా బాధితుల బాధను చూస్తే ప్రతి ఒక్కరికి కళ్లల్లో నీళ్లు వస్తాయన్నారు. హైడ్రా పేరుతో వేలాది మంది ఇళ్లను కాంగ్రెస్ ప్రభుత్వం కూల్చిందని కేటీఆర్ అన్నారు. హైడ్రా అనే రాక్షసి మాయం కావాలంటే ఈ నెల 11న కారు గుర్తుకు ఓటేయాలని సూచించారు. ప్రతి పేద వాడికి మేం అండగా నిలబడతాం.. బుల్డోజర్లకు అడ్డంగా పడుకుంటామని స్పష్టం చేశారు. సునీతమ్మకు అండగా నేనున్నా.. కేసీఆర్ ఉన్నారు.. పక్కనే తెలంగాణ భవన్ ఉందని తెలిపారు. అర్ధరాత్రి ఫోన్ చేసినా అర్ధగంటలో మీ వద్దకు వస్తామని స్పష్టం చేశారు. కాంగ్రెస్ వాళ్లు భయపెడితే.. మేం వచ్చి వాళ్ల సంగతి తేలుస్తామని స్పష్టం చేశారు. కేసీఆర్ తిరిగి ఈ రాష్ట్రానికి నాయకత్వం వహించాలని ప్రజలు కోరుకుంటున్నారని కేటీఆర్ తెలిపారు. ఒక్కరిని కూడా మోసం చేయకుండా కాంగ్రెస్ ప్రభుత్వం విడిచిపెట్టలేదని అన్నారు. కాంగ్రెస్ హామీలు ఇచ్చి రెండే÷-ళ్లైంది.. ఇంకా అమలు కావట్లేదని తెలిపారు. స్కూటీలు రాలేదు.. ఇందిరమ్మ ఇల్లు రాలేదు.. రూ.4వేలు పెన్షన్ రాలేదు.. ఏ ఒక్క హామీ అమలు కాలేదని పేర్కొన్నారు. రేవంత్ రెడ్డికి ఒక్క ఛాన్స్ ఇస్తేనే 160 మంది ఆటో డ్రైవర్లు ఆత్మహత్య చేసుకున్నారని అన్నారు. రేవంత్‌కు ఒక్క ఛాన్స్ ఇస్తే పేదల ఇళ్లు కూలగొట్టారు.. మహిళలను మోసం చేశారని.. హైదరాబాద్‌ను బర్‌బాద్ చేశాడు.. రియల్ ఎస్టేట్‌ను నాశనం చేశారు.. ఫస్ట్ ప్లేస్‌లో ఉన్న తెలంగాణను లాస్ట్ ప్లేస్‌కు దిగజార్చారని అన్నారు. రైతులను, కౌలు రైతులను, రైతు కూలీలను కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేసిందని కేటీఆర్ అన్నారు. ఢిల్లీకి పంపేందుకు పైసలు ఉన్నాయి కానీ.. పేదలకు ఇచ్చేందుకు మాత్రం పైసలు లేవని విమర్శించారు. రేవంత్ రెడ్డి తన కుర్చీని కాపాడుకునేందుకు రూ.100 కోట్లు రాహుల్ గాంధీకి పంపిస్తున్నారని అన్నారు.

# దయనీయంగా పత్తిరైతుల పరిస్థితి

- తేమ పేరుతో మోసం చేస్తున్నారు
- జిల్లా పర్యటనలో కవిత విమర్శలు

**ఆదిలాబాద్,నవంబర్3:** రాష్ట్రంలో పత్తి రైతుల పరిస్థితి దయనీయంగా ఉందని.. తేమ పేరిట రైతులను మోసం చేస్తున్నారని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత ఆగ్రహం వ్యక్తం చేశారు.



సీసీఐ కొనుగోలు కేంద్రాల్లో రైతులను ఇబ్బంది పెడుతున్నారని మండిపడ్డారు. వేరే దిక్కు లేక రైతులు ప్రైవేటుకు అమ్ముకుంటున్నారని చెప్పారు. తెలంగాణ జాగృతిబాటలో భాగంగా ఆమె జిల్లాలో పర్యటించారు.మాట్లాడుతూ ..ఇక్కడ బీజేపీ ఎమ్మెల్యే, ఎంపీలు ఉండి కూడా రైతులకు ప్రయోజనం లేకుండా పోయిందని ఫైర్ అయ్యారు. సీఎం రేవంత్ రెడ్డి జూబ్లీహిల్స్ ప్రచారం ఆపేసి రైతుల సమస్యలపై దృష్టి సారించాలన్నారు. తేమతో సంబంధం లేకుండా గిట్టుబాటు ధరకు సీసీఐ పత్తి కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. కవిత జాగృతి జనం బాట కార్యక్రమం ఆదిలాబాద్‌కు చేరుకుంది. షెడ్యూల్ ప్రకారం ఇవాళ ఆమె ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలో పర్యటించారు. కవితకు సంప్రదాయ వాయిద్యాలు, గుస్సాడీ నృత్యాలతో ఆదివాసీలు, తెలంగాణ జాగృతి నాయ కులు ఘన స్వాగతం పలికారు.

# అవసరానికి మించిన అప్పులు - సంపారాల్లో తిప్పలు

- పల్లెప్రపంచం సర్వేలో తేలిన నిజాలు
- తగ్గిపోతున్న సమిష్టి జీవన విధానం
- గ్రామాలకూ పాకిన వినిమయ సంస్కృతి
- విపరీత వినిమయంతో ప్రకృతి విధ్వంసం





**ఖమ్మం బ్యూరో ప్రతినిధి మన ప్రజావాణి :**అవసరానికి మించి వినిమయం వల్ల గ్రామాల్లో విచ్చలవిడితనం పెరుగుతోందని పల్లెప్రపంచం ఫౌండేషన్ స్టడీ సర్కిల్ సర్వే ప్రాథమికంగా నిర్ధారించింది. పక్కవారిని చూసి అవసరంలేకున్నా గొప్పలకు పోయి అప్పులు చేసి ఆడంబరాలు చేస్తూ ఆ తరువాత వాటిని తీర్చలేక ఇబ్బందులు పడుతున్నారనీ, అనేక సంసారాలు గుల్లవుతున్నాయనీ, అప్పులు మానవ సంబంధాలను దెబ్బ తీస్తున్నట్లు అభిప్రాయపడ్డారు. చొప్పకట్లపాలెం గ్రామంలో పల్లెప్రపంచం ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆదివారం రాత్రి గ్రామీణ ఆర్థిక వ్యవస్థ నాడు-నేడు-రేపు అనే అంశంపై మూడవ వారం స్టడీ సర్కిల్ నిర్వహించారు. కన్వీనర్ బోయినపల్లి పున్నయ్య అధ్యక్షత వహించారు. 17 మంది హాజరయ్యారు. గ్రామాల్లో డబ్బు వల్ల ఏర్పడిన మార్పులు గురించి 14 మంది తమ సర్వే ద్వారా సేకరించిన అభిప్రాయాలను వెల్లడించారు. సర్వేలో తేలిన అంశాలిలా ఉన్నాయి. గతంతో పోల్చుకున్నపుడు పెళ్లి సందర్భంగా ఖర్చులు పెరిగాయని, శ్రుతిమించిన ఆడంబరాలు, డి.జెల సంస్కృతితో ఇబ్బందులు పడుతున్నారని, ఇ.ఎం.ఐలు, ఇండ్లు తాకట్టు పెట్టి మరీ అప్పులు చేసి ఇక్కట్లు పడుతున్నారు. పెండ్లి సందర్భంగా స్నేహితులు, బంధువుల సహకారం స్థానంలో వివిధ రూపాలలో కొత్త సరుకులు పెరిగి మానవ సంబంధాలు, సహకారం తగ్గిపోతోంది. ఇంటి నిర్మాణంలో అనవసరపు హంగులతో ఖర్చులు మితిమీరాయి. పల్లెటూళ్లలో ఫ్రిజ్ లు, ఎ.సిలు, వాహనాలు, మొబైల్ ఫోన్లు వాడకం పెరిగింది. ఇవి ఆదాయానికి మించి ఉండడంతో కుటుంబాలు అప్పులపాలై ఆత్మహత్యలకు, అధిక శ్రమకు లోను కావడం, సహజ ఆనందాలను కోల్పోవడం జరుగుతోంది. గ్రామాలలో అప్పులిచ్చి కొత్త పగలు, ప్రతీకారాలు తెచ్చుకోవలసిన దుస్థితి ఏర్పడింది. విడి విడి సంపాదనల వల్ల ఉమ్మడి కుటుంబాల విలువలు దెబ్బతింటున్నాయి. ఒకే ఇంట్లో ప్రతి సభ్యుడు ఫోన్ కలిగి ఉండి మనుషులు మనుషులతో మాట్లాడే పరిస్థితి లేదు. పండుగలు, దేవతార్చనల సందర్భంగా అసభ్యకరంగా ఆర్భాటంగా విశృంఖల కార్యక్రమాలు, ఖర్చులు పెరిగాయి. సమిష్టి ఆలోచన క్షీణిస్తోంది. ఎవరికి వారే అన్నట్లు విచ్చలవిడి ప్రవర్తన పెరుగుతోంది. టీ.వి కార్యక్రమాల వల్ల మెదడులు కలుషితం అవుతున్నాయి. అప్పులు ఇచ్చే పద్ధతి తేలిక కావడం కొత్త రకాల అప్పులు పుట్టడం, బెట్టింగ్ యాప్ లు సైతం పల్లెలకు పాకడం వల్ల ప్రమాదకర పరిస్థితులు ఏర్పడుతున్నాయి. ఆరోగ్యానికి సంబంధించి అవసరం లేకున్నా ఆపరేషన్లు చేసే ప్రమాదకర వైద్య విధానం ఏర్పడింది. మనుషులకే కాక వైద్యానికే జబ్బు చేసింది. అవసరం లేకున్నా మోజుతో ప్రయివేటు స్కూలుకు పంపి పిల్లల బాల్యాన్ని నరకం చేస్తున్నారు. ఉదయం లేచిన దగ్గర నుండి పడుకునేవరకు విపరీత వస్తువాడకం పెరిగి ఆరోగ్యాలని నాశనం చేసుకోవడమే గాక ప్రక్రుతిని కూడా నాశనం చేస్తున్నారు. విద్య, వైద్యానికి సంపాదించిన సొమ్మంతా ఖర్చు చేయాల్సి వస్తోంది. తమ స్థాయికి మించి పక్కవారితో పోల్చుకుని అప్పులు చేసి మరీ వస్తువులు కొంటూ సంసారాల్ని గుల్ల చేసుకుంటున్నారు. పాత తరం ఇప్పటి వస్తువులేవీ లేకుండానే హాయిగా బ్రతికారనీ, నేటి తరం కొత్త పోకడలతో 100 ఏండ్ల జీవితాలను 50 ఏండ్లకు అదీ నానా రోగాలతో నెట్టుకురావడం జరుగుతోంది. ఉప్పలమ్మలు, మూఢ నమ్మకాలపేరుతో జరిగే ఖర్చు పెరుగుతోంది. ప్రయోజనం శూన్యం అని తెలిసినా భయం, అజ్ఞానం కారణంగా వీటి ఖర్చు పెరుగుతోంది. తల్లి తండ్రులు ఇద్దరూ వ్యాపారం లేదా ఉద్యోగం చేస్తూ పిల్లలను మొబైల్ కు అంకితం చేస్తూ వారి జీవితాలను బలిచేస్తున్నారు. ఈ కార్యక్రమంలో పల్లెప్రపంచం ఫౌండేషన్ అధ్యక్షులు పల్లా కొండలరావు, కార్యదర్శి బోయనపల్లి అంజయ్య, కోశాధికారి కొండేటి అప్పారావు, సభ్యులు రచ్చా మధు, మార్కపుడి బ్రహ్మం, కొండేటి ప్రవీణ్, చలమల హరికిషన్ రావు, కిలారు సరేష్, చలమల అజెయ్ కుమార్, రచ్చా శివ, నిమ్మతోట మోహన్ రావు, బోయనపల్లి సరవయ్య, బోయనపల్లి వాణి, దివ్య,సహస్ర, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# రామగిరి గెస్ట్ హౌస్ టెండర్ పై విచారణ జరిపించాలి

- జిల్లా ఎంపిటిసిల ఫోరం అధ్యక్షుడు మొలుమూరి శ్రీనివాస్ డిమాండ్.



**రామగిరి,నవంబర్ 03,మన ప్రజావాణి :**సింగరేణి ఆర్జీ త్రీ ఏరియాలోని రామగిరి గెస్ట్ హౌస్ టెండర్ పై విజిలెన్స్ విభాగానికి ఫిర్యాదు చేస్తామని,సింగరేణిలో ఎక్కడ లేని విధంగా రామగిరి గెస్ట్ హౌస్ టెండర్ కు ఈఏండి రూ.95,370/- ఏర్పాటు చేశారు.అన్ని ఏరియాలలో ఈఎండి లేకుండా టెండర్లు పిలుస్తున్నారు.ఆర్జీ త్రీ డివిజన్ లో ఈఎండి ఏర్పాటు చేసి రామగిరి గెస్ట్ హౌస్ టెండర్ ను పిలిచారు.ఈ టెండర్ లో 152 మంది పాల్గొన్నారు.ఎక్కడ లేని విధంగా ఆర్జీ త్రీ లో ఈఎండి ఏర్పాటు చేసి టెండర్ పిలవడం పై విజిలెన్సు కు పిర్యాదు చేస్తామని,అదే విధంగా రామగిరి గెస్ట్ హౌస్ టెండర్ ను రద్దు చేసి తిరిగి ఈఎండి లేకుండా టెండర్లు పిలవాలని డిమాండ్ చేశారు. టెండర్ డ్రా తీసి సుమారు రెండు నెలలు పూర్తి అయిన ఈఏండి ని ఇంత వరకు కాంట్రాక్టర్ లకు తిరిగి చెల్లించలేదు.రూ.కోటి 50 లక్షల డబ్బులను సింగరేణి సంస్థ వద్ద మూడు నెలలు ఉన్నాయి. సింగరేణి నిబంధన ప్రకారం టెండర్ డ్రా తీసిన మరుసటి రోజు ఈఎండి ని తిరిగి చెల్లించాలి.కానీ ఇప్పటివరకు ఈఎండి చెల్లించలేదని మోలు మూరి శ్రీనివాస్ అన్నారు.

## వి ఆర్ పురం:మండలంలోని అన్నవరం బ్రిడ్జి దగ్గర నిరసన దీక్ష చేస్తున్న విఆర్ పురం మండలం ప్రజానీకం ఆటో యూనియన్





**ప్రజావాణి ప్రతినిధి విఆర్ పురం మండలం నవంబర్ 3:**అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడ నియోజకవర్గం విఆర్ పురం మండలం అన్నవరం బ్రిడ్జి వద్ద స్వచ్ఛందంగా నిరసన దీక్ష పాల్గొని అన్నవరం బ్రిడ్జి పనులు మొదలుపెట్టి వరకు ఆం,దోళన చేస్తున్న విఆర్ పురం మండల ప్రజలు.దాదాపు 4సంవత్సరాల నుండి 40గ్రామాల ప్రజలు రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు కానీ ప్రభుత్వ యంత్రంగం హామీలతో కాలం గడుపుతుందే తప్ప పరిస్కారమార్గం చూపించడం లేదు.వర్షాలు పడి వాగులు ఉప్పొంగితే అత్యవసర పరిస్థిలలో హాస్పిటల్ కి వెళ్లే మార్గం లేక అమాయక ప్రజలు ప్రాణాలు గాలిలో కలసి పోతున్నాయి. ఈ సమస్య పట్ల స్థానిక ఐ టి డి ఏ పి. వో గారికి ఎన్నోసార్లు వినతిపత్రంలు ఇచ్చి సమస్య వారి దృష్టికి తీసుకువెళ్లిన పరిస్కార మార్గం చూపించడం లేదు. దీనికి ప్రత్యామన్యాయం లేక స్థానిక 40 గ్రామాల ప్రజలు అన్నవరం బ్రిడ్జి వద్ద ధర్నా కార్యక్రమం నిర్వహించారు. దీనితో రంగలోకి దిగిన పోలీస్ మరియు రెవిన్యూ యంత్రంగం ప్రజలను బెదిరించి చెదరగొట్టే ప్రయత్నం చేయగా ప్రజలకు పోలీస్ వారికి మధ్య కొంతసేపు తోపులట జరిగింది. దీనితో అగ్రహానికి గుర్రైనా ప్రజలు ఐ. టి. డి. ఏ. పి. వో గారు వచ్చి సమస్య కు పరిస్కారం చూపే వరకు ధర్నా కార్యక్రమం విరమించేది లేదని అన్నారు ఈ కార్యక్రమంలో ప్రజలు పాల్గొన్నారు

# ప్రజా సమస్యలు పరిష్కరించాలంటూ బీజేపీ నాయకుల ధర్నా..!

- అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం.
- నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన.
- రహదారి పై బైటాయించి ధర్నా.
- ఎంపీడీవో కు వినతి పత్రం అందజేత.
- ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పోరాటం సాగిస్తామని బీజేపీ నేతల ఉద్ఘాటన.







**కమాన్ పూర్,నవంబర్ 03,మన ప్రజావాణి :**కమాన్ పూర్ మండలంలోని ప్రజా సమస్యల పరిష్కారానికి బీజేపీ మండల శాఖ ఆధ్వర్యంలో ప్రజల పక్షాన రాజీలేని పోరాటాన్ని కొనసాగిస్తామని బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు మచ్చగిరి రాము,బీజేపీ మండల అధ్యక్షుడు కొయ్యాడ సతీష్ యాదవ్ అన్నారు.ప్రజా సమస్యల పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ.. సోమవారం కమాన్ పూర్ మండల కేంద్రంలో బీజేపీ మండల శాఖ ఆధ్వర్యంలో నల్ల బ్యాడ్జిలు ధరించి బస్టాండ్ వద్ద భారత రాజ్యాంగ రచయిత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి వినతి పత్రం అందజేశారు.అనంతరం అంబేద్కర్ విగ్రహం ముందు రహదారి పై బైటయించి ధర్నా నిర్వహించారు.ఈ సందర్భంగా ప్రభుత్వానికి వ్యతిరేఖంగా పెద్ద ఎత్తున నినాదాలు చేశారు.ధర్నా అనంతరం బీజేపీ నాయకులు మండలంలోని ప్రజా సమస్యలను వెంటనే పరిష్కరించాలని,నినదిస్తూ ర్యాలీగా స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయం వరకు చేరుకుని ఎంపీడీవో ప్రియాంక కు ప్రజా సమస్యలు పరిష్కరించాలని కోరుతూ వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా బీజేపీ నాయకులు మాట్లాడుతూ... కమాన్ పూర్ మండలంలో ప్రజా సమస్యల పరిష్కారంపై బీజేపీ ఆధ్వర్యంలో ఇప్పటికే ఎన్నో ఆందోళన కార్యక్రమాలను చేపట్టడం జరిగిందన్నారు.రానున్న రోజుల్లో కూడా వాటి పరిష్కారం కోసం ప్రజల పక్షాన రాజీలేని పోరాటాన్ని కొనసాగించడం జరుగుతుం దని స్పష్టం చేశారు.రాష్ట్రంలో ముఖ్యమంత్రి తదుపరి స్థానంలో అంతే ప్రాధాన్యత కలిగిన మంత్రిగా కాంగ్రెస్ నాయకులని చెప్పుకుంటున్న దుద్దిల్ల శ్రీధర్ బాబు సొంత నియోజకవర్గంలోని కమాన్ పూర్ మండలంలో ప్రజా సమస్యలు ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా మారాయని ఆరోపించారు.ఎన్నికల వేల ఇచ్చిన హామీలు నేటికీ ఆచరణ అమలు కాకుండా అటకెక్కాయని ఎద్దేవా చేశారు.కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి రెండేళ్ల కాలం గడుస్తున్న నేటికీ కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలు హామీలుగానే మారాయని ఇంకెన్నాళ్లకు అమలు చేస్తారంటూ ప్రశ్నించారు.రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు కమాన్ పూర్ మండలంలోని సమస్యల పరిష్కారంపై దృష్టి సారించాలని కోరారు. లేనియెడల రానున్న కాలంలో బిజెపి ఆధ్వర్యంలో ప్రజా సమస్యల పరిష్కారం పై పోరాటాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు మట్ట శంకర్, మాజీ మండల శాఖ అధ్యక్షుడు జంగపల్లి అజయ్, ఇరుగురాల పోచం,మల్లారపు అరుణ్ కుమార్ లతో పాటు బిజెపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# బాల్య వివాహాలను నిరోధించడం ప్రతి ఒక్కరి బాధ్యత.....

- జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి కే.స్వప్న రాణి.








**పెద్దపల్లి, నవంబర్-03,మన ప్రజావాణి :**బాల్య వివాహాలను నిరోధించడం ప్రతి ఒక్కరి బాధ్యత తీసుకోవాలని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి కే స్వప్న రాణి తెలిపారు.జిల్లా కేంద్రంలో మహిళా సాధికారత కేంద్రం అద్వర్యంలో సోమవారం అయ్యప్పగుడి చౌరస్తాలో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి కే స్వప్న రాణి విద్యార్థులతో కలిసి మానవహారం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి కే స్వప్న రాణి మాట్లాడుతూ... బాల్య వివాహాలు చేయడం, ప్రోత్సహించడం చట్టరీత్య నేరమని ,బాల్య వివాహాల నిర్మూలనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని అన్నారు.బాల్య వివాహ నిషేధ చట్టం 2006 గురించి వివరిస్తూ ఆడపిల్ల వయస్సు 18 సంవత్సరాలు నిండక ముందే పెళ్ళి చేసుకున్నట్లయితే వాటి వల్ల కలిగే మానసిక శారీరక ఆర్థిక అనర్థాలు వివరించారు.ఒక ఆడపిల్ల పుట్టడం బ్రతకడం ఎదగడం చదవడం దాని యొక్క నినాదాన్ని పిల్ల ల ఛేత ప్రతిజ్ఞ చేయించారు.హెల్ప్ లైన్ నంబర్స్ గురించి విద్యార్థులకు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మహిళా సాధికారత కేంద్రం జెండర్ స్పెషలిస్ట్ సుచరిత,అకౌంటెంట్ సమత, సఖి సిఏ స్వప్న ఐసిపిఎస్,పివోఎన్ఐ కనకరాజు మరియు సిబ్బంది,నశా ముక్త్ భారత్ కమ్యూనిటీ ఎద్యుకేటర్ శ్యామల,పోలీస్ సిబ్బంది మహిళా శిశు సంక్షేమ శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి వర్యులు నారా చంద్రబాబు నాయుడుకీ ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కీ ప్రధానమంత్రి నరేంద్ర మోడీకి పాలాభిషేకం చేసిన పోలవరం నిర్వాసితులు



**ప్రజావాణి ప్రతినిధి కూనవరం మండలం నవంబర్ 3:**అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం నియోజకవర్గం కూనవరం మండలం టేకుబాక గ్రామంలోని పోలవరం ప్రాజెక్టు నిర్వాసితులకు ఇంటి స్ట్రక్చర్ వేల్యూ 10 కోట్ల రూపాయలు లబ్ధిదారి అకౌంట్లో జమ అవడం జరిగింది. కూటమి ప్రభుత్వం ద్వారా లబ్ధి పొందిన గ్రామస్తులు ఈరోజు ఎంతో సంతోషాన్ని వ్యక్తపరుస్తూ కూటమి నాయకులకు ముఖ్యమంత్రి పర్యులు నారా చంద్రబాబు నాయుడు ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ చిత్రపటాలకు పాలాభిషేకం చేయటం జరిగింది అంతే కాకుండా. రంపచోడవరం నియోజకవర్గం ఎమ్మెల్యే రాష్ట్ర సంక్షేమ కమిటీ చైర్ పర్సన్ మిర్యాల శిరీష దేవి భాస్కర్ మొట్ట మొదటిగా పోలవరం సమస్యను అసెంబ్లీలో మాట్లాడి మన ముంపు మండలాల ప్రజలకు ఎంతో సహాయపడ్డారు అని ప్రత్యేకంగా అభినందనలు గ్రామస్తులు తెలియపరిచారు. గ్రామస్తులు మాట్లాడుతూ 2022 గోదావరి వరదలు వచ్చినప్పుడు మన ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబునాయుడు పర్యటన భాగంగా కూనవరం మండలానికి ఇచ్చేశారు అప్పుడు టేకు బాకా గ్రామస్తులు పాల్గొని సమస్యలు చెప్పడం జరిగింది దీనికి స్పందించి నేను అధికారంలో వచ్చినప్పుడు మీ అందరికీ పోలవరం ప్యాకేజీ ఇచ్చే విధంగా చూస్తాను అని హామీ ఇవ్వడం జరిగింది హామీలో భాగంగా ఈరోజు మర్చిపోకుండా పోలవరం బాధ్యతలకు న్యాయం చేసే విధంగా ఈరోజు ఇంటి స్టక్కరి వాల్యూషన్ డబ్బులు అకౌంట్లో వేయటం జరిగింది చంద్రబాబు నాయుడు గారు మాట ఇచ్చారంటే తీర్చే నాయకుడు ఈయన నుండు నూరేళ్లు ఉండాలని గ్రామస్తులు కోరుకుంటున్నాం ఈ కార్యక్రమంలోని తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు ఎడవల్లి భాస్కర మండల ప్రధాన కార్యదర్శి పోడియం అప్పారావు మండల కోశాధికారి ట్రెజరర్ సోమక సత్యనారాయణ టేకుమాక సర్పంచి బొల్లి లక్ష్మి తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు ఇంటి భాస్కరరావు కర్రీ సుదర్శన్ రావు గ్రామ కమిటీ అధ్యక్షులు బట్టు భాస్కరరావు ఉప సర్పంచ్ సాయిల బుచ్చిరాజు అరుకు పార్లమెంటు ఎస్టీ సెల్ కార్యవర్గ సభ్యులు గ్రామ కమిటీ ప్రధాన కార్యదర్శి కర్రీ వేణు మడకం చిన్ని మండల యూత్ అధ్యక్షులు వెల్లంకి వేంకన్న మాజీ మండల అధ్యక్షులు గడేసుల ప్రేమ్ చందు ఎస్సీ సెల్ అధ్యక్షులు బర్ల నాగరాజు ప్రధాన కార్యదర్శి మారుపాక శ్రీను బూతు ఇన్చార్జి మునిగిల కృష్ణ సీనియర్ నాయకులు దాసరి శ్రీను మామిడి రాజు బూతు ఇన్చార్జి ఏచ్చురాము గ్రామ శాఖ అధ్యక్షులు హెచ్ రవి వెంకటరత్నం తదితరులు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# ప్రతి విద్యా సంస్థకు గ్యాస్ కనెక్షన్ అందించాలి..

- పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష.
- ప్రధాన మంత్రి ఉజ్వల యోజన పథకం పై సంబంధిత అధికారులతో సమీక్ష.



**పెద్దపల్లి,నవంబర్-03, మన ప్రజావాణి :**జిల్లాలోని ప్రతి ప్రభుత్వ విద్యా సంస్థకు అవసరం మేరకు ప్రధాన మంత్రి ఉజ్వల యోజన పథకం క్రింద నూతన గ్యాస్ కనెక్షన్ లు అందించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు.సోమ వారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష ప్రధాన మంత్రి ఉజ్వల యోజన పథకం పై సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ.... ప్రధానమంత్రి ఉజ్వల యోజన పథకాన్ని పూర్తిస్థాయిలో వినియోగించుకుంటూ పేదలందరికీ గ్యాస్ కనెక్షన్ వచ్చేలా చూడాలని కలెక్టర్ సంబంధిత అధికారులకు సూచించారు.ప్రధానమంత్రి ఉజ్వల యోజన పథకం క్రింద గ్యాస్ కనెక్షన్ ఉన్న వినియోగదారులకు 300 రూపాయల సబ్సిడీ బ్యాంకు ఖాతాలలో ప్రతి సిలిండర్ కొనుగోలు పై జమ చేయడం జరుగుతుందని అన్నారు.జిల్లాలో నూతనంగా 23 వేల రేషన్ కార్డులు జారీ చేయడం జరిగిందని,వాటిలో ఎవరికైనా గ్యాస్ కనెక్షన్ లేని పక్షంలో ప్రధానమంత్రి ఉజ్వల యోజన పథకం ద్వారా గ్యాస్ కనెక్షన్ అందించేందుకు ప్రణాళిక సిద్ధం చేయాలని కలెక్టర్ తెలిపారు.జిల్లా లోని గ్యాస్ డిస్ట్రిబ్యూటర్ వారీగా ప్రధానమంత్రి ఉజ్వల యోజన పథకం ద్వారా నూతన గ్యాస్ కనెక్షన్ కోసం వచ్చిన దరఖాస్తులను పెండింగ్ ఉంచకుండా ఎప్పటికప్పుడు పరిష్కరించాలని కలెక్టర్ ఆదేశాలు జారీ చేశారు. జిల్లాలోని ప్రతి మండలం, మున్సిపాలిటీ పరిధిలోని ప్రభుత్వ పాఠశాలలు,విద్యా సంస్థలలో గ్యాస్ కనెక్షన్ లేని వాటిని గుర్తించి,అక్కడ ఉన్న గ్యాస్ ఏజెన్సీల ద్వారా నూతన గ్యాస్ కనెక్షన్ అందించేందుకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని,విద్యా సంస్థలకు ప్రధానమంత్రి ఉజ్వల యోజన పథకం ద్వారా నూతన గ్యాస్ కనెక్షన్ల సరఫరాకు అవసరమైన నిధులను పూర్తి స్థాయిలో కలెక్టరేట్ నుంచి చెల్లించడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు.మధ్యాహ్న భోజన పథకం క్రింద స్కూల్ పేరు మీద అవసరమైన మేరకు గ్యాస్ కనెక్షన్ లను మంజూరు చేయాలని కలెక్టర్ సూచించారు.నవంబర్ 25 నాటికి జిల్లాలో ఏ విద్యా సంస్థలో కూడా కట్టెల పొయ్యి పైనా వంట చేయడానికి ఆస్కారం ఉండకుండా గ్యాస్ కనెక్షన్,అవసరమైన మేరకు పెద్ద గ్యాస్ స్టవ్ పంపిణీ చేయాలని అన్నారు.ఈ సమావేశంలో జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారి శ్రీనాథ్,సి సెక్షన్ సూపరింటెండెంట్ ప్రకాష్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# రైతును రాజు చేయడమే ప్రభుత్వ ధ్యేయం

- జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతరావు.



**మన ప్రజావాణి జుక్కల్ ఆర్ సి ప్రతినిధి నవంబర్ 03:** రైతులు రాజు చేయడమే ప్రభుత్వ ధ్యేయం అని జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు అన్నారు. జుక్కల్, బిచ్కుంద, డోంగ్లి, పిట్లం,మండల కేంద్రంలోని మార్కెట్ కమిటీ ప్రాంగణంలో సోయా కొనుగోలు కేంద్రని జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మికాంత రావు సోమవారం రోజున ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.... రాష్ట్ర ప్రభుత్వం రైతుల సంక్షేమం కోసం అనేక పథకాలను అమలు చేస్తోందని తెలిపారు.సోయా ధాన్యం క్వింటాలు రూ.5,328/-ప్రభుత్వం మద్దతు ధర ప్రకటించిందని తెలిపారు.కావున రైతులందరూ సోయా ధాన్యాన్ని ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లోనే విక్రయించాలని. దళారులను నమ్మి మోసపోవద్దని విజ్ఞప్తి చేశారు.రైతుల కష్టానికి న్యాయం చేయడమే తెలంగాణ ప్రభుత్వ లక్ష్యమన్నారు.ఈ పాల్గొన్నవారు. మద్నూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ సౌజన్య రమేష్, జుక్కల్ సింగిల్ విండో శివానంద్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ సాయ గౌడ్, జుక్కల్ గ్రామ మాజీ సర్పంచ్ రాములు సెట్ , మాజీ ఎంపిటిసి ఇమ్రాన్ ఖాన్, కురుమ మండల అధ్యక్షులు కందుగొండ తుకారం సార్, గంగు నాయక్, మనోహర్ పటేల్, అనిల్ యాదవ్, తదితరులు కాంగ్రెస్ నాయకులు, యువకులు, పాల్గొన్నారు.

# చిలుకూరు తహసిల్దార్ కు వినతిపత్రం అందజేసిన బీసీ నాయకులు

● శీతాకాల పార్లమెంట్ సమావేశాల్లో బీసీ బిల్లు 9వ షెడ్యూల్లో చేర్చాలి



**చిలుకూరు, నవంబర్3(మన ప్రజావాణి)::** రాబోయే శీతాకాల పార్లమెంట్ సమావేశాల్లో రాష్ట్ర ప్రభుత్వం ఆమోదించిన 3,4 బిల్లులను రాజ్యాంగ సవరణ చేసి తొమ్మిదవ షెడ్యూల్లో చేర్చి బీసీలకు విద్య,ఉద్యోగ,స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్లు అమలు చేసేలా కేంద్ర ప్రభుత్వం తక్షణమే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ బహుజన వేదిక రాష్ట్ర కన్వీనర్ కస్తూరి రాములు డిమాండ్ చేశారు. సోమవారం బీసీల రిజర్వేషన్ అంశంపై చిలుకూరు తహసిల్దార్ ధ్రువ కుమార్‌కు వినతిపత్రం అందజేశారు. 42శాతం రిజర్వేషన్లలో ఉప వర్గీకరణ చేసి చేసి, అత్యంత వెనుకబడిన వర్గాలకు సామాజిక న్యాయం జరిగేలా చేయాలన్నారు. రాష్ట్రంలోని అన్ని నామినేటెడ్ పోస్టు,కమిషన్లు,బోర్డులు,సలహా మండలిలో 90 శాతం ప్రాతినిధ్యం బీసీ,ఎస్సీ, ఎస్టీలకు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఇది సామాజిక న్యాయం,సమాన అవకాశాలు, తగు ప్రాతి నిధ్యం,రాజ్యాంగ స్ఫూర్తికి అనుగుణమని నమ్ముతున్నట్లు రాములు అభిప్రాయపడ్డారు ఈ కార్య క్రమంలో అమరగాని లింగరాజు,దుగ్గెబోయిన రామకృష్ణ, అల్లి వినయ్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలను మోసగించిన కాంగ్రెస్ ను ఓడించండి

● మాజీ మంత్రి,మేడ్చల్ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి



**మేడిపల్లి నవంబర్ 03(మన ప్రజావాణి)** హామీలు మరిచిన కాంగ్రెస్ సర్కార్ ప్రజలను మోసం చేసిందని,అందుకే కాంగ్రెస్ ను ఓడించాలని మాజీ మంత్రి, మేడ్చల్ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి కోరారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలలో భాగంగా మాగంటి సునీత గోపినాథ్ గెలుపే లక్ష్యంగా మాజీమంత్రి, మేడ్చల్ శాసనసభ్యులు చామకూర మల్లారెడ్డి,ఎల్ బి నగర్ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి, పీర్జాదిగూడ మాజీ మేయర్ జక్క వెంకట్ రెడ్డి, నాయకులు,కార్యకర్తలతో కలిసి ర్యాలీ,ఇంటింటి ప్రచారంలో భాగంగా నిర్వహించిన కారు గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన ఎన్నికల హామీలను విస్మరించిందని విమర్శించారు. మహిళలకు 2500, విద్యార్థులకు స్కూటీలు, షాదీ ముబారక్,కళ్యాణలక్ష్మి పథకాలకు ఇస్తామన్న తులం బంగారం గురించి కాంగ్రెస్ నాయకుల్ని నిలదీసి ప్రశ్నించాలని కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో అభివృద్ధి లేనే లేదని..బిఆర్ఎస్ చేసిన అభివృద్ధి కనిపిస్తుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో పీర్జాదిగూడ బీఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి ఏడవల్లి రఘువర్ధన్ రెడ్డి,కిరణ్ నాయక్,నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# క్రీడలలో సత్తా చాటుతున్న కిన్నెరసాని గురుకులం గిరిజన విద్యార్థులు

**జిల్లా స్థాయిలో విజేతలు, రాష్ట్ర స్థాయిలో ఎంపిక**





**భద్రాద్రి జిల్లా బ్యూరో/పాల్వంచ, మన ప్రజావాణి (నవంబర్ 03):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో జిల్లా స్థాయిలో నిర్వహించిన సాఫ్ట్ బాల్, బేస్ బాల్ సెలక్షన్ పోటీలలో కిన్నెరసాని గిరిజన గురుకుల పాఠశాల విద్యార్థులు తమ ప్రతిభను చాటుకున్నారు. పాల్వంచ మండలంలోని గిరిజన సంక్షేమ శాఖ గురుకుల పాఠశాల కిన్నెరసానిలో మారుమూల ఏజెన్సీ ప్రాంతలాల నుంచి గిరిజన విద్యార్థులు చదువుతున్నారు. చదువుతోపాటు క్రీడలలో కూడా పాల్గొని మండల, జిల్లా, రాష్ట్ర స్థాయిలో ఎంపికై నిలుస్తున్నారు. ఈ గిరిజన విద్యార్థులు విజేతలుగా నిలచి పాఠశాలకు మంచి పేరు తెచ్చిపెడుతున్నారని, సాఫ్ట్ బాల్, బేస్ బాల్ క్రీడలలో రాష్ట్ర స్థాయిలో ఎంపికైన విద్యార్థులను పాఠశాల ప్రధానోపాధ్యాయులు అభినందించారు. సాఫ్ట్ బాల్ విభాగంలో అండర్-17 విభాగంలో ఇ. హర్షవర్ధన్, అండర్-14 విభాగంలో ధర్మ నాయక్, బి. రిత్విక్ రాష్ట్రస్థాయి పోటీలకు అర్హత సాధించారు. అదేవిధంగా బేస్ బాల్ విభాగంలో అండర్-14 విభాగంలో ప్రవీణ్, అండర్-17 విభాగంలో జశ్వంత్ రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారు. ఈ సందర్భంగా పాఠ శాల ప్రిన్సిపాల్ ఎస్.శ్యామ్ కుమార్, వైస్ ప్రిన్సిపల్ తిరుపతి, పి.ఇ.టి రాకేష్, పి.డి నాగార్జున విద్యార్థులను అభినందిస్తూ,రాష్ట్ర స్థాయిలో కూడా మెరుగైన ప్రదర్శన కనబరచాలని ఆకాంక్షించారు.

# రోడ్డు పనులను పరిశీలించిన చైర్మన్ బల్ల గిరిబాబు





**పలాస ప్రజావాణి ప్రతినిధి :**పలాస మున్సిపాలిటీలోనీ 21వ వార్డు వివేకానంద నగర్ కాలనీలో జరుగుతున్న సీసీ రోడ్డు పనులను మున్సిపల్ చైర్మన్ బల్ల గిరిబాబు పరిశీలించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాణ్యత ప్రమాణాలు పాటించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కూటమి నేత హనుమంతు మురళీ దొర, గుత్తేదారుడు మూల క్రిష్ణ స్థానికి పెద్దలు తదిరులు ఉన్నారు...పలాస కాశీబుగ్గ మున్సిపాలిటీ 21వ వార్డులో వివేకానంద నగర్ కాలనీ సిసి రోడ్డు 15 ఫైనాన్స్ నుండి రెండున్నర లక్షలతో వేయడం జరుగుతుంది పనులను మున్సిపల్ చైర్మన్ బల్ల గిరిబాబు పరిశీలించి నాణ్యతా ప్రమాణాలు పాటించాలని ఆదేశించడం జరిగింది ఈ కార్యక్రమంలో సవర సోమేశు ప్రసాదు కాంట్రాక్టర్ కృష్ణ వీధిలో ఉన్న పెద్దలు మున్సిపల్ అధికారులు డి ఈ ఏఈలు పాల్గొనడం జరిగిందిద

# ప్రజా సమస్యల పరిష్కారవేదికలో. 14 దరఖాస్తులు. వచ్చాయి..

● మున్సిపల్ కమిషనర్ ఎన్ రామారావు



**పలాస ప్రజావాణి ప్రతినిధి :**పలాస-కాశీబుగ్గ పురపాలక సంఘం కార్యాలయంలో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం లో బర్త్ డెత్ సర్టిఫికెట్లు, వితంతు పెన్షన్లు, ప్రభుత్వ స్థలాల ఆక్రమణ నిరోధించ మని వంటి పలు సమస్యలపై మొత్తం 12 దరఖాస్తులు రాగా అందులో బర్త్ డెత్ సర్టిఫికెట్లు కొరకు-9, పెన్షన్‌లు కొరకు-2, మరియు ప్రభుత్వ స్థలాల ఆక్రమణ నిరోధించ మని -1దరఖాస్తులు అందినవి అని కమిషనర్ శ్రీ నడిపేన రామారావు తెలియజేశారు. ముఖ్యంగా గతం లో టిడ్కో ఇండ్ల కొరకు ప్రజలు చెల్లించిన డీడీలు విషయంలో ఉన్న సమస్యలు పై ప్రజలు ఆందోళన చెందవలసిన అవసరం లేదని ఈ విషయం ప్రభుత్వ పరిశీలనలో ఉందని, ప్రభుత్వం నుండి తగిన మార్గ దర్శకాలు వచ్చిన వెంటనే టిడ్కో ఇండ్ల దరఖాస్తులు పరిష్కరించడం జరుగుతుంది అని మున్సిపల్ కమిషనర్ నడిపేన రామారావు తెలియజేసారు.

# గిరిజన దర్బార్ లో జీవనోపాధి కోసం దరఖాస్తులు





**భద్రాద్రి జిల్లా బ్యూరో/భద్రాచలం మన ప్రజావాణి (నవంబర్ 03):** గిరిజన దర్బార్ లో స్వయం ఉపాధి ద్వారా జీవనోపాధి పెంపొందించుకోవడానికి మాత్రమే గిరిజనులు దరఖాస్తులు చేసుకోవాలని, ప్రభుత్వ ఉద్యోగాల కొరకు దరఖాస్తులు స్వీకరించబడవని ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ అన్నారు. సోమవారం రోజు ఐటీడీఏ సమావేశ మందిరంలో నిర్వహించిన గిరిజన దర్బార్లో యూనిట్ ఆఫీసర్ల సమక్షంలో వివిధ మారుమూల ప్రాంత ఆదివాసి గిరిజన గ్రామాల నుండి వచ్చిన గిరిజనుల నుండి ఆయన అర్జీలు స్వీకరించి, తన పరిధిలో ఉన్నవి వెంటనే పరిష్కరించి, మిగతా వాటిని సంబంధిత అధికారులకు పంపుతూ అర్హులైన ప్రతి గిరిజనులకు ప్రభుత్వం ద్వారా ప్రవేశపెట్టే సంక్షేమ పథకాలు అందే విధంగా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ఆయన ఆదేశించారు. ఎక్కువ శాతం అర్జీలు పోడు భూముల సమస్యలు, వ్యక్తిగత సమస్యలు, ట్రైకర్ రుణాలు, పట్టా భూములకు విద్యుత్ సౌకర్యం కల్పించుట కొరకు, జీవనోపాధి పెంపొందించుకోవడానికి వ్యక్తిగత రుణాలు ఇప్పించుట కొరకు, ఇతర ఆర్థిక ప్రయోజనాల కొరకు, దీర్ఘకాలిక వ్యాధులకు వైద్యం చేయించుట కొరకు, కిరాణా షాపులు, ఏఎన్ఎం పోస్టుల కొరకు, ప్రభుత్వ మరియు ప్రైవేటు రంగాలలో జీవనోపాధికి శిక్షణలు ఇప్పించుట కొరకు, సౌర గిరి జల విద్యుత్ ద్వారా బోరు బావులు తవ్వించుకోవడానికి అనుమతి ఇప్పించుట కొరకు గిరిజనులు అర్జీలు పెట్టుకున్నారని ఆయన అన్నారు. ములకలపల్లి మండలంకు చెందిన సునీత ఆర్ఓఎఫ్ఆర్ పట్టా ద్వారా రైతుబంధు రుణం ఇప్పించుట కొరకు, చర్ల మండలంకు చెందిన గిరిజన మహిళలు ఈఎంఆర్ఎస్ పాఠశాలలో డైలీ వేజ్ వర్కర్ గా ఉద్యోగాలు ఇప్పించుట కొరకు, కారేపల్లి మండలం మండలంకు చెందిన సక్కుబాయి పోడు భూముల సమస్యలు, కరెంట్ కనెక్షన్ ఇప్పించుట కొరకు, ఆళ్లపల్లి మండలం మర్కోడుకి చెందిన అనిత ఏఎన్ఎం ఉద్యోగం ఇప్పించుట కొరకు, చంద్రుగొండ మండలం టేకులపల్లి బంజారా గ్రామానికి చెందిన శివ ట్రైకార్ ఆటో రిక్షా ఇప్పించుట కొరకు, దమ్మపేట మండలం గండుగులపల్లి గ్రామానికి చెందిన ప్రభాకర్ రావు గురుకుల పాఠశాలలో సీటు ఇప్పించుట కొరకు, టేకులపల్లి మండలం బేతంపూడి గ్రామానికి చెందిన గిరిజనులు బోరుబావుల కనెక్షన్ ఇప్పించుట కొరకు, ఇతర ఆర్థిక ప్రయోజనాల కొరకు గిరిజనులు దరఖాస్తులు సమర్పించారని ఆయన అన్నారు. గిరిజన దర్బార్ లో గిరిజనులు సమర్పించిన దరఖాస్తులను ఆన్లైన్ ద్వారా ప్రత్యేకమైన రిజిస్టర్లో నమోదు చేసి, అర్హులైన ప్రతి గిరిజనులకు విడతల వారీగా ప్రభుత్వం ద్వారా ప్రవేశపెట్టే సంక్షేమ పథకాలు అందించడానికి చర్యలు చేపడుతున్నట్లు ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో సహాయ ప్రాజెక్టు అధికారి జనరల్ డేవిడ్ రాజ్, ఈఈ ట్రైబల్ వెల్ఫేర్ మధుకర్, ఆర్సిఓ గురుకులం అరుణకుమారి, ఏవో సున్నం రాంబాబు, ఏపీఓ పవర్ వేణు, డిటి ఆర్ఓఎఫ్ఆర్ లక్ష్మినారాయణ, మిషన్ భగీరథ ఏఈఈ నారాయణరావు, మేనేజర్ ఆదినారాయణ, డిడి ట్రైబల్ వెల్ఫేర్ పర్యవేక్షకురాలు ప్రమీల బాయి, ఐసిడిఎస్ సూపర్వైజర్ వరలక్ష్మి, జేడీఎం హరికృష్ణ, డిటిఎల్టిఆర్ నాగేశ్వరరావు, ఇతర శాఖల సిబ్బంది మోహన్, భార్గవి, జోగారావు, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# కోరుట్ల బాబు జగ్జీవన్ రామ్ పార్క్ లో అభివృద్ధి శూన్యం వెంటనే నిధులు కేటాయించాలని మహమ్మద్ ముజాహిద్ డిమాండ్



**కోరుట్ల,నవంబర్ 3(ప్రజా వాణి)** కోరుట్ల మున్సిపాలిటీకి తాజాగా వచ్చిన 18 కోట్ల రూపాయల నిధుల్లో నుండి బాబు జగ్జీవన్ రామ్ పార్క్ అభివృద్ధికి తక్షణమే నిధులు కేటాయించాలని సమాజ్ వాది పార్టీ స్టేట్ సెక్రటరీ మరియు యునైటెడ్ ముస్లిం మైనారిటీ రైట్స్ ఆర్గనైజేషన్ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ మహమ్మద్ ముజాహిద్ డిమాండ్ చేశారు. కోరుట్ల పట్టణంలో ఏర్పాటు చేసిన పత్రికా సమావేశంలో ఆయన మాట్లాడాతూ పట్టణ ప్రజలు కుటుంబాలతో కలిసి విశ్రాంతి తీసుకునే ప్రదేశంగా ఉన్న బాబు జగ్జీవన్ రామ్ పార్క్‌లో ఎలాంటి సౌకర్యాలు లేవని పార్క్‌లో లైటింగ్, బెంచీలు, ట్రాక్, పిల్లల ఆటవస్తువులు వంటి ప్రాథమిక వసతులు లేక దాదాపు లక్ష మంది జనాభా కలిగిన కోరుట్ల లో ప్రజలు తీవ్ర ఇబ్బందులుఎదుర్కొంటున్నారని తెలిపారు. ప్రజలు చెల్లించే పన్నులు ప్రజల అభివృద్ధికే వినియోగించాలి. మున్సిపాలిటీకి వచ్చిన 18 కోట్లు ఎక్కడ వినియోగిస్తోందన్నది పారదర్శకంగా ప్రజలకు తెలుపాలి. అందులో భాగంగా ఈ పార్క్ అభివృద్ధికి వెంటనే నిధులు కేటాయించాలని మేము బలంగా డిమాండ్ చేస్తున్నామని ముజాహిద్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ప్రజా సంఘాల జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ పేట భాస్కర్, టిడబ్ల్యుజెఎ రాష్ట్ర అధ్యక్షులు టైగర్ అలీ నవాబ్, శనిగారపు రాజేష్. మాదిగ సంఘం పట్టణ అధ్యక్షులు శనిగారపు రాజేష్ లు మాట్లాడుతూ కోరుట్ల పట్టణ అభివృద్ధిలో పార్కులు కీలక పాత్ర వహిస్తాయని. వాటిని నిర్లక్ష్యం చేయడం ప్రజల ఆరోగ్య సామాజిక హక్కులకు విరుద్ధమని తెలిపారు. ప్రభుత్వం మరియు మున్సిపల్ అధికారులు వెంటనే స్పందించాలని కోరారు.

# లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత డయాబెటిక్ పరీక్షలు





**రామగిరి,నవంబర్ 03,మన ప్రజావాణి :**లయన్స్ క్లబ్ ఆఫ్ సెంటినరీ కాలనీ ఆధ్వర్యంలో రాణి రుద్రమదేవి మైదానంలో ఉచిత డయాబెటిక్ పరీక్షా శిబిరంలో ప్రకృతి వైద్య నిపుణురాలు డాక్టర్ శరణ్య యాదవ్ పాల్గొని డయాబెటిస్ నిర్ధారణ పరీక్షలు నిర్వహించారు. అనంతరం డాక్టర్ శరణ్య యాదవ్ మాట్లాడుతూ..డయాబెటిస్ అనేది నిశ్శబ్ద వ్యాధి అని, ప్రతి ఒక్కరూ తమ రక్తంలో చక్కెర స్థాయిలను క్రమం తప్పకుండా పరీక్షించుకోవాలని సూచించారు. సమతుల్య ఆహారం,క్రమమైన వ్యాయామం మరియు ఒత్తిడి నియంత్రణ ద్వారా డయా బెటిస్‌ను సమర్థ వంతంగా నియంత్రించ వచ్చని తెలిపారు. ఈ సందర్భంగా లయన్స్ క్లబ్ ప్రతినిధులు మాట్లాడుతూ.. నవంబర్ నెలను డయాబెటిస్ అవగాహన నెలగా గుర్తించి, క్లబ్ తరఫున ఉచిత పరీక్షలు నిరంతరం నిర్వహిస్తున్నామని తెలిపారు. గత సంవత్సరం 1500 మందికి పైగా ఉచిత డయాబెటిక్ పరీక్షలు చేయగా, ఈ సంవత్సరం రామగిరి మండలంలోని అన్ని గ్రామాల్లో 2000 మందికి పరీక్షలు నిర్వహించాలని నిర్ణయించామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమం విజయ వంతంగా సాగేందుకు జి.ఎల్.టి.డిస్ట్రిక్ట్ కోఆర్డినేటర్ లయన్ ఇనుగుర్తి రమేష్, జోనల్ చైర్మన్ సాదుల వెంకటేశ్వర్లు,క్లబ్ సభ్యులు సహకారం అందించడం జరిగింది. జోనల్ చైర్మన్ సాదుల వెంకటేశ్వర్లు కార్యక్రమానికి అవసరమైన మెడికల్ కిట్‌ను క్లబ్ డైరెక్టర్,మాజీ జడ్పీటీసీ గంట వెంకటరమణ రెడ్డికి అందజేయగా క్లబ్ తరఫున వారికి కృతజ్ఞతలు తెలిపారు. అలాగే మీ గ్రామంలో కూడా ఉచిత డయాబెటిక్ పరీక్షా శిబిరాన్ని నిర్వహించాలనుకుంటే క్లబ్ అధ్యక్షులు మేకల మారుతి యాదవ్ 9014255745 ను సంప్రదించాలని అని తెలిపారు. ఈ కార్యక్రమంలో కో ఆర్డినేటర్ మొల్కురి శ్రీనివాస్, సభ్యులు అసం తిరుపతి, తీగల శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల చదువులతో ప్రభుత్వం చెలగాటం

● ఏఐఎస్ఎఫ్ మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కార్యదర్శి ఎండీ. అన్వర్



**మేడిపల్లి నవంబర్ 03 ( మన ప్రజావాణి) :**పెండింగ్ లో ఉన్న ఫీజు రియంబర్స్మెంట్,స్కాలర్షిప్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ సోమవారం ప్రైవేట్ కళాశాలలు బంద్ చేస్తున్న ప్రభుత్వం నిర్లక్ష్య వైఖరి నిరాసిస్తూ ఏఐఎస్ఎఫ్ మేడ్చల్ మల్కాజ్గిరి సమితి ఆధ్వర్యంలో స్థానిక ఉప్పల్ డిపో వద్ద నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎండి అన్వర్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయింబర్స్మెంట్,స్కాలర్షిప్ బకాయిలు విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ ప్రైవేట్ డిగ్రీ,పీజీ,ఇంజినీరింగ్ కళాశాలల యాజమాన్యాలు నవంబర్ 3నుండి నిరవధిక బంద్ చేస్తామని ప్రకటిస్తే ప్రభుత్వం ఫీజు బకాయిల నిధులు నిర్వీర్యం అవుతున్నాయని విజిలెన్స్ దాడులు చేస్తున్నామని ప్రకటిస్తూ ప్రైవేట్ ఉన్నత కళాశాలల యాజమాన్యాలను బ్లాక్మెయిల్ చేస్తున్నారని, విద్యార్థులకు ఇవ్వాల్సిన బకాయిలు ఇవ్వమంటే తనిఖీల పేరుతో బెదిరింపులు చేయడం సరికాదని,ఫీజు బకాయి లు మొత్తం ఇచ్చిన తర్వాతే తనిఖీలు నిర్వహించాలని, ప్రభుత్వంకు తనిఖీలు ఇప్పుడు గుర్తుకువచ్చాయని ఇన్ని రోజులు ఎందుకు రాలేదని? రాష్ట్రంలో 8వేల కోట్ల పెండింగ్ ఫీజు రీయింబర్స్మెంట్ స్కాలర్షిప్ బకాయిలు పెండింగ్ లో ఉన్నాయని,కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుండి పెండింగ్ ఉన్న ఫీజు రీయింబర్స్మెంట్, స్కాలర్షిప్ బకాయిలు విడుదల చేయకుండా విద్యార్థులు చదువులతో చెలగాటమాడుతుందని సీఎం రేవంత్ రెడ్డి తాము అధికారంలోకి వస్తే ఒకే సారీ ఫీజు బకాయిలు విడుదల చేస్తామని చెప్పి అధికారంలోకి వచ్చాక మాట తప్పారని,అసెంబ్లీ సాక్షిగా రేవంత్ రెడ్డి ప్రతినెల 500 కోట్ల బకాయిలు విడుదల చేస్తామని చెప్పి హామీ విస్మరించారని,యాజమాన్యాలు బకాయిల విడుదల కోసం దసరా పండుగ ముందు సమ్మె చేస్తే దసరా,దీపావళి పండుగ లోపు యాజమాన్యాలకు 1200 కోట్లు విడుదల చేస్తామని చెప్పి మోసగించి ఇప్పటికీ కేవలం 300 కోట్లు మాత్రమే విడుదల చేశారని,ఓవైపు విద్యార్థులు సర్టిఫికెట్లు తీసుకోలేక,యాజమాన్యాలు కళాశాల నిర్వహణ చేయలేక సిబ్బందికి జీతాలు ఇవ్వలేక ఇబ్బందులు పడుతూన్నారని బకాయిలు విడుదల అయ్యే వరకు నవంబర్ 3నుండి నిరవధిక బంద్ చేస్తామని యాజమాన్యాలు ప్రకటిస్తే విద్యార్థులకు ఇవ్వాల్సిన బకాయిలు ఇవ్వకుండా విజిలెన్స్ తనిఖీల పేరుతో బెదిరింపులు చేయడం సిగ్గుచేటని ప్రభుత్వం ఫీజు బకాయిల విడుదల విషయంలో నిర్లక్ష్యం చేయకుండ వెంటనే పెండింగ్ లో ఉన్న ఫీజు రీయింబర్స్మెంట్,స్కాలర్షిప్ బకాయిలు వెంటనే విడుదల చేయాలని లేనిపక్షంలో ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో ఎక్కడికక్కడ ఉద్యమిస్తూ మంత్రులను,ఎమ్మెల్యేలను ఎక్కడికక్కడ అడ్డుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు,హరీష్ జిల్లా నాయకులు అరవింద్, సందీప్,వికారం,సాయి, శ్రీకాంత్,వంశీ,ఆకాష్, తదితరులు పాల్గొన్నారు.

# సీసీఐ పత్తి కేంద్రం ప్రారంభించిన జుక్కల్ ఎమ్మెల్యే..





**మన ప్రజావాణి జుక్కల్ ఆర్ సి ప్రతినిధి నవంబర్ 03:**కామారెడ్డి జిల్లా మద్నూర్ మండల కేంద్రంలో సోమవారం రోజున కాటన్ కార్పోరేషన్ ఆఫ్ ఇండియా (సీసీఐ) కొనుగోలు కేంద్రాన్ని ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు, ప్రారంభించారు. రైతులు కిసాన్ కపాస్ యాప్ ద్వారా వివరాలు నమోదు చేసుకుని సీసీఐ కొనుగోలు కేంద్రంలో అమ్మకాలు జరపాలని సూచించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ,...రైతుల ప్రయోజనాల కోసం తెలంగాణ ప్రభుత్వం అన్ని విధాలుగా సహకరిస్తోంది. ఒక క్వింటాల్ పత్తిని ?8,110కు కొనుగోలు చేస్తోంది" అని తెలిపారు. రైతులకు న్యాయమైన ధర, పారదర్శక కొనుగోలు, సకాలంలో బిల్లుల చెల్లింపుపై ప్రభుత్వం కట్టుబడి ఉందని, ప్రతి రైతు ధైర్యంగా పత్తి విక్రయించాలన్నారు. ఈ కార్యక్రమంలో సబ్ కలెక్టర్ కిరణ్మయి, జిల్లా మార్కెట్ శాఖ అధికారి రమ్య, మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ సౌజన్య రమేష్ ఓబీసీ రాష్ట్ర నాయకుడు సాయి పటేల్, సొసైటీ చైర్మన్ శ్రీనివాస్ పటేల్, మీర్జాపూర్ ఆలయ చైర్మన్ రామ్ పటేల్,మార్కెట్ వైస్ చైర్మన్ పరమేష్ పటేల్,దారస్ సాయిలు, ఫ్యాక్టరీ యాజమాని రాజేష్ కాకనీ, మార్కెట్ అధికారులు, సూపర్వైజర్లుమరియు రైతులుకాంగ్రెస్‌నాయకులుకార్యకర్తలు పాల్గొన్నారు.

# వైద్య వృత్తి మానవతా సేవకు ప్రతీక, విద్యార్థులు నిబద్ధతతో సమాజానికి సేవ చేయాలి

- **ప్రభుత్వ వైద్య కళాశాలలో వైట్ కోట్ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్.**





**భద్రాద్రి జిల్లా బ్యూరో/మన ప్రజావాణి (నవంబర్ 03):** వైద్య వృత్తి మానవతా సేవకు ప్రతీక, విద్యార్థులు నిబద్ధతతో సమాజానికి సేవ చేయాలి అని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ అన్నారు. సోమవారం కొత్తగూడెం ప్రభుత్వ వైద్య కళాశాలలోనూతన వైద్య విద్యార్థులు (ఎంబిబిఎస్) వైద్య వృత్తిలో అడుగుపెట్టిన సందర్భంగా వైట్ కోట్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైద్య వృత్తి మానవతా సేవకు ప్రతీక అని, ఇది కేవలం ఉద్యోగం కాదు ఇది సమాజానికి అంకితమైన పవిత్ర బాధ్యత అన్నారు. వైద్య విద్యార్థులు రోగుల పట్ల కరుణ, సహానుభూతి, అంకితభావం కలిగి పనిచేయాలి అని తెలిపారు. మీ చేతుల్లో సమాజ ఆరోగ్య భవిష్యత్తు ఉంటుందని, అత్యున్నత వైద్య నైతిక ప్రమాణాలను పాటిస్తూ, ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టుకోవడం ప్రతి వైద్యుడి ధర్మం అని అన్నారు.గ్రామీణ ప్రాంతాల్లో ఆరోగ్య సేవల విస్తరణలో యువ వైద్యుల పాత్ర ఎంతో కీలకం అన్నారు. మీరు రాబోయే రోజుల్లో దేశ వైద్య రంగానికి మూల స్తంభాలు అని, ఈ దశలోనే మీరు క్రమశిక్షణ, సమయపాలన, మానవతా దృక్పథం, ప్రజల



పట్ల బాధ్యత వంటి విలువలను ఆచరించాలి అని నూతన విద్యార్థులకు సూచించారు. వైద్యునిగా సమాజానికి మీరు చేసే సేవే మీ గొప్పతనం. తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, రోగులు అందరికీ గౌరవం ఇవ్వండి. ఈ వైట్ కోట్ కేవలం వస్త్రం కాదు ఇది నైతికత, సేవ, నిబద్ధతలకు ప్రతీక అని పేర్కొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు వైద్య నైతిక ప్రమాణాల పట్ల నిబద్ధత వ్యక్తం చేస్తూ ప్రతిజ్ఞ చేశారు. అనంతరం 150 మంది నూతన వైద్య విద్యార్థులకు కలెక్టర్ చేతులు మీదుగా తెల్లకోటును అందజేశారు.ఈ కార్యక్రమంలో ప్రభుత్వ వైద్య కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ శ్రీహరి రావు, కొత్తగూడెం ప్రభుత్వ ఏరియా హాస్పిటల్ సూపర్డెంట్ డాక్టర్ రాధామోహన్, వైద్య కళాశాల అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థులు వారి తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ వైద్య కళాశాలలో ర్యాగింగ్ వ్యతిరేక అవగాహన కార్యక్రమం

**భద్రాద్రి జిల్లా బ్యూరో/మన ప్రజావాణి (నవంబర్ 03):** భద్రాద్రి కొత్తగూడెం ప్రభుత్వ వైద్య కళాశాల వారిచే 3/11/2025న సంస్థలో ర్యాగింగ్ రహిత వాతావరణాన్ని నిర్వహించడం యొక్క ప్రాముఖ్యత గురించి విద్యార్థులకు అవగాహన కల్పించడానికి ర్యాగింగ్ నిరోధక అవగాహన కార్యక్రమం నిర్వహించబడింది. ర్యాగింగ్ యొక్క ప్రతికూల ప్రభావం మరియు అటువంటి కార్యకలాపాలలో పాల్గొనడం వల్ల కలిగే పరిణామాల గురించి విద్యార్థులకు అవగాహన కల్పించడం ఈ కార్యక్రమం లక్ష్యం. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు అతిథి వక్తలు ప్రసంగించారు, వారు ర్యాగింగ్ పట్ల సంస్థ యొక్క జీరో-టాలరెన్స్ విధానాన్ని హైలైట్ చేశారు. ర్యాగింగ్ నిరోధక చట్టం, చట్టాన్ని ఉల్లంఘించినందుకు శిక్షల గురించి విద్యార్థులకు సమాచారం అందించారు. గౌరవం, స్నేహపూర్వకత సూత్రాలను నిలబెట్టడానికి ర్యాగింగ్ యొక్క ఏవైనా సంఘటనలను అధికారులకు నివేదించడానికి విద్యార్థి ప్రతినిధులు ప్రమాణం చేశారు. ర్యాగింగ్ రహిత వాతావరణాన్ని కొనసాగించడానికి, పరస్పర గౌరవం, అవగాహన సంస్కృతిని ప్రోత్సహించడానికి ప్రతిజ్ఞతో కార్యక్రమం ముగిసింది.




ముఖ్య ముఖ్యాంశాలు:
- ర్యాగింగ్ నిరోధక చట్టం మరియు దాని పర్యవసానాల గురించి అవగాహన
- ర్యాగింగ్ రహిత వాతావరణాన్ని నిర్వహించడం యొక్క ప్రాముఖ్యత
- ర్యాగింగ్‌ను నివారించడంలో విద్యార్థుల పాత్ర
- ర్యాగింగ్ పట్ల జీరో-టాలరెన్స్ విధానం

లక్ష్యాలు:
- ర్యాగింగ్ యొక్క ప్రతికూల ప్రభావం గురించి అవగాహన కల్పించడం
- పరస్పర గౌరవం, అవగాహన సంస్కృతిని ప్రోత్సహించడం
- సంస్థలో ర్యాగింగ్ రహిత వాతావరణాన్ని నిర్ధారించడం

ఈ కార్యక్రమానికి విద్యార్థులు మంచి ఆదరణ పొందారు మరియు సంస్థలో సురక్షితమైన, గౌరవప్రదమైన వాతావరణాన్ని కొనసాగించే దిశగా ఇది ఒక ముఖ్యమైన అడుగు.
సోమవారం రోజు సమయం మధ్యాహ్నం 3:30, వేదిక: ప్రభుత్వ వైద్య కళాశాల, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ఈ కార్యక్రమం నిర్వహించారు. ఆర్గనైజ్డ్: యాంటీ ర్యాగింగ్ కమిటీ, ప్రభుత్వ వైద్య కళాశాల, భద్రాద్రి కొత్తగూడెం డాక్టర్. ఏం. శ్రీహరి రావు ఏడిఏంఈ, డిఈఏఎన్ ప్రిన్సిపాల్ ముఖ్య అతిథి: సతీష్ కుమార్ డీఎస్పీ పాల్వంచ
కె. సుమన్ ఎస్ఐ పాల్వంచ షీ టీం ఎస్ఐ రమాదేవి.

# నాకు న్యాయం చేయండి... నా స్థలం లో నిర్మాణాలు తొలగించండి..

- **బాధితుడు యేలేటి నర్సయ్య**

**కోరుట్ల,నవంబర్3(ప్రజా వాణి):**నా పేరున రిజిస్టర్ అయిన స్థలం,నేను ప్రతి ఏడాది పన్ను కడుతున్న భూమి,ఇంటి నిర్మాణానికి అనుమతులు పొంది ప్రభుత్వానికి అనుమతుల నిమిత్తం రుసుము చెల్లించిన భూమిలో ఎలాంటి ధ్రువీకరణ పత్రాలు లేకుండా నిర్మాణం చేపట్టారు.సమాచార హక్కు చట్టం లో వారి నిర్మాణానికి గల ఆధారాలు కావాలని అడిగితే ఎలాంటి ఆధారాలు లేవని పురపాలక శాఖ వారు సమాధానం ఇచ్చారు.విచారణ చేయాలని కలెక్టర్ ఆదేశించిన తప్పు తమ వైపు ఉంది కాబట్టి విచారణ చేపట్టడం లేదు,జిల్లా కలెక్టర్ ఆదేశాలు ఇచ్చిన కోరుట్ల ఆర్డీఓ,మున్సిపల్ కమీషనర్ పట్టించుకోవట్లేదు అంటూ యేలేటి నర్సయ్య ఆవేదన వ్యక్తం చేశాడు. అతనొక సామాన్యమైన వ్యక్తి కష్టపడి పైసా పైసా పోగు చేసుకుని స్థలాన్ని కొనుగోలు చేసుకున్నాడు అతని పేరు మీద రిజిస్ట్రేషన్ పత్రాలు ఉన్నాయి. ఇంటి నిర్మాణముకు సంబంధించిన అనుమతులు ఉన్నాయి. యేలేటి నర్సయ్య అనే విశ్రాంత ఉద్యోగిపట్టణంలో ని 105,106 సర్వే నెంబర్ లో 300చదరపు గజాలా స్థలాన్ని పట్టాదారుతో దస్తవేజ్ నెంబర్ 366 /2018 ..100గజాలు, దస్తవేజ్ నెంబర్ 6095/2019 లో 200 గజాలు రిజిస్ట్రేషన్ చేయించుకుని ఇంటి నిర్మాణానికిఅనుమతులుపొంది ఎల్ అర్ ఎస్ నిబంధనల ప్రకారం పురపాలక సంఘానికి స్థలాన్ని కూడా ఇచ్చానని, ఆ



రెసిప్ట్ కూడా ఉందని కబ్జా మోకా పై ఉన్నా గాని స్థలం ఖాళీగా ఉందని కొందరు పెన్షనర్ సంగం పేరిట ఎలాంటి డాక్యూమెంట్ లేకుండా రేకుల షెడ్ నిర్మించి నా స్థలాన్ని కబ్జా చేశారని, ఇట్టి స్థలంలో నిర్మాణాన్ని తొలగించాలని కోర్టులో కేసు దాఖలు చేశారు.ఆ కేసు విషయంలో హైకోర్టు కూడా నిర్మాణాన్ని తొలగించాలని అర్డరూ కూడా ఇచ్చిందని నర్సయ్య తెలిపారు.ఈ అక్రమ నిర్మాణాన్ని తొలగించాలనే హైకోర్టు ఆర్డరు ను మున్సిపల్ కమిషనర్ కు ఆర్డీఓ కు సమర్పించిన ఎలాంటి స్పందన లేదని నర్సయ్య వాపోయారు. విషయం మున్సిపల్ కమీషనర్ ను ఆర్డీఓ ను పలుసార్లు కలిసి విన్నవించుకున్న తమకు న్యాయం జరగటం లేదని నర్సయ్య అసహనం వ్యక్తం చేశారు. ఏదీ ఏమైనా అమాయకుల ఖాళీ స్థలం కనపడితే కబ్జా లు జరుగుతున్న అధికారులు స్పందించకపోవడం జిల్లా పాలనాధికారి ఆదేశాలను


MUNICIPAL ADMINISTRATION DEPARTMENT

Korutla Municipality

Revenue Divisional Officer, Korutla.

Lr.No.G1/992/2024,Dt: 2-1-12-2024

Sub:- Korutla Muncipality -Town planning section -Application of Sri. Eleti Narasaiah - Encroachment of land Sy.No.105 and 106 of Korutla - Intimation issued -Regarding

Ref:- 1) Application of Sri. Eleti Narsaiah , Dt 03/08/2024 .
2) Initmation No G1/992/2024 Dated 30/08/2024 issued to Sri.Eleti Narsaiah.
3) Representation of Sri.Eleti Narsaiah submitted Prajavani Collecrtae Jagtial dated 30/9/2024.
4) Prajavani No JG/10/E/2024/00032, Dated 30/09/2024.
5) Lr.No. DEE/SD3/MTPL/175, dt:11-09-2019 of the Deputy Executive Engineer Sub Division No.3 of Division-1, GVC-1, SRSP, Irrigation Department, Metpally addressed to the Korutla Municipality.
6) This office intimation No.G1/992/2024, Dt: 31-11-2024.
7) Representation of Sri. Eleti Narsaiah, Dt:06-12-2024.

-:oo0oo:-

Sri Eleti Narsaiah has submitted a application dt: 06-12-2024 wherein he stated that the pensioners Association is constructing Tin shed roofed in his land Sy.No.105 without Municipal Permission and he requested to take legal steps against the construction.

Therefore this matter is forwarded to the Enforcement team leaders with a requested to take the necessary action against the construction under section 174, 177,178,180 and 181 of Telangana Municipality Act-2019 and submit the action taken report.

Commissioner
Korutla Muncipality

Copy Submitted to:
1) Deputy Executive Engineer Sub Division No.3 of Division-1, GVC-1, SRSP, Irrigation Department, Metpally for favour of kind information.
2) Eleti Narsaiah H.no 1-1-1188 Pochamma wada, Korutla for information.

సైతం బేఖాతర్ చేయడం ఈ అధికారులకె చెల్లుతుంది.ఇప్పటికైనా ఎలాంటి ఎంఓసి లేకుండా,హైకోర్టులో కేసు నడుస్తున్న పట్టదారుకు తెల్వకుండా నిర్మాణాలు చేపడ్తున్న ఫిర్యాదులు చేసిన పట్టించుకోని అధికారుల పై చర్యలు తీసుకోవాలని నర్సయ్య అధికారులను వేడుకుంటున్నారు.

# రంగారెడ్డి జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం 27 మంది మృతి

- చేవెళ్ల మండలం మిర్జాగూడ వద్ద రోడ్డు ప్రమాదం
- టిప్పర్, బస్సు ఢీ
- పలువురు మరణం, పదులలో క్షతగాత్రులు
- ప్రమాద స్థలాన్ని సందర్శించిన రాష్ట ఐటీ శాఖ మంత్రి శ్రీధర్ బాబు, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, చీఫ్ విప్ మహేందర్ రెడ్డి, కాలె యాదయ్య,
- ఎలుగంటి మధుసూదన్ రెడ్డి











**చేవెళ్ల// నవంబర్ 3( మన ప్రజావాణి ):**చేవెళ్ల మండల పరిధిలోని మీర్జా గూడ గ్రామ గేటు వద్ద టిప్పర్ లారీ, ఆర్ టీ సి బస్సు ఢీ కొట్టి సుమారుగా 20 మందికి పైగా మరణించిన విషయం తెలిసిన వెంటనే రాష్ట్ర ఐ టీ శాఖ మంత్రి శ్రీధర్ బాబు, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, ప్రభుత్వ చీఫ్ విఫ్ మహేందర్ రెడ్డి, ఎమ్మెల్యే కాలే యాదయ్య, రంగారెడ్డి జిల్లా గ్రంధాలయల సంస్థల చైర్మన్ మధుసూదన్ రెడ్డి రామ్మోహన్ రెడ్డి,మనోహర్ రెడ్డి, రంగారెడ్డి జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ ఎలుగంటి మధుసూదన్ రెడ్డి చేవెళ్ల ప్రభుత్వ ఆసుపత్రిలో మృతదేహాలను సందర్శించి కుటుంబ సభ్యులను పరామర్శించారు..... అనంతరం మహేందర్ రెడ్డి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న బాధితులను వారి ఆరోగ్యంపై వైద్యులను వివరాలు అడిగి తెలుసుకున్నారు.మృతులకు, క్షతగాత్రులకు ఆర్థిక సహాయం అందిస్తామని భరోసా ఇచ్చారు.

# ప్రమాదాలకు నిలయంగా అర్జీ టూ ఓసిపి త్రీ ప్రాజెక్ట్



**రామగిరి నవంబర్ 03,మన ప్రజావాణి :**రామగిరి సింగరేణి ఏరియా అర్జీ టు ఏరియాలోని ఓసిపి త్రీ ప్రాజెక్టు నందు అధికారుల తప్పిదాల వల్ల ప్రాజెక్టులో కార్మికులు ప్రమాదాలకు గురికావాల్సి వస్తుందని, గడిచిన నెల రోజుల్లో నాలుగు ప్రమాదాలు చోటు చేసుకున్న యాజమాన్యం అధికారులపై తగిన చర్యలు తీసుకోవడం లేదని,అంతేకాకుండా ప్రమాదం జరిగిన ప్రతిసారి అధికారులకు ప్రమోషన్స్ యధావిధిగా ఇస్తున్నారని, గత మూడు సంవత్సరాలుగా ఓసిపి త్రీ ప్రాజెక్టు నందు డోజర్లు,గ్రేడర్లు లేక కార్మికులు ఇబ్బంది పడుతున్న విషయాన్ని పలుమార్లు తెలియజేసిన కూడా యజమాన్యం పట్టించు కోకుండా కేవలం ప్రొడక్షన్ కు సంబంధించిన వాటిని దృష్టిలో ఉంచుకొని కార్మికులను ఖైదీలలాగ చూస్తూ, అధికారులనే అహంకారపు మాటలతో కార్మికులను ఇబ్బంది పెడుతున్నారని, కార్మికుల ప్రాణాలు పోయే పరిస్థితిలో కూడా యజమాన్యం సేఫ్టీని మరచి ఇష్టానుసారంగా ఓసీపీ త్రీ ప్రాజెక్టును నడిపించడాన్ని తప్పుపడుతూ,ఈ ప్రాజెక్టులో గతంలో అండర్ గ్రౌండ్ గ్యాలరీలు ఓపెన్ అయ్యి ప్రమాదాలు జరిగిన పరిస్థితులు ఉన్నాయని, అలాగే సోమవారం ఉదయం కూడా ఓసిపి త్రీ ప్రాజెక్టులో కృష్ణ షావెల్ వద్ద డంపర్ లోడ్ తీసుకునే క్రమంలో డంపర్ వెనుక భాగం గ్యాలరీలో దిగబడి తృటిలో ప్రమాదం తప్పిందని,కార్మికులు ప్రమాదాలు జరిగే పరిస్థితులను చెబుతున్నా కూడా అధికారులు పెడచెవిన పెడుతూ,సమస్యలు చెప్పిన వారిపై కక్షపూరిత చర్యలుకు పాల్పడుతూ,కార్మికులను భయభ్రాంతులకు గురి చేస్తున్నారని,కావాలనే సింగరేణి సంస్థను బుచ్చిగా చూపిస్తూ,ప్రైవేటు పెట్టుబడిదారులకు అప్పగించే కుట్రపూరిత ప్రయత్నాలు జరుగుతున్నాయని సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు తుమ్మల రాజా రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు.కార్మికుల రక్షణను భంగం కలిగిస్తూ, సింగరేణి సంస్థను నిర్వీణ్యం చేసే మోసపూరిత కుట్రలు మానుకోకపోతే కార్మికులను, సింగరేణి సంస్థను కాపాడుకునే దిశగా భవిష్యత్తులో తీవ్ర ఉద్యమాలకు శ్రీకారం చుట్టవలసి వస్తుందని హెచ్చరించారు.

# ప్రజా సేవకు మండల సురేందర్ కు జాతీయ అవార్డు ప్రధానం

- **మహాత్మా జ్యోతి భా పూలే నేషనల్ ఫెలోషిప్ అవార్డు - 2025 కు ఎంపిక**



**భీమదేవరపల్లి మండల ప్రతినిధి //మన ప్రజావాణి :**ప్రజల సమస్యలను తనవిగా భావించి పరిష్కారం కోసం ఎప్పుడూ ముందుండే కొత్తపల్లి గ్రామానికి చెందిన మాజీ ఎంపిటిసి మండల సురేందర్ పద్మశాలి జాతీయ స్థాయిలో గుర్తింపు పొందారు. సామాజిక న్యాయం, బహుజన హక్కుల కోసం నిరంతరం పోరాడుతున్న ఆయనను భారతీయ దళిత సాహిత్య అకాడమీ ప్రకటించిన లి"మహాత్మా జ్యోతి భా పూలే నేషనల్ ఫెలోషిప్ అవార్డు - 2025"లికు ఎంపిక చేశారు. ఈ అవార్డు డిసెంబర్ 12న న్యూ ఢిల్లీలో జరగనున్న అకాడమీ 41వ జాతీయ సదస్సులో అకాడమీ అధ్యక్షులు డా. ఎస్. సుమనాక్షర్ చేతులమీదుగా అందజేయనున్నారు .ప్రజా సేవ నే ధ్యేయంగా భావించి గ్రామాభి .వృద్ధి, సామాజిక చైతన్య కార్యక్రమాలలో కీలక పాత్ర పోషించిన సురేందర్ తన సేవలను గుర్తించినందుకు అకాడమీకి కృతజ్ఞతలు తెలిపారు. ప్రజల కోసం నిస్వార్థంగా పనిచేయడం కొనసాగిస్తానని, బహుజన సమాజ అభ్యున్నతే తన జీవిత లక్ష్యమని పేర్కొన్నారు.

# సామాజిక సేవ రంగంలో డాక్టరేట్ అవార్డు పొందిన

- **ప్రభుని ఘన సన్మానించినప్రభుత్వ ఉపాధ్యాయులు**





**జమ్మికుంట నవంబర్ 3 (ప్రజావాణి):**జమ్మికుంట మండలం మడిపల్లి గ్రామానికి చెందిన అంబాల ప్రభాకర్ (ప్రభు) జమ్మికుంట పట్టణ కేంద్రంలో గత రెండు దశాబ్దాల కాలంగా ఆర్టిస్ట్ గా ఉంటూ తనకు వచ్చిన డబ్బులో నుండి సమాజ సేవ చేస్తూ సామాజిక కార్యకర్తగా అనేక సేవా కార్యక్రమాలను గుర్తించిన ఏషియా ఇంటర్నేషనల్ రీసెర్చ్ యూనివర్సిటీ వారు ఇటీవల తమిళనాడు రాష్ట్రంలోని హోసూర్ నగరంలో అంబాల ప్రభాకర్ (ప్రభు ) సామాజిక సేవ రంగంలో డాక్టర్ రేట్ అవార్డులను అందుకున్న సందర్భంగా తన స్వగృహం నందు అంతర్జాతీయ క్రీడాకారులు, ప్రభుత్వ ఉపాధ్యాయ బృందం ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారుఈ కార్యక్రమంలో అంతర్జాతీయ క్రీడాకారులుప్రభుత్వ ఉపాధ్యాయు లు రఘు మాట్లాడుతూకుల మత పేద, ధనిక తేడా లేకుండా ప్రజలందరితో మమేకంగా ఉంటూ సామాజిక సేవారంగంలో గత 20 సంవత్సరాలుగా అనేక కుటుంబాలకు వివిధ రకాల సేవా కార్యక్రమాలలో పాల్గొని వందలాది నిరుపేద, మధ్యతరగతి కుటుంబాలను విద్యా, వైద్య, సేవా పరంగా ఆదుకున్నారన్నారు, క్రీడా రంగంలో తన అందరికి ఆదర్శం అని అన్నారుఈ సామాజిక సేవ చేయడం వలన ఏషియా ఇంటర్నేషనల్ రీసర్చ్ యూనివర్సిటీ నుండి డాక్టరేట్ ప్రధానం చేయడం ఆయనకే కాకుండా మాలాంటి క్రీడాకారులకు గర్వకారణమని అన్నారుఅదేవిధంగా డాక్టరేట్ పొందడం అంటే సమాజానికి మరింత సేవ చేసే బాధ్యతను పెంచిందన్నారుఈ కార్యక్రమంలో కలలా ముత్యం రెడ్డి బిజిగిరి హరికృష్ణ శనిగరం రాజు తదితరులు పాల్గొన్నారు

# భీమదేవరపల్లి మండలంలో ఐకెపి సెంటర్లు ఏర్పాటు చేసిన వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్



**భీమదేవరపల్లి మండల ప్రతినిధి //మన ప్రజావాణి:**భీమదేవరపల్లి మండలంలోని భీమదేవరపల్లి, కొత్తకొండ, వంగర, మాణిక్యాపూర్ గ్రామాలలో ఐకెపి సెంటర్లను ప్రారంభించిన ఎల్కతుర్తి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ సంతాజి, వైస్ చైర్మన్ బొక్కల స్రవంతి. వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ సంతాజి మాట్లాడుతూ సకాలంలో వడ్లు కొనుగోలు చేసి రైతులకు సహకరించాలని తెలిపారు, ఈ కార్యక్రమంలో మహిళా సంఘ నాయకులు మరియు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మరియు యువజన కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు రైతు సోదరులు తదితరులు పాల్గొనడం జరిగింది

# భద్రతా ప్రమాణాలు పాటించని రెడీమిక్స్ యూనిట్

● ప్రయాణికులకు ఆటంకం కలిగిస్తున్న ర్యాంక్ కాంక్రిట్ రేడిమిక్స్ యూనిట్









**షాబాద్//నవంబర్ 3(మన ప్రజావాణి):**షాబాద్ మండల పరిధిలోని మల్లారెడ్డి గూడ గ్రామ సరిహద్దులోని ర్యాంక్ కాంక్రిట్ రేడిమిక్స్ యూనిట్ ప్రయాణికులకు తీవ్ర ఆటంకన్ని కలిగిస్తుంది. ఇది రోడ్ ప్రక్కనే ఉండడంతో కొద్ది పాటి వర్షం పడిన,నీరు పారిన బురదమయమై నేలంతా చిత్తడిగా మారుతుంది. అనురాధ నేరుగా రోడ్ పైకి రావడంతో రోడ్ పైన వెళ్ళే వాహనదారులు జారి పడడం,కళ్ళలోకి దుమ్ము ధూళి వచ్చి, ప్రయాణికులు తరచూ ప్రమాదానికి గురవుతున్నారు. ప్రతినిత్యం రోడ్డుపై ప్రతిగా ఉండే వాహనాలదారుడు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కోట్లల్లో పెట్టుబడి పెట్టి సొంత నివారణ చేస్తూ ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడడం ఏంటని స్థానికులు వాహనదారులు వాపోతున్నారు. ప్రయాణికులకు ఇబ్బంది అవకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు. దీనిపై అధికారులు పరిశీలించి చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

# ఘనంగా బిజెపి రాష్ట్ర నాయకులు అంజి యాదవ్ జన్మదిన వేడుకలు

● బిజెపి పార్టీ నాయకులు మల్లెబోయిన వెంకటేష్ బాబు





**కోదాడ : నవంబర్ (ప్రజావాణి పత్రిక):**కోదాడలో బిజెపి రాష్ట్ర నాయకులు మల్లె బోయిన అంజి యాదవ్ జన్మదిన వేడుకలను సోమవారం తమ నివాసంలో తన సోదరుడు బిజెపి నాయకులు మల్లెబోయిన వెంకటేష్ బాబు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసినటువంటి వేడుకలకు పార్టీ నాయకులు స్థానిక మిత్రులు, యువకులు పాల్గొని కేక్ కట్ చేసి ఘనంగా హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా బిజెపి నాయకులు మల్లెబోయిన వెంకటేష్ బాబు మాట్లాడుతూ. రాష్ట్ర నాయకులు అంజి యాదవ్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన పార్టీ కార్యకర్తలకు, నాయకులకు యువకులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఇలాంటి జన్మదిన వేడుకలు మరెన్నో జరుపుకోవాలని కోరుతూ అన్నారు. ఈ కార్యక్రమంలో అనంతగిరి మండల అధ్యక్షుడు చింతకుంట్ల సతీష్, జిల్లా నాయకులు ఓరుగంటి పురుషోత్తం, కటుకోజు నాగేంద్రచారి, వంగాల పిచ్చయ్య, నల్లా నాగేశ్వరరావు, గజ్జి రామమూర్తి, సుంకర లింగారెడ్డి, మారుతి కొండయ్య, భాగ్యరాజ్, సాయి, వెంకట్, రమేష్ తదితరులు పెద్దలు నాయకులు పాల్గొన్నారు.

# దివ్యాంగ విద్యార్థులకు రెండు జతల స్కూల్ యూనిఫామ్స్ వితరణ

● పోలుసానిరవీందర్రావు,,సులోచన పుణ్య దంపతుల ప్రథమ పుత్రుడు పోలుసాని అజయ్ రావు లండన్ లో సాఫ్ట్వేర్

● ఇంజనీర్ గా పని చేస్తున్నాడు. తన కుమారుడు పోలుసాని అజయ్ రావు 31వ జన్మదిన వేడుకలు







**జమ్మికుంట నవంబర్ 3 (ప్రజావాణి ):** సైదాబాద్ మండల్. నల్లనిరామయ్యపల్లిగ్రామానికిచెందినపోలుసానిరవీందర్రావు,,సులోచన పుణ్య దంపతుల ప్రథమ పుత్రుడు పోలుసాని అజయ్ రావు లండన్ లో సాఫ్ట్వేర్ ఇంజనీర్ గా పని చేస్తున్నాడు. తన కుమారుడు పోలుసాని అజయ్ రావు 31వ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని సాయి ఆశ్రమంలో ఉన్న 30 మంది మానసిక దివ్యాంగ విద్యార్థులకు స్టిచ్చింగ్ చార్జి తోసహా,35 వేల రూపాయల విలువ గల ఆశ్రమ విద్యార్థులకు స్కూల్ యూనిఫార్మ్స్ రెండు జతల డ్రెస్సులు దివ్యాంగ బాల బాలికలకు పంపిణీ చేశారుఈ సందర్భంగా ఆశ్రమంలో ఉన్న దివ్యంగ విద్యార్థులందరి సమక్షంలో, అజయ్ రావు బర్త్డే కేక్ కట్ చేసుకొని,పళ్ళు,,స్వీట్స్ పంపిణీ చేసి విద్యార్థులందరికీ ఒక పూట భోజన వితరణ చేశారుఈ సందర్భంగా పోలు సాని రవీందర్రావు సులోచన మాట్లాడుతూ పిల్లలకు దుస్తులు ఇవ్వడం ఎంత ఆనందంగా ఉందని,చాలా సంతోషంగా ఉందనిదివ్యంగా పిల్లల మధ్య మా బాబు బర్త్డే నిర్వహించుకోవడం మేము అదృష్టంగా భావిస్తున్నామని వారు అన్నారుమా దివ్యంగా బాల బాలికలకు రెండు జతల దుస్తులు ఇవ్వడం మాకు, మా పిల్లలకు ఎంతో ఆనందాన్నిచ్చిందని, రవీందర్రావు కుటుంబ సభ్యులందరికీ ఆ పరమాత్ముడు అండగా,దండగ ఉండాలని, వారి కుటుంబ సభ్యులందరికీ మా పేరెంట్స్ కమిటీ తరఫున హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నట్టుగా పేరెంట్స్ కమిటీ ప్రెసిడెంట్ సూత్రపు బుచ్చి రాములు కమిటీ జాయింట్ సెక్రటరీ మహమూద్ పాషా పేరెంట్స్ కమిటీ ట్రెజరర్ ఎస్ శాంత తెలిపారుఈ సందర్భంగా పోలిసాని రవీందర్రావు సులోచన దంపతులను పేరెంట్స్ కమిటీ వారు ఘనంగా శాలువాతో సత్కరించారుఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ బండారి రాజు, స్పెషల్ టీచర్స్ బుర్కపల్లి కోమలత,ఇల్లందుల రమ, కొత్తూరి మానస,పిల్లల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వం వరదల కారణంగా నష్టపోయిన రైతులకు ఒక ఎకరానికి 30 వేలు ప్రకటించాలి

● తడిసి మొలకెత్తిన ధాన్యాన్ని ప్రభుత్వం కొనుగోలు చేయాలి బితెలంగాణ అంబేద్కర్ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చెప్యాల ప్రకాష్







**భీమదేవరపల్లి మండల ప్రతినిధి// మన ప్రజావాణి:** తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా బుధవారం మొంథా తుఫాన్ బీభత్సంలో కురిసిన వర్షానికి రైతులు నష్టపోయిన పంటలు అంచనా ప్రకారం 2515 ఎకరాల పంట నష్టం జరిగిందని అంచనా ప్రభుత్వం వేయడం జరిగింది అనేక రకాల పంటలు నష్టం జరిగింది ప్రభుత్వం అన్నదాతలను ఆదుకోవడానికి ఎకరానికి 10వేలు పరిహారం ఇవ్వనట్లుగా గుర్తించారు 10వేలు కాకుండా ప్రతి ఎకరానికి 30వేల రూపాయలు ప్రకటించాలని తెలంగాణ అంబేద్కర్ సంఘం తరుపున ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాం. ఒక ఎకరం పొలం దున్నుట నుండి వరి కోసే వరకు 30 వేలకు పైచిలుకు పెట్టుబడి పెడుతున్నాడు ఒక రైతు ప్రతి ఏటా ప్రకృతి వైపరీత్యం వల్ల రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నామమాత్రంగా పరిహారం అందజేయడం జరుగుతుంది తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా కురిసిన వర్షాలలో ఎక్కువగా హుస్నాబాద్ నియోజకవర్గం, హనుమకొండ ఉమ్మడి జిల్లాలలో విపరీతంగా నష్టం వాటిల్లడం జరిగింది. ప్రభుత్వం తక్షణమే పంట నష్ట సర్వే చేసి రైతులకు 30 వేల రూపాయలు అందించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాం. తక్షణమే ప్రభుత్వం ప్రభుత్వ అధికారులకు జారీ చేసి రాష్ట్రవ్యాప్తంగా దెబ్బతిన్న వరి ,పత్తి పంటలను అంచనా వేసే విధంగా అధికారులకు రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాలు జారీ చేయాలని కోరారు. రాష్ట్రవ్యాప్తంగా కురిసిన వర్షాలకు చేతికందిన పంట చేతికి రాకుండా పోయిందని రైతులు ఏడుస్తూ ప్రభుత్వానికి మొరపెట్టు కుంటున్నారు కాబట్టి ప్రభుత్వం ప్రజల పంట నష్టాలను దృష్టిలో పెట్టుకొని దేశానికి రైతే రాజు రైతు వ్యవసాయం చేయకపోతే మనం అన్నం తినే పరిస్థితి లేదు కాబట్టి రైతును గౌరవిస్తూ వారికి ప్రభుత్వం భరోసా నివ్వాలని, నష్టపరిహారం తక్షణమే అందజేయాలని ప్రభుత్వాన్ని తెలంగాణ అంబేద్కర్ సంఘం రాష్ట్ర కమిటీ పక్షాన డిమాండ్ చేస్తున్నామని తెలిపారు.

# లాటరీ ద్వారా ఎంపికైన లబ్ధిదారులకు ప్రొసిడింగ్ ఆర్డర్స్ ఇవ్వాలి సిపిఎం





**నల్గొండ జిల్లా ప్రతినిధి, నవంబర్ 3 (మన ప్రజావాణి):**నల్గొండ పట్టణంలో నిర్మించిన 552 డబల్ బెడ్ రూమ్ లబ్ధిదారులకు వెంటనే ప్రొసీడింగ్ ఆర్డర్స్ ఇచ్చి స్వాధీన పరచాలని సిపిఎం జిల్లా కార్యదర్శి తుమ్మల వీరారెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పోరాట సాధనా కమిటీ ఆధ్వర్యంలో నల్గొండ జిల్లా కలెక్టర్ ముందు ధర్నా నిర్వహించి హౌసింగ్ డిఎం రాజకుమార్ ఆర్డిఓ అశోక్ రెడ్డి లకు వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వీరారెడ్డి మాట్లాడుతూ 2017 లో నిర్మించిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు శిధిలావస్థకు చేరుతున్నాయని వాటిని లాటరీ ద్వారా ఎంపిక చేసి పేదలకు పంపిణీ చేయాలని 2023లో సిపిఎం కలెక్టరేట్ ముందు రిలే నిరాహార దీక్షల ఫలితంగా అప్పటి టిఆర్ఎస్ ప్రభుత్వం ప్రజల నుండి దరఖాస్తులు స్వీకరించి విచారణ అనంతరం మూడువేల మందిని అర్హులు గా గుర్తించారని అన్నారు. వివిధ ఫంక్షన్ హాల్లో అధికారులు ప్రజా ప్రతినిధి సమక్షంలో సీసీ కెమెరాలు నిఘాలో లాటరీ ద్వారా 552 మంది లబ్ధిదారులను గుర్తించారని లబ్ధిదారులను ఎంపిక చేశారని అన్నారు. ఎన్నికల కోడ్ కారణంగా ఆగిపోయిన వాటిని కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత వారికి ప్రొసీడింగ్ ఆర్డర్స్ ఇవ్వాలని నల్గొండ కలెక్టరేట్ ముందు ఎమ్మార్వో ఆర్డీవో పెద్ద గడియారం సెంటర్లో అనేక మార్లు ధర్నాలు నిరాహార దీక్షలు చేసిన తర్వాత మౌలిక సదుపాయాల కోసం నిధులు కేటాయించి పనులు ప్రారంభిం చారని అన్నారు. 552 మంది లబ్ధిదారులకు ప్రొసిడింగ్ ఆర్డర్స్ ఇచ్చి తక్షణ మరమ్మత్తుల కోసం ప్రభుత్వం ఆర్థిక సహకార అందించాలని డిమాండ్ చేశారు.పట్టణంలో నిర్మించిన డబల్ బెడ్ రూమ్ లైఫ్ ద్వారా ఎంపిక చేసిన లబ్ధిదారులకు ఈ నెలాఖరు నాటికి రాష్ట్ర ప్రభుత్వం జీవో నెంబర్ 33 ద్వారా ఈ నెలాఖరు నాటికి ప్రొసీడింగ్ ఆర్డర్స్ ఇచ్చి స్వాధీన పరుస్తామని పిడి హౌసింగ్ రాజకుమార్ ఆర్డిఓ అశోక్ రెడ్డి లు తెలిపారు. డబల్ బెడ్ రూమ్ లబ్ధిదారుల కలెక్టరేట్ ధర్నా శిబిరానికి వచ్చి వారి నుండి వినతిపత్రాన్ని స్వీకరించిన అనంతరం మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం జీవో నెంబర్ 33 ద్వారా అసంపూర్తిగా ఉన్న డబల్ బెడ్ రూమ్ ఇండ్లన్నింటిని లబ్ధిదారులు ఎంపిక చేసి లబ్ధిదారులకు స్వాధీనపరచమని ఇచ్చిన ఆదేశాల ప్రకారం నల్గొండ పట్టణంలో 2023లో లాటరీ ద్వారా ఎంపికైన లబ్ధిదారులకు ప్రొసిడింగ్ ఆర్డర్స్ ఇచ్చి స్వాధీనం పరుస్తామని హామీ ఇచ్చారు వారి వెంట పంచాయతీరాజ్ ఈ ఈ నల్గొండ తాసిల్దార్ రెవెన్యూ ఇన్స్పెక్టర్లు ఉన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సయ్యద్ ఆశయం జిల్లా కమిటీ సభ్యులు ఎండి సలీం పుచ్చకాయల నర్సిరెడ్డి పట్టణ కార్యదర్శి దండెంపల్లి సత్తయ్య డబల్ బెడ్ రూమ్ ఇండ్ల సాధన పోరాట కమిటీ కన్వీనర్ అవుట రవీందర్ సిపిఎం పట్టణ కమిటీ సభ్యులు తుమ్మల పద్మ, ఉట్కూరు మధుసూదన్ రెడ్డి, డబల్ బెడ్ రూమ్ ఇండ్ల పోరాట సాధన కమిటీ సభ్యులు గంజి రాజేష్ సిరాజుద్దీన్ కీసరి ప్రశాంతి గౌసియా విజయలక్ష్మిరజిని, ధనమ్మ గిరిజ పార్వతి లతీఫ్ జహంగీర్ పగిళ్ల శ్రీను యాదమ్మ అనురాధ వెంకటమ్మ రజాక్ తదితరులు పాల్గొన్నారు.

# పీవీ రంగారావు గురుకులంలో కన్వర్జెన్స్ సమావేశం ఏర్పాటు

● సమావేశానికి హాజరైన జాయింట్ కలెక్టర్ వెంకట్ రెడ్డి



**భీమదేవరపల్లి మండల ప్రతినిధి మన //ప్రజావాణి:** వంగర పి.వి. రంగారావు గురుకులంలో విద్యార్థి ఆత్మహత్య సంఘటన నేపథ్యంలో కన్వర్జెన్స్ సమావేశం జరిగింది. వైద్య, విద్య, పోలీస్ శాఖలతో పాటు స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు పాల్గొన్నారు. ఈ సమావేశానికి జాయింట్ కలెక్టర్ వెంకట్ రెడ్డి ముఖ్యఅతిథి గా డిఎంహెచ్ఓ అప్పయ్య మండల విద్యాధికారి సునీత వంగర ఎస్సై దివ్య,సైకియాట్రిస్ట్ డాక్టర్ ప్రహసిత్ ఎన్జిఓ డైరెక్టర్ డాక్టర్ ఆచార్య ,డాక్టర్ రహ్మాన్, డాక్టర్ రూబీనా హాజరయ్యారు. విద్యార్థుల మానసిక ఆరోగ్యం, ఒత్తిడి నిర్వహణ, భావోద్వేగ స్థైర్యం పై చర్చలు జరిగాయి. విద్యార్థులు తల్లిదండ్రులకు కౌన్సెలింగ్ నిర్వహించి, మానసిక మద్దతు అందించారు. ఈ సంయుక్త ప్రయత్నం ద్వారా గురుకుల విద్యార్థులకు సురక్షితమైన, ఒత్తిడి రహిత విద్యా వాతావరణం కల్పించడం లక్ష్యంగా పెట్టుకున్నారు.

# భరత్ విద్యార్థినికి అభినందనలు




**మధిర: మన ప్రజావాణి అక్టోబర్ 3** :ఈరోజు ఖమ్మం సర్దార్ పటేల్ స్టేడియంలో జరిగిన స్కూల్ ఫెడరేషన్ గేమ్స్ వారు నిర్వహించిన అండర్ 17 బాలికల కబడ్డీ పోటీలో భరత్ విద్యానికేతన్ విద్యార్థిని బాజినేని చంద్రిక అత్యుత్తమ ప్రతిభ కనబరిచి మధిర టీం జిల్లా స్థాయిలో ప్రథమ స్థానం రావటానికి కృషి చేసింది. రేపు కొత్తగూడెంలో రాష్ట్రస్థాయి ఎంపికలకు హాజరు కానున్నది.. ఈ సందర్భంగా విద్యార్థినికి శిక్షణ నిచ్చిన పీఈటీ నీలిమ మేడంను ఆ విద్యార్థిని చంద్రికను భరత విద్యాసంస్థల డైరెక్టర్ శ్రీమతి విద్యాలత్రా వెంకటరెడ్డి, జింకల కోటేశ్వరరావు, ఇన్చార్జి కటికలు రవీందర్ రెడ్డి, వారి తల్లిదండ్రులు శ్రీనివాసరావు తదితరులు అభినందించారు.

# ప్రజావాణి అర్జీలు ఎప్పటికప్పుడు పరిష్కరించాలి

● ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్

● ప్రజావాణికి 149 దరఖాస్తులు



**రాజన్న సిరిసిల్ల/మన ప్రజావాణి:**ప్రజావాణికి వచ్చే అర్జీలను ఎప్పటికప్పుడు పరిష్కరించాలని ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలోని ఆడిటోరియంలో సోమవారం ప్రజావాణి నిర్వహించగా, ఇంచార్జి కలెక్టర్ హాజరై ప్రజల నుంచి దరఖాస్తులను స్వీకరించారు. మొత్తం 149 అర్జీలు రాగా, వాటిని పరిశీలించి సంబంధిత శాఖల అధికారులకు అందజేసి, గడువులోగా పరిష్కరించాలని ఆదేశించారు. ఇప్పటివరకు ఆయా శాఖల వారీగా వచ్చిన దరఖాస్తులు ఎన్ని పరిష్కారమయ్యాయి? తదితర వివరాలపై ఆరా తీశారు. అన్ని దరఖాస్తులు ఆన్లైన్లో పూర్తిగా పరిష్కరించాలని పెండింగ్ పెట్టవద్దని ఆదేశించారు. అన్ని శాఖల అధికారులు బాధ్యులు తప్పనిసరిగా ప్రజావాణికి హాజరుకావాలని స్పష్టం చేశారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ గడ్డం నగేష్, సిరిసిల్ల వేములవాడ ఆర్డీవోలు వెంకటేశ్వర్లు రాధాభాయ్, డీఆర్డీఓ శేషాద్రి, ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ నిఖిత తదితరులు పాల్గొన్నారు.

**మా ఇంటిపై నుండి విద్యుత్ లైన్ మార్చండి**

మా ఇంటి పై ఉన్న 11 కెవి విద్యుత్ లైన్ ఒక్కసారి గా షార్ట్ సర్క్యూట్ అయి ఇండ్లపై పడగా ఆ సమయంలో ఎవరు బయట లేకపోవడం వల్ల ప్రాణ నష్టం జరగలేదని కరోళ్ల రేణుక, కరోళ్ల మౌనిక లు ఆవేదన వ్యక్తం చేశారు. ఇదివరకే చాలాసార్లు అధికారులకు విన్నవించుకున్న పట్టించుకోవడంలేదని, ఇప్పటికైనా అధికారులు స్పందించి మా ఇండ్ల పైనున్న 11 కె.వి విద్యుత్ లైను ఇతర ప్లేస్ కు మార్చాలని సోమవారం జరిగిన ప్రజావాణిలో విన్నవించుకున్నారు. బాధితులు కరోళ్ల రేణుక, మౌనిక,తుర్కపల్లి, ముస్తాబాద్

## జనాభాలో రాష్ట్రంలోనే రెండవ స్థానంలో ఉన్న యాదవులకు ప్రాధాన్యత దక్కించుకునే వరకు పోరాడతాం

● జగిత్యాల జిల్లా వ్యవస్థాపక అధ్యక్షుడు గనవేని మల్లేష్ యాదవ్





**కోరుట్ల,నవంబర్ 03(ప్రజా వాణి)** అత్యధిక జనాభా ఉన్న కులాల్లో తెలంగాణ రాష్ట్రంలోనే రెండవ స్థానంలో ఉన్న యాదవులను ప్రభుత్వాలు, పార్టీలు గుర్తించి సమాన హక్కులు అవకాశాలు, ప్రాధాన్యత కల్పించే వరకు పోరాటం కొనసాగిస్తామని యాదవ సంఘం జగిత్యాల జిల్లా వ్యవస్థాపక అధ్యక్షుడు గనవేని మల్లేష్ యాదవ్ అన్నారు. జగిత్యాల మండలం లక్ష్మి పూర్ గ్రామ యాదవ సంఘ సభ్యుల సమావేశాన్ని యాదవ సంఘ భవనలో నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా ముఖ్య కార్యవర్గ సభ్యులు,మోతుకు మహేష్ యాదవ్,ఎక్కల్ దేవి మధు యాదవ్,జుర్రు శ్రీనివాస్ యాదవ్, లాలీ చావుల రాం చరణ్ యాదవ్ లతో కలిసి ముఖ్య అతిథిగా పాల్గొని సభ్యత్వ నమోదుతో సంఘ బలోపేతం,సమస్యల పరిష్కారం,న్యాయంగా యాదవులకు దక్కాల్సిన హక్కుల సాధన తదితర విషయాలు చర్చించారు. అనంతరం లక్ష్మి పూర్ గ్రామ యాదవ సంఘ సభ్యులు మొత్తం 60 మంది సభ్యత్వం తీసుకోగ వారికి జిల్లా ఇంచార్జిలతో కలిసి సభ్యత్వ రసీదులందించిన జిల్లా అధ్యక్షుడుగనవేని మల్లేష్ యాదవ్. ఈ కార్యక్రమంలో.. లక్ష్మి పూర్ గ్రామ యాదవ సంఘ పెద్దమనుషులు ఆత్తిని లింగన్న యాదవ్,కేతవేణి వెంకన్న అత్తిని మల్లేష్,సెకుట భుమయ్య,ఆధరవేణి రామన్న,ఎక్కల్ దేవి మోహన్,కుంటయ్యా, గంగరాజాం,మానుక రమణ, రామక్క,జల,ఈరవ్వ, మోహినవ్వ తదితరులు పాల్గొన్నారు.

# సంపూర్ణ ఆరోగ్య సేవలు అందించండి

- ప్రభుత్వ హాస్పిటల్ కాన్పులు పెంచండి

**మధిర: మన ప్రజావాణి అక్టోబర్ 3 :**డిప్యూటీ డీ యమ్ అండ్ హెచ్ ఓ డాక్టర్ చందు నాయక్
మధిర టౌన్.. సోమవారం సాయంత్రం జిల్లా వైద్య ఆరోగ్య శాఖ తరపున తెలంగాణ స్టేట్ వైద్య ఆరోగ్యశాఖ కమిషనర్, జిల్లా కలెక్టర్, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారిణి ఆదేశాలు మేరకు మధిర నియెజకవర్గ పరిధిలో ఉన్న మండల పీహెచ్ సీ లు బనిగండ్లపాడు, దెందుకూరు, మధిర పీపీ యూనిట్, మాటూరు పేట, బోనకల్, చింతకాని, ముదిగొండ వల్లభి తదితర పీహెచ్సి వైద్య అధికారులు, మొత్తం సూపర్ వైజర్ క్యాడర్, పల్లె దవఖానా సిబ్బంది ఎఎన్ఎమ్ లు హెల్త్ అసిస్టెంట్ లు కమ్యూనిటీ హెల్త్




ఆఫీసర్ లు కలిపి స్థానిక మార్కెట్ యార్డ్ లో వున్న రైతు వేదిక నందు సమావేశపరచి అన్ని ఆరోగ్య కార్యక్రమంలు డాక్టర్ చంద్ నాయక్ వైద్య అధికారులు సమక్షంలో సంపూర్ణముగా వర్క్ రివ్యూ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా డాక్టర్ చందు నాయక్ మాట్లాడుతూ ప్రధానముగా మాతా శిశు ఆరోగ్య సంరక్షణ, ప్రభుత్వ హాస్పిటల్ కాన్పులు పెంచాలి అని ప్రతి అర్హత కల్గిన బిడ్డకు సంపూర్ణ సార్వత్రిక వ్యాది నిరోధక టీకాలు డోసులు వారిగా షెడ్యూల్ ప్రకారం టార్గెట్ లు పూర్తి చెయ్యాలని అదే విధంగా అసంక్రమిక వ్యాదులు క్యాంపులు ఆన్ లైన్ 100% పూర్తి చేయాలని, పల్లె దవఖాన బస్తీ దవఖానా వైద్య సిబ్బంది గ్రామీణ ప్రాంత పట్టణ ప్రాంత ప్రజలకు సంపూర్ణ ఆరోగ్య సేవ లు అందించాలని ఆయన వ్యక్తి గతంగా ప్రతి సబ్ సెంటర్, పల్లె దవఖాన సిబ్బందిని రివ్యూ చేసి వర్క్ ప్రోగ్రాస్ గురించి తెలుసు కొని 100%టార్గెట్ లు పూర్తి చెయ్యాలని డాక్టర్ చందు నాయక్ వివరించినారు. ఈ కార్యక్రమంలో పైన వివరించబడిన సిబ్బంది తో పాటు మధిర టీబీ యూనిట్ సిబ్బంది కూడ పాల్గొన్నారు.

# ఎండపల్లి తాసిల్దార్ కార్యాలయం నందు వినతి పత్రం అందజేత

- బీసీల రిజర్వేషన్ బిల్లుల పై , కామారెడ్డి బీసీ డిక్లరేషన్ అమలు గురించి వినతి పత్రం

**ఎండపల్లి, నవంబర్ 03 (మన ప్రజావాణి):**బీసీ సంక్షేమ సంఘం ఎండపల్లి, వెల్గటూర్ మండలాల అధ్యక్షులు సోమవారం రోజున ఎండపల్లి తాసిల్దార్ కార్యాలయం నందు వినతి పత్రం అందజేశారు. ఈ పత్రంలో... రాష్ట్ర ప్రభుత్వం మార్చి 2025 లో విద్య, ఉద్యోగాలు, స్థానిక సంస్థల్లో బీసీల రిజర్వేషన్ను 42 శాతానికి పెంచుతూ ఆమోదించింది. ఈ బిల్లులు గవర్నర్ ఆమోదం పొందిన తర్వాత కేంద్రానికి పంపబడి గత 7 నెలలుగా కేంద్రము వద్ద తొమ్మిదవ షెడ్యూల్లో చేర్చడానికి పెండింగ్లో ఉన్నాయని. రాష్ట్ర ప్రభుత్వం అఖిలపక్ష సమావేశాలు ఏర్పాటు చేసి. కేంద్రం పై ఒత్తిడి పెంచి 9వ షెడ్యూల్డ్ అమలు చేయించే బాధ్యతను తన పై వేసుకొని ఆదిశ గా చర్యలు చేపట్టాలని. ఈ అంశంపై కేంద్రం పై ఒత్తిడి తీసుకురావాలని మనవి చేస్తూ, అలాగే కామారెడ్డి బీసీ డిక్లరేషన్లో ప్రభుత్వం బీసీ సబ్ ప్లాన్ ఏర్పాటు చేసి ప్రతి సంవత్సరం 20 వేల కోట్లు ఖర్చు చేస్తామని ప్రకటించినా, మొదటి సంవత్సరంలో కేటాయించిన 9వేల 2వందల కోట్లలో కేవలం 2 వేల 68 కోట్లు మాత్రమే ఖర్చు చేశారని. ఈ సంవత్సరం కూడా ఖర్చులు అలాగే ఉన్నాయని. కాబట్టి రాష్ట్ర ప్రభుత్వం బీసీల విద్య, ఉపాధి, ఆర్థిక అభివృద్ధి


జై బీసీ | జై భారత రాజ్యాంగం | జై బహుజన

42% బీసి రిజర్వేషన్స్ సాధన సమితి

Off Ad- 504, Snehanilayam, C Lane, DD Colony, Baghamberpet, Hyderabad - 500 007.

Justice V.Eshwariah, Hon'ble chairman | T.Chiranjeevulu (Rtd IAS), President | Dr.Visharadan Maharaj, Hon'ble Vice chairman | B.Balraj goud, Working President

తేది:

గౌరవనీయులైన.............................................................కలెక్టర్/తహశీల్దార్ గారికి

విషయం: బీసీలకు 42% విద్య, ఉద్యోగాలు, స్థానిక సంస్థల్లో రిజర్వేషన్ బిల్లుల తొమ్మిదవ షెడ్యూల్ చేర్పు మరియు కామారెడ్డి బీసీ డిక్లరేషన్ అమలు గురించి విజ్ఞప్తి.-

మేము "42% బీసీ రిజర్వేషన్ సాధన సమితి" తరపున రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమ కార్యక్రమాలు చేపట్టుతున్నాము.

1.రాష్ట్ర ప్రభుత్వం బిల్ నెం. 3 మరియు 4 ద్వారా మార్చ్ 2025 లో విద్య, ఉద్యోగాలు మరియు స్థానిక సంస్థల్లో బీసీల రిజర్వేషన్ను 42 శాతానికి పెంచుతూ ఆమోదించింది. ఈ బిల్లులు గవర్నర్ ఆమోదం పొందిన తర్వాత కేంద్రానికి పంపబడి గత 7 నెలలుగా కేంద్రము వద్ద తొమ్మిదవ షెడ్యూల్లో చేర్చడానికి పెండింగ్లో ఉన్నాయి. రాష్ట్ర ప్రభుత్వం అఖిలపక్ష సమావేశాలు ఏర్పాటు చేసి.కేంద్రం పై ఒత్తిడి పెంచి 9th షెడ్యూల్ అమలు చేయించే బాధ్యతను తన పై వేసుకొని ఆదిశ గా చర్యలు చేపట్టాలి. ఈ అంశంపై కేంద్రం పై ఒత్తిడి తీసుకురావాలని మనవి చేస్తున్నాము

2.రాబోయే శీతాకాల పార్లమెంట్ సమావేశాల్లో ఈ బిల్లులను తొమ్మిదవ షెడ్యూల్లో చేర్చేందుకు కేంద్ర ప్రభుత్వం తక్షణమే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నాం.

3. 42% రిజర్వేషన్స్ లో ఉప వర్గీకరణ (Sub Categorisation ) చేయాలి .అత్యంత వెనుకబడిన వర్గాలకు సామాజిక న్యాయం జరిగేలా చూడాలి

4. కామారెడ్డి బీసీ డిక్లరేషన్లో ప్రభుత్వం బీసీ సబ్ ప్లాన్ ఏర్పాటు చేసి ప్రతి సంవత్సరం ₹20,000 కోట్లు ఖర్చు చేస్తామని ప్రకటించినా, మొదటి సంవత్సరంలో కేటాయించిన ₹9,200 కోట్లలో కేవలం ₹2,068 / కోట్లు మాత్రమే ఖర్చు చేశారు. ఈ సంవత్సరం కూడా ఖర్చులు అలాగే ఉన్నాయి. కాబట్టి రాష్ట్ర ప్రభుత్వం బీసీల విద్య, ఉపాధి, ఆర్థిక అభివృద్ధి కోసం మొత్తం ₹40,000 కోట్లు తక్షణమే అనగా ఈ ఆర్థిక సంవత్సరం లోగ ఖర్చు చేయాలని మరియు కామారెడ్డి బీసీ డిక్లరేషన్లో చేసిన అన్ని హామీలను పూర్తి స్థాయిలో అమలు చేయాలని డిమాండ్ చేస్తున్నాము

5.. రాష్ట్రంలోని అన్ని నామినేటెడ్ పోస్టులు, కమిషన్లు, బోర్డులు మరియు సలహా మండళ్లలో 90 శాతం ప్రాతినిధ్యం బీసీ,ఎస్ .సి ,ఎస్ .టి లకు ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నాము.

ఇది సామాజిక న్యాయం, సమానఅవకాశాలు , తగు ప్రాతినిధ్యం, రాజ్యాంగ స్ఫూర్తికి అనుగుణమని మేము గట్టిగా నమ్ముతున్నాము. మా ఈ విజ్ఞప్తిని సానుకూలంగా పరిగణించి తగిన చర్యలు తీసుకోవాలని వినమ్రంగా కోరుతున్నాము.

మీ విధేయులు
42% బీసీ రిజర్వేషన్ సాధన సమితి .

Contact: 9700644644, 8008213173, 9949233955



కోసం మొత్తం 40వేల కోట్లు తక్షణమే అనగా ఈ ఆర్థిక సంవత్సరం లోగ ఖర్చు చేయాలని, కామారెడ్డి బీసీ డిక్లరేషన్లో చేసిన అన్ని హామీలను పూర్తి స్థాయిలో అమలు చేయాలని డిమాండ్ చేస్తు మరికొన్ని అంశాలపై పత్రాన్ని సమర్పించారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం ఎండపల్లి మండల అధ్యక్షుడు మందపల్లి శ్రీనివాస్, వెల్గటూర్ బీసీ సంక్షేమ సంఘం మండల అధ్యక్షుడు పసుపునూటి అనిల్, తంగళ్ళపల్లి చక్రపాణి, జంపయ్య, రామయ్య తదితరులు పాల్గొన్నారు.

# పత్తి, వడ్ల కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన ఏఎంసీ

**ఎండపల్లి, నవంబర్ 03 (మన ప్రజావాణి):**ఎస్సీ ఎస్టీ మైనారిటీ వికలాంగుల సంక్షేమ శాఖ మంత్రి, ధర్మపురి నియోజకవర్గ ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ఆదేశాల మేరకు వెల్గటూర్, ఎండపల్లి మండలాల్లోని పలు గ్రామాల్లో మార్కెట్ కమిటీ చైర్మన్ గుండాటి గోపిక - జితేందర్ రెడ్డి, కాంగ్రెస్ మండల అధ్యక్షులు తాటిపర్తి శైలందర్ రెడ్డి ల ఆధ్వర్యంలో పత్తి, వడ్ల కొనుగోలు కేంద్రాలను సోమవారం రోజున ప్రారంభించారు. కొత్తపేట గ్రామంలోని శాతవాహన జిన్నింగ్ %ఆ% ప్రెస్సింగ్ మిల్ లో పత్తి కొనుగోలు కేంద్రంతో పాటుగా గుల్లకోట, చర్లపల్లి, జగదేవ్ పేట, కొండాపూర్, ఎండపల్లి, అంబారిపేట, శాఖాపూర్, మొక్కాట్రావ్ పేట, ముత్తునూరు, చెగ్యాం గ్రామాలలో వడ్ల కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... కాంగ్రెస్ ప్రభుత్వం లోనే రైతులకు పంటల కొనుగోలు విషయంలో తగిన న్యాయం జరుగుతుందని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ లు గూడ రాంరెడ్డి,



గోలి రత్నాకర్, మాజీ సర్పంచ్ మెరుగు మురళి గౌడ్, గంద్ర రామ్మోహన్ రావు, ఎఎంసి వైస్ ఛైర్మన్ తిరుపతి, అనుమాల మంజుల, గుండాటి సందీప్ రెడ్డి, జూపాక ప్రవీణ్, పోలోజు శ్రీనివాస్, ఎండీ అభి, మాజీ సర్పంచ్ జగదీశ్వర్ రెడ్డి, లింగారెడ్డి, మాజీ ఎంపిటిసి రంగు తిరుపతి, గొల్లపెల్లి మల్లేశం, రాజిరెడ్డి,



కూస లక్ష్మణ్, భూసరపు భూమయ్య, బోడకుంటి రాజయ్య, సాయి, సంతోష్, కస్తూరి హరి, సత్యం గౌడ్, సురేష్, మహిపాల్ రెడ్డి, లక్ష్మణ్, గంగాధర్, కొమురయ్య, ప్రవీణ్, హరీష్, బీసగోని మల్లేశం, మేడి మల్లేశం, రవి, కాంగ్రెస్ నాయకులు, మండల స్థాయి, గ్రామ స్థాయి అధికారులు, కార్యకర్తలు, పలు గ్రామాల ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# మెలియాపుట్టి మండలము చాపర గ్రామములో ప్రజా అబివృద్ధి పనులు ప్రారంభం జరిగింది..

- పేద మధ్య తరగతి వర్గాలకు విద్య కోసం నిత్యము కృషి చేస్తున్నా కూటమి సర్కారు
- కోట్ల రూపాయల అభివృద్ధి పనులు పూర్తి చేసి ప్రారంభం చేశారు..
- హాజరైన కేంద్ర మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు, స్టేట్ మంత్రి కింజరాపు అచ్చం నాయుడు
- అలాగే స్తానిక ఎమ్మెల్యే మామిడి గోవింద రావులు

**పలాస ప్రజావాణి ప్రతినిధి :**శ్రీకాకుళం జిల్లా పాతపట్నం నియోజక వర్గం లోని మెలియాపుట్టి మండలంలోని చాపర గ్రామంలోని విద్యాభివృద్ధి కోసం ప్రత్యేక శ్రద్ధ తీసుకొంది.. ఇందుకోసం కోట్లాది రూపాయలు వరకు అభివృద్ధి పనులకు ప్రారంభోత్సవం చేశారు.. ఈ కార్యక్రమంలో కేంద్ర మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు అలాగే రాష్ట్ర మంత్రి కింజరాపు అచ్చం నాయుడు అలాగే పాతపట్నం ఎమ్మెల్యే మామిడి గోవింద రావులు పాల్గొన్నారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అభివృద్ధికి నోచుకోనీ గ్రామాల్లో విద్యాభివృద్ధి జరగాలని, అందుకు తగినట్లు గా అభివృద్ధి కార్యక్రమాలు జరుగుతున్నాయని వారు పేర్కొన్నారు.. ఈ సందర్భంగా చాపరాలోని జిల్లా పరిషత స్కూల్లో కేజీబీవీ టైప్ బిఐవి హాస్టల్ భవనం మరియు లైబ్రరీ గదులు ఘనంగా ప్రారంభించిన కేంద్ర రాష్ట్ర మంత్రివర్యులు మరియు ఎమ్మెల్యే ఎంజీఆర్ గారు చాపరా జడ్పి.హెచ్ స్కూల్లో రూ. 192.21 లక్షల నిధులు వ్యయంతో హాస్టల్, రూ.23.10 లక్షల వ్యయంతో లైబ్రరీ పూర్తయిన భవనాల ఘనంగా ప్రారంభోత్సవం పాతపట్నం నియోజకవర్గం మెలియపుట్టి మండలం చాపరా గ్రామంలోని జిల్లా పరిషత్ హైస్కూల్ లో నిర్మించిన కే జి బై విటైప్ ఐవీ హాస్టల్ భవనం రూ.192.21 లక్షల వ్యయంతో, అలాగే లైబ్రరీ గది రూ.23.10 లక్షల నిధులతో పూర్తి కాగా,ఈ రెండు భవనాల ప్రారంభోత్సవ కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది.ఈ కార్యక్రమానికి కేంద్ర పౌర విమానాయన








శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు , రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెం నాయుడు ,మరియు పాతపట్నం నియోజకవర్గ శాసనసభ్యులు మామిడి గోవిందరావు ముఖ్య అతిథులుగా హాజరై భవనాలను ప్రారంభించారు.ఈ సందర్భంగా మంత్రివర్యులు మాట్లాడుతూ,"గ్రామీణ విద్యా సదుపాయాల అభివృద్ధి ప్రభుత్వ ప్రాధాన్యతలో ఒక ముఖ్య అంశం.చాపరా జడ్పిహెచ్ స్కూల్లో నూతన హాస్టల్, లైబ్రరీ విద్యార్థుల అభ్యాసానికి మరింత అనుకూల వాతావరణాన్ని అందిస్తాయి." అని పేర్కొన్నారు.శాసనసభ్యులు మామిడి గోవిందరావు మాట్లాడుతూ,"నియోజకవర్గంలోని ప్రతి పాఠశాల విద్యార్థులకు ఉత్తమ వసతులు, పుస్తక వనరులు అందించే దిశగా కృషి చేస్తున్నాము." అని తెలిపారు.ఈ కార్యక్రమంలో అధికారులు, పాఠశాల సిబ్బంది, స్థానిక ప్రజాప్రతినిధులు, మరియు ఎన్డీఏ





కూటమి నాయకులు పాల్గొన్నారు.

# వాలంటీర్స్ కు మార్గదదని బుక్ లెర్నర్స్ కు అస్టర వికాసం బుక్ పంపిణీ

- అరుణోదయ మండల సమాఖ అద్వర్య నూ ఇండియా లేట్రసి పొగ్రాలి ఉల్సా అమ్మకు అక్షార మాల అన్నీ కార్యక్రమం
- మండల విదా అధికాం ఇ. హేమలత మార్కెట్ డైరెక్టర్ తాళ్ళ పల్లి, శ్రీనివాస్
- ఏపీ ఎం బొల్లారపు కొమురయ్య

**జమ్మికుంట నవంబర్ 3 (ప్రజావాణి):**జమ్మికుంట మండలంలోని అరుణోదయ మండల సమాఖ అద్వర్య నూ ఇండియా లేట్రసి పొగ్రాలి ఉల్సా మాజీ గో అమ్మకు అక్షార మాల అన్నీ కార్యక్రమం జమ్మికుంట మండలం లోని అన్ని గ్రామాలలో ఈరోజు ప్రారంబించుకోవడం జరిగింది ఇట్ట పొగ్రాంలో భాగంగా కోరపల్లి గ్రామములో మండల విదా అధికాం ఇ. హేమలత మార్కెట్ డైరెక్టర్ తాళ్ళ పల్లి, శ్రీనివాస్ గౌడ్ ఏ పి ఎం బల్లారపు కొమురయ్య గ్రామములోని సంఘాల సభులు యోధ దమ్ సిసివెలుదలగు వారు అజరై విద్రా పుమ్మత గురించి తరగతుల నిరాహా వివిధ రాంధ్రాలపై చర్చించడం జరిగింది చదువు అందరు నిద్రావత కావాలని తెలియు డిమాం జరిగింది. ఇట్టి కారి శ్రామర డబ్లు ఓ ఎన్ పాపిన్నా మహిళ సంఘా సభులు మహిళల విద్దాష్టై పట్ల కలెక్టర్ తీసుకుం న్నా తద్దపై మగీత సంఘా సచ్తులందురు సంతోగం వస్తపరిచారు





# ఓం శ్రీ స్వామియే శరణమయ్యప్ప







**మధిర మన ప్రజా వాణి అక్టోబర్ 3 :**ది:03-11-2025శ్రీ స్వామి అయ్యప్ప అన్నదాన సేవ సమితి ఆద్వర్యంలో 16వ రోజు జరిగిన అన్నదాన కార్యక్రమానికి దాత లిశ్రీ శ్రీపాద రామ్మూర్తి లి, వారి కుటుంబానికి స్వామివారి ఆశీసులు ఉండాలని కోరుకుంటున్నము. ఈ రోజు జరిగిన అన్నదాన కార్యక్రమానికి మధిర టౌన్ సి.ఐ లిశ్రీ దోమల రమేష్ లి పాల్గొన్నారు. ఈ మండల దీక్ష కాలంలో జరిగే ఈ అన్నదాన కార్యక్రమానికి అనగా 42 రోజుల బియ్యాన్ని సమర్పించిన దాత శ్రీ కర్నాటి వెంకటేశ్వరరావు(రియల్ ఎస్టేట్ వ్యాపారస్తుడు, కృష్ణాపురం గ్రామము మరియు వారి కుటుంబ సభ్యులు. ఈ మండల దీక్ష కాలంలో జరిగే ఈ అన్నదాన కార్యక్రమానికి మాలాధారులు అందరు పాల్గొని స్వామి వారి కృపకు పాత్రులు కాగలరు. స్థలం:- శ్రీ సాయి పసురా ఫంక్షన్ హాల్(శ్రీ షిరిడీ సాయిబాబా దేవాలయం)- మధిర.

# బీసీ ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్ గా అంగర రంగనాదల

**ప్రజావాణి ప్రతినిధి నవంబర్ 3:**సోమవారం కానూరు బీసీ కార్పొరేషన్ కార్యాలయంలో బీసీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ రెడ్డి ఆనంతకుమారి, అధ్యక్షతన డైరెక్టర్ గా అంగర రంగనాద్ ల ప్రమాణ స్వీకార కార్యక్రమానికి రాష్ట్ర గౌడ వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ శౌంఠి శివరామ ప్రసాద్ గౌడ్, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి కొత్త నాగేంద్ర కుమార్ (నాగబాబు), మురారి నాగ తదితరులు హాజరై



వారికి శుభాకాంక్షలు తెలియజేశారు.తెలుగుదేశం పార్టీలో పార్టీకి కష్టపడి పనిచేసిన వారికి న్యాయం జరుగుతుంది అన్నదానికి ఉదాహరణగా మీరు ఉన్నారని, చంద్రబాబు బీసీ పక్షపాతి అని, బీసీలు చంద్రబాబు, తెలుగుదేశం పార్టీకి ఎల్లప్పుడు అండగా ఉంటారని తెలిపారు.మీకు లభించిన పదవుల ద్వారా పార్టీలో కష్టపడి పని చేసిన బీసీ కార్యకర్తలకు వారు ఆర్థికంగా ఎదగడా నికి, కుల కార్పోరేషన్ ద్వారా ప్రోత్సాహకాలు కల్పించి వారిని ఆదుకోవాలని సూచించారు.

# పాఠశాల విద్యార్థులకు క్రీడా దుస్తుల పంపిణీ








**ఎండపల్లి , నవంబర్ 03(మన ప్రజావాణి):**జగిత్యాల జిల్లా ఎండపల్లి మండలం కొండాపూర్ గ్రామం లోని స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యను అభ్యసిస్తున్న 65 మంది విద్యార్థులకు పిసిసి మెంబర్, వెల్గటూర్ - ఎండపల్లి మండ లాల కాంగ్రెస్పార్టీ అధ్యక్షులు తాటిపర్తి శైలేందర్ రెడ్డి, జగిత్యాల ప్రముఖ వైద్యులు, రాష్ట్ర ఐఎంఏ వైస్ ప్రెసిడెంట్ డాక్టర్ గురువారెడ్డి, మాజీ సింగిల్ విండో చైర్మన్ రాజిరెడ్డి ల సహకారంతో పిల్లలకి క్రీడా దుస్తులు పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా పంపిణీ చేసిన నాయకులకి, ఉపాధ్యాయులు బృందం, గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేస్తూ ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

# షార్ట్ సర్క్యూట్ తో ఇల్లు దగ్ధం.

- పూర్తిగా కాలిపోయిన ఇల్లు, విలువైన పత్రాలు.
- కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని గ్రామస్థుల వేడుకోలు.







**ముస్తాబాద్ //మన ప్రజావాణి :**మండలం లో ఓ ఇల్లు షార్ట్ సర్క్యూట్ తో దగ్ధమైన ఘటన ముస్తాబాద్ లో జరిగింది.స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం ముస్తాబాద్ మండలం మద్దికుంట గ్రామానికి చెందిన దొనకుల భూదయ్య,ఇంట్లో ఆకస్మాత్తుగా మంటలు చెలరేగి ఇల్లు దగ్ధమైంది. కుటుంబ సభ్యులు ధాన్యన్ని అరబెట్టడానికి బైటకు వెళ్లారు.అంతలోనే షార్ట్ సర్క్యూట్తో ఇంట్లో నిప్పు అంటుకుంది. బీరువాలో సామాన్లు,వస్తువులు, నిత్యవసర వస్తువులు, దుస్తులు,భూమి కాగితాలు ,సర్టిఫికెట్స్ పూర్తిగా దగ్ధమయ్యాయి.స్థానికులు గమనించి నీటితో మంటలను చల్లారించారు. ఇల్లు పూర్తిగా దగ్ధం కావడంతో కుటుంబ సభ్యులు కంటతడి పెట్టి కట్టు బట్టలతోనే బయటే ఉన్నారు.బాధిత కుటుంబాన్ని ప్రభుత్వం ఎలాగైనా ఆదుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

మంగళవారం, నవంబర్ 04, 2025
మన ప్రజావాణి
సమగ్ర తెలుగు దిన పత్రిక



## యన్నం వెంకట్రావు మృతదేహానికి నివాళులర్పించిన జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు డా. కోట. రాంబాబు..



**మధిర : మన ప్రజావాణి అక్టోబర్ 3:** మధిర మున్సిపాలిటీ పరిధిలో జిలుగుమాడు గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు యన్నం కోటేశ్వరరావు తండ్రి స్వాతంత్ర సమరయోధులు యన్నం వెంకట్రావు అనారోగ్యంతో అకాల మరణం పొందగా వారి మృతదేహానికి జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు డా.కోట రాంబాబు నివాళు లు అర్పించారు. వారి మృతికి గల వివరాలు అడిగి తెలుసుకొని వారి మృతి పట్ల తీవ్ర సంతాపం వ్యక్తం చేస్తూ కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.. రాంబాబు వెంట పి ఏ సీ యస్ చైర్మన్ కటికల సీతారామి రెడ్డి, ఎర్రగుంట రమేష్, షేక్ సలీం తదితరులు పాల్గొన్నారుద

## ఖని ప్రభుత్వ హాస్పిటల్ కాంట్రాక్టు కార్మికుల శ్రమ దోపిడీ

- ప్రభుత్వ హాస్పిటల్ లో పని చేస్తున్న కాంట్రాక్ట్ కార్మికులకు జీవో ప్రకారం వేతనాలు చెల్లించాలని సూపరిండెంట్ కు టిఆర్ఎస్ డి పార్టీ వినతి



**ప్రజావాణి రామగుండం నవంబర్ 04** గోదావరిఖని ప్రభుత్వ ఆసుపత్రిలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ కార్మికులకు ప్రభుత్వ జీవో ప్రకారం కనీస వేతనాలు చెల్లించాలని తెలంగాణ రక్షణ సమితి డెమొక్రటిక్ పార్టీ ఆధ్వర్యం లో ఆసుపత్రి సూపరిండెంట్ దయాళ్ సింగ్ గారిని కలిసి వినతి పత్రం అందించడం జరిగింది.ఏరియా ఆసుపత్రి లో పని చేస్తున్న కాంట్రాక్ట్ కార్మికులకు కాంట్రాక్టర్ శ్రమ దోపిడీకి గురిచేస్తూ..ఇబ్బందులకు గురి చేయడం ను టిఆర్ఎస్ డి పార్టీ తీవ్రంగా ఖండిస్తున్నాం కాంట్రాక్టర్ తన పద్ధతులను మార్చుకోవాలని హెచ్చరిస్తున్నాం..కార్మికులను ఇబ్బందులకు గురిచేస్తున్న కాంట్రాక్టర్ యొక్క కాంట్రాక్ట్ ను రద్దు చేయాలని డిమాండ్ చేశారు.అలాగే..ఈ అవుట్ సోర్సింగ్ కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలు. జీవో ఎమ్మెస్ నంబర్31, హెచ్ హెమ్ మరియు,ఎఫ్ డబ్లు సి 2 డిపార్ట్ మెంట్, ప్రకారం 15600 రూపాయలు,చెల్లించ కుండా కేవలం 11 వేల రూపాయలు మాత్రమే చెల్లిస్తున్నారు.
బేసిక్ వేతనం కింద 12093/ బ్యాంక్ లో జమ కావాలి ఈ ఎస్ ఐ, పీ,ఎఫ్ కింద 3507 రూపాయలు లెక్క చూపాలి.కానీ కాంట్రాక్టర్ ఇవి ఏమి చూపకుండా.8 గంటల కి విరుద్ధంగా 12 గంటల వరకు పని చేయిస్తూ శ్రమ దోపిడీకి గురి చేస్తున్నారు.ఒక వ్యక్తి తోనే నెలరోజులు పని చేయిస్తున్నాడు.వాస్తవానికి వారనికి ఒకసారి పని మార్చాలి ఇవి ఏమి పాటించకుండా కాంట్రాక్టర్ ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నాడు.కావున కాంట్రాక్టర్ పై చర్యలు తీసుకొని కార్మికులకు న్యాయం చేయాలని కోరారు.

## వంతెన నిర్మాణం చేపట్టాలని డిఇ కి వినతిపత్రం అందజేసిన రెమిడాల రాజు





**చిలుకూరు నవంబర్3(మన ప్రజావాణి):** చిలుకూరు బేతవోలు రహదారిపై వీర్లదేవుని చెరువు,నక్కలగుట్ట వద్ద వంతెన నిర్మాణం చేపట్టాలని,మొన్న వచ్చిన తుఫాన్ కి సబ్బువారిగూడెం దగ్గర లో కాల్వా బ్రిడ్జి వరద వలన చాలావరకు దెబ్బతిన్నది దాని తక్షణమే మరమ్మతులు చేయాలని దాని స్థానంలో కొత్త బ్రిడ్జి నిర్మాణం చేయగలరని అలాగే ఎన్ఎస్పి కెనాల్ పైన ఉన్న పాత బ్రిడ్జి ఇరుకుగా ఉన్నది కొత్తదాన్ని మంజూరు చేయగలరని,జెర్రీ పోతుల గూడెం హైస్కూల్ వరకు తారు రోడ్డు నిర్మించాలని వినతి చేయడం జరిగింది మిగిలిన రోడ్డును కూడా నాణ్యతగా హై స్కూల్ నుంచి ఆర్చి వరకు,సైడు కాలువలు నిర్మాణం చేయాలని ఇప్పుడు వేసిన రోడ్డుకి ప్రక్కన గల మట్టి కొట్టుకపోవటం జరిగింది రాయికట్టతో నిర్మాణం చేయాలని రోడ్లు,భవనాల డిఇ పవన్ కుమార్ కు వ్యవసాయ కూలీల సంఘం జిల్లా అధ్యక్షులు డెమిడాల రాజు,కోటయ్య,వినతి పత్రం ఇవ్వడం జరిగింది.

## నవంబర్ 15న ప్రత్యేక లోక్ అదాలత్ నిర్వహణ

- జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ రాజగోపాల్
- కేసులు రాజీ చేసుకోవాలనుకుంటే న్యాయ సేవాధికార సంస్థను సంప్రదించాలి
- ప్రత్యేక లోక్ అదాలత్ నిర్వహణపై సమావేశంలో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్



**ఖమ్మం బ్యూరో ప్రతినిధి మన ప్రజావాణి :** నవంబర్ 15న ప్రత్యేక లోక్ అదాలత్ నిర్వహించనున్నట్లు, రాజీ చేసుకోవాలను కునే వారు దీనిని సద్వినియోగం చేసుకొని కోర్టు కేసుల నుంచి ఉపశమనం పొందాలని జిల్లా జడ్జి, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ జి. రాజ గోపాల్ అన్నారు.ఖమ్మం జిల్లా కోర్టులోని న్యాయ సేవ సదన్ లో ప్రత్యేక లోక్ అదాలత్ నిర్వహణపై జిల్లా ప్రధాన న్యాయమూర్తి, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ సోమవారం పోలీసు, బ్యాంకర్లు, చిట్ ఫండ్ ప్రతినిధులు, అధికారులతో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ జి. రాజ గోపాల్ మాట్లాడుతూ లీగల్ సర్వీస్ అథారిటీ తరపున ప్రతి మూడు నెలలకు ఒకసారి జాతీయ లోక్ అదాలత్ నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. రాజీ చేసుకోవాలనుకునే క్రిమినల్, ఇతర కేసులకు లోక్ అదాలత్ ఒక వేదికగా నిలుస్తుందని అన్నారు.యాక్సిడెంట్, భార్యాభర్తల వివాదాలు, చెక్ బౌన్స్ వంటి వివిధ కేసులను లోక్ అదాలత్ లో రాజీ చేసుకోవచ్చని అన్నారు. ప్రమాద కేసులు లోక్ అదాలత్ లో రాజీ చేసుకుంటే ఒకేసారి పరిహారం అందించడం జరుగు తుందని ఆయన తెలిపారు. లోక్ అదాలత్ లో పరిష్కారం చేసుకున్న కేసుల్లో మళ్ళీ ఉన్నత కోర్టులకు అప్పీల్ చేసుకునే అవకాశం ఉండదని అన్నారు.లోక్ అదాలత్ పట్ల గ్రామీణ ప్రజలకు విస్తృతంగా ప్రచారం కల్పించేందుకు చర్యలు తీసుకోవాలని అన్నారు. నవంబర్ 15న జిల్లాలోని అన్ని కోర్టులలో ప్రత్యేక లోక్ అదాలత్ నిర్వహించడం జరుగుతుందని, ప్రజలు దీనిని వినియోగించుకుని కేసులు రాజీ చేసుకోవాలని ఆయన కోరారు.ఈ సమావేశంలో మొదటి అదనపు జిల్లా జడ్జి ఉమ, న్యాయమూర్తులు, జిల్లా బార్ అసోసియేషన్ అధ్యక్షులు టి. వెంకటేశ్వర రావు, నామినేటెడ్ సభ్యులు న్యాయవాదులు శ్రీనివాసరావు, సంధ్యారాణి, పోలీస్, ఎక్సైజ్, బ్యాంక్ అధికారులు, న్యాయవాదులు, చిట్ ఫండ్, ఇన్సూరెన్స్ కంపెనీల ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ ఉద్యమకారుడు ప్రజా నాయకుడు గీకురు రవీందర్...

- కంది తిరుపతిరెడ్డి మార్కెట్ కమిటీ చైర్మన్





**మన ప్రజావాణి ప్రతినిధి (చిగురుమామిడి):** చిగురుమామిడి మండల కేంద్రంలో బీసీ సంక్షేమ సంఘం రాష్ట ఉపాధ్యక్షులు, మాజీ జెడ్పిటిసి గీకురు రవీందర్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. బీసీ సంక్షేమ సంఘం మరియు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఈ వేడుకలలో చిగురుమామిడి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మార్కెట్ కమిటీ చైర్మన్ కంది తిరుపతిరెడ్డి పాల్గొని బర్త్ డే కేకును కట్ చేసి స్వీట్లు పంచిపెట్టారు. ఈ సందర్భంగా కంది తిరుపతి రెడ్డి మాట్లాడుతూ గీకురు రవీందర్ పోలీసు ఉద్యోగానికి రాజీనామా చేసి తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్న ఉద్యమకారుడని, రెండుసార్లు సర్పంచ్ గా జడ్పిటిసి సభ్యునిగా ప్రజల మన్నన పొందిన ప్రజా నాయకుడని కొనియాడారు. బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం పాటుపడే బలహీన వర్గాల నాయకుడని ప్రశంసించారు. ఆయన ఆయురారోగ్యాలతో ఉండి ఇంకను ప్రజలకు సేవ చేసే అవకాశం కల్పించాలని ఆశించారు. జన్మదిన వేడుకలలో పాల్గొన్న పలువురు గీకురు రవీందర్ జనం మెచ్చిన నాయకుడని కొనియాడారు. ఈ జన్మ దిన వేడుకలలో డిసిసి ప్రధాన కార్యదర్శి చిటుమల్ల రవీందర్, డిసిసి అధికార ప్రతినిధి ఐ రెడ్డి సత్యనారాయణ రెడ్డి, సింగిల్ విండో డైరెక్టర్ తాళ్లపల్లి తిరుపతి గౌడ్, బీసీ సంఘం మండల వర్కింగ్ ప్రెసిడెంట్ బుర్ర శ్రీనివాస్, చెల్పూరి విష్ణుమాచారి, బెజ్జంకి అంజయ్య, సిరవేణి సంపత్, పిట్టల రజనీకాంత్, నిలుగొండ దశరథం, చొప్పదండి సాయికుమార్, బీసీ సంఘం నాయకులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## పాఠశాల్లో మౌళిక వసతుల కల్పన పనులు పూర్తి చేయాలి

- స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ శ్రీజ
- పాఠశాల ప్రాంగణాన్ని పూర్తి స్థాయిలో శుభ్రంగా ఉంచాలి
- విద్యాశాఖపై కాంప్లెక్స్ హెడ్ మాస్టర్లు, మున్సిపల్ కమీషనర్ లతో సమీక్షించిన అదనపు కలెక్టర్





**ఖమ్మం బ్యూరో ప్రతినిధి మన ప్రజావాణి :** పాఠశాలల్లో మౌళిక వసతుల కల్పన పనులు పూర్తి చేయాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ సంబంధిత అధికారులను ఆదేశించారు.కలెక్టరేట్ సమావేశ మందిరంలో సోమవారం విద్యా శాఖపై స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ కాంప్లెక్స్ హెడ్ మాస్టర్ లతో, మున్సిపల్ కమీషనర్ లతో, విద్యా శాఖ అధికారులతో సమీక్షించారు.ఈ సందర్భంగా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ మాట్లాడుతూ జిల్లాలో ప్రత్యేక పారిశుద్య డ్రైవ్ చేపట్టామని, ఇందులో భాగంగా పాఠశాల ప్రాంగణాన్ని కూడా శుభ్రం చేసుకోవాలని అన్నారు.పీఎం శ్రీ స్కూల్స్ మంజూరైన నిధుల తో ప్రణాళిక ప్రకారం అభివృద్ధి పనులను వేగంగా పూర్తి చేయాలని అన్నారు.ప్రభుత్వ పాఠశాలల్లో విద్యుత్ సరఫరా, టాయిలెట్స్, త్రాగునీటి సరఫరా వంటి మౌళిక వసతుల కల్పన పనులు యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని అదనపు కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో సిఎంఓ ప్రవీణ్, మున్సిపల్ కమీషనర్లు, కాంప్లెక్స్ హెడ్ మాస్టర్ లు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## అప్పుల బాధ భరించలేక పురుగుల మందు తాగి ఇమ్మడి సదానందం ఆత్మహత్య యత్నం





**జమ్మికుంట నవంబరు 3 (ప్రజావాణి) :** కరీంనగర్ జిల్లాహుజురాబాద్.మండలం కందుగుల గ్రామానికి చెందిన ఇమ్మడి సదానందం అనే రైతు అప్పుల బాధ భరించలేక పురుగుల మందు తాగి సోమవారం ఆత్మహత్య యత్నం చేశాడు. వెంటనే గమనించిన స్థానికులు 108 వాహనంలో హుజురాబాద్ ఏరియా ఆసుపత్రికి తరలించి ప్రథమ చికిత్స అనంతరం మెరుగైన వైద్యం కోసం వరంగల్ ఎంజీఎం హాస్పిటల్ కు తరలించారు. బాధితునికి 20 గుంటల పొలం ఉండగా అప్పు సప్పు చేసి ఇటీవల ఇల్లు పనులు మొదలు పెట్టుకోగా సగములోనే డబ్బులు లేక ఆగిపోయింది. దీనికి తోడు పొలానికి సైతం అప్పు చేయడంతో అప్పులు మరింతగా పెరిగిపోయాయి. తీసుకున్న డబ్బులు ఇవ్వాలని పలువురు అడగడంతో కలత చెందిన సదానందం పొలానికి వాడే పురుగుల మందు తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడు. అయితే అప్పుల బాధ తట్టుకోలేక ఆత్మహత్య యత్నం చేసుకున్నాడని భార్య రాధ, బంధువులు తెలిపారు.

## రెవిన్యూ భూములలో పోడు పట్టాలు సాధ్యమా?

- రెవిన్యూ భూములలో పోడు పట్టాలు ఇస్తున్నా ఫారెస్ట్ అధికారులు
- చోద్యం చూస్తున్న రెవెన్యూ అధికారులు
- దళారుల చేతిలో రెవెన్యూ, ఫారెస్ట్ అధికారులు
- ఏ శాఖకు ఎంతెంత ముడుపులు
- అయోమయంలో అవస్తలు పడుతున్న ఉమ్మడి రేగళ్ళ రైతులు



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:** లక్ష్మీదేవిపల్లి మండలంలోని ఉమ్మడి రేగళ్ళ గ్రామ పంచాయతీ పరిధిలో సుమారు 70, 80 సంవత్సరాలు తాత ముత్తాతల కాలం నుండి గిరిజనులు, గిరిజనేతరుల రైతులు వ్యవసాయం చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారు. రెవెన్యూ భూములు 14, 123 సర్వే నెంబర్ లలో 1700 ఎకరాలలో పట్టేదారుని నుంచి క్రయ విక్రయాలు చేసి 80 సంవత్సరాల నుండి గిరిజన రైతులు, గిరిజనేతరుల రైతులు వ్యవసాయం చేసుకుంటున్నారు. ఉమ్మడి రేగళ్ళ గ్రామంలో రెవెన్యూ భూములు, ఫారెస్ట్ భూములపై గిరిజన, గిరిజనేతరుల రైతులు ఆధారపడి వ్యవసాయం చేసుకుంటున్నారు. అటవీ శాఖ హక్కుల చట్టం ప్రకారం 2009వ సంవత్సరంలో గిరిజన రైతులకు పోడు భూముల (ఆర్ఓఎఫ్ఆర్) పోడు పట్టాలు ఇచ్చారు. తర్వాత 2018 సంవత్సరాంలోపు గిరిజన రైతులకు పోడు పట్టాలు ఇవ్వడం జరిగింది. 2020 సంవత్సరంలో రెవెన్యూ చట్టం ప్రకారం ధోరణిలో సాధాబైనమా (క్రయ విక్రయం) ద్వారా సాధాబైనమా పట్టాల కొరకు మీ సేవల ద్వారా రిజిస్ట్రేషన్ లు చేసుకున్నారు. గత ప్రభుత్వం సాధాబైనమా పట్టాలు ఆపేశారు. 2021వ సంవత్సరంలో అటవీశాఖ హక్కుల చట్టం ప్రకారం గిరిజనులు, గిరిజనేతరులకు పోడు పట్టాలు ఇవ్వాలని పోడు పట్టాల సర్వేలు చేశారు. 2022 సంవత్సరంలో సుమారు 1100 మంది రైతులకు గాను 358 మంది గిరిజనలకే పోడు పట్టాలు మంజూరి చేశారు.

రెవెన్యూ భూమినా? ఫారెస్ట్ భూమినా?

రేగళ్ళ, పెద్దా తండా, బావోజీ తండా, హరియ తండా, దూదియ తండా, సూర్య తండా, మూన్య తండా పరిధిలో ఉన్న 14 సర్వే నెంబర్ లో 801 ఎకరాలు, 123 సర్వే నెంబర్ లో 875 ఎకరాలు రెవెన్యూ భూములు ఉన్నాయి. 122 సర్వే నెంబర్ లో ఫారెస్ట్ భూమి 5737.01 ఎకరాలు భూమి ఉన్నది. ఈ ఫారెస్ట్ భూములు 14, 123 సర్వే నెంబర్ లకు దగ్గరలో ఉన్నది. గెజిట్ ప్రకారం ఫారెస్ట్ అధికారులు ఫారెస్ట్ భూములకు బౌండరీల ప్రకారం ఫిల్లర్లు ఉన్నాయి. ఫారెస్ట్ భూములలో సుమారు 750 మందికి పోడు పట్టాలు మంజూరి చేశారు. ఇంకా కొంత మందికి పోడు పట్టాలు మంజూరి చెయ్యాల్సి ఉన్నది అవి ఎస్.డి.ఎల్.సి పరిధిలో ఉన్నాయి. కానీ మే 2023 వ సంవత్సరంలో రెవెన్యూ, ఫారెస్ట్ భూములకు జాయింట్ సర్వే నిర్వహించారు. జాయింట్ సర్వేలో 14 సర్వే నెంబర్ అనుకోని సుమారు 400 ఎకరాలు, 123 సర్వే నెంబర్ కు అనుకోని 400 ఎకరాలు అధిక విస్తీర్ణం ఉన్నాయని తేలింది. ఈ అధిక భూమి విస్తీర్ణం పూర్తిగా రెవెన్యూ పరిధిలోని ఉన్నది. ఇట్టి భూమి పూర్తిగా రైతుల సాగులో ఉన్నాయి. రెవిన్యూ పరిధిలో ఉన్న ఈ భూములకు రెవెన్యూ పట్టాలు ఇవ్వకుండా, పోడు పట్టాలు ఇవ్వడానికి రెవెన్యూ, ఫారెస్ట్ అధికారులు మొగ్గుచూపుతున్నారు.

సాధ్యమా?.. అసాధ్యమా?...

రెవెన్యూ భూములలో ఫారెస్ట్ అధికారులు పోడు పట్టాలు ఇవ్వడానికి సాధ్యపడుతుందా? ఏ జిఓ ప్రకారం రెవెన్యూ భూములలో పోడు పట్టాలు ఇస్తారు. అది ఎలా సాధ్యం దిని వల్ల రైతులకు జరిగే నష్టానికి బాధ్యులు ఎవరు. మధ్య దళారుల వ్యవస్థ ద్వారా రెవెన్యూ అధికారులు, ఫారెస్ట్ అధికారులు కుమ్మకు కాసులకు కక్కుర్తిపడి ఉన్నతాధికారులు రైతులకు న్యాయం చెయ్యాల్సిన అధికారులే అన్యాయం చేస్తున్నారని రైతులు తీవ్రంగా ఆవేదనలకు గురైతున్నారు.

సమస్యకు పరిష్కారం ఏలా?

ఫారెస్ట్ అధికారులు గత 80 సంవత్సరాల క్రితమే తమ సరిహద్దు ఫిల్లర్లు నిర్మించుకున్నారు. రెవెన్యూ, ఫారెస్ట్ సరిహద్దుల మధ్యలో పూర్తిగా రెవెన్యూ పరిధిలో ఉన్న ఈ భూములకు రెవెన్యూ అధికారులు సర్వే నిర్వహించి సాగులో ఉన్న రైతులకు రెవెన్యూ పట్టాలు మంజూరి చేస్తే వారికి న్యాయం జరుగుతుంది.

## ఓం శివ సాయి మోటార్స్ ప్రారంభించిన - ఇర్గి రామన్న




**నల్గొండ జిల్లా ప్రతినిధి, నవంబర్ 3 (మన ప్రజావాణి):** నల్గొండ జిల్లా చండూరు పరిధిలోని అంగడిపేట గ్రామానికి చెందిన ఇర్గి రామన్న చండూరు పట్టణంలో హైదరాబాద్ రోడ్డుకి సోమవారం ఉదయం 11 గంటలకు ఓం శివసాయి మోటార్స్ షాపు ని ఇర్గి రామన్న చేతుల మీదుగా ప్రారంభించడం జరిగింది. ఈ షాపు ప్రత్యేకత సెకండ్ హ్యాండ్ వెహికల్ సేల్స్ సెంటర్ అన్ని రకాల టూ వీలర్ బైక్స్ అమ్మబడును, కొనబడును. ఈ కార్యక్రమంలో ఇరిగి శ్రీను, ఇరిగి కుమార్, షేక్ బషీర్, ఇరిగి వెంకటేష్, ఇరిగి గోపి, తదితరులు పాల్గొన్నారు.

## కిష్టంపేటకు బస్సు పునరుద్ధరించాలని వినతి



**రాయికల్: నవంబర్ 03(ప్రజావాణి) :** జగిత్యాల జిల్లా రాయికల్ మండల పరిధిలోని కిష్టంపేట గ్రామానికి ఆర్టీసీ బస్సును పునరిద్దరించాలని గ్రామానికి చెందిన మాజీ ఉప సర్పంచ్ సిరిపురం సత్తయ్య, భారతీయ కిసాన్ సంఘ్ జిల్లా నాయకులు తిరుమల శంకర్, బి ఆర్ ఎస్ గ్రామ అధ్యక్షులు చిలక శ్రీనివాస్ సోమవారం రోజున ప్రజా వానిలో కలెక్టర్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జగిత్యాల డిపో బస్సు జగిత్యాల నుండి కండ్లపెల్లి, కిష్టంపేట మీదుగా అల్లీపూర్, మండల కేంద్రం రాయికల్, దావన్ పెల్లి వరకు ఆర్టీసీ నడపడం వలన పలు గ్రామాల ప్రజలకు ఇబ్బంది లేకుండా ఉండేదని, ఏవో సాకులు చూపి ఆర్ టి సి వారు బస్సులు నిలిపేయడం వలన కిష్టంపేట గ్రామ ప్రజలు మండల కేంద్రం రాయికల్ వెళ్లాలన్న, జిల్లా కేంద్రం జగిత్యాల వెళ్లాలన్న 2.5 కిలోమీటర్లు నడిచి అల్లీపూర్ రోడ్డుకి వెళ్లి ప్రయాణం చేయవలసి వస్తుందని, ప్రజలు, స్త్రీలు, స్కూల్ విద్యార్థులు చాలా ఇబ్బందులకు గురవుతున్నారు. ఇప్పటికి ఎన్నిసార్లు ఆర్ టి సి అధికారులకు విన్నవించిన వారు బస్సును నడుపడం లేదని అన్నారు. కావున కలెక్టర్ ప్రత్యేక చొరవ తీసుకొని ఆర్టీసీ బస్సును పునరుద్ధరించాలని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ ఉప సర్పంచ్ సిరిపురం సత్తయ్య, భారతీయ కిసాన్ సంఘ్ జిల్లా నాయకులు తిరుమల శంకర్, బి ఆర్ ఎస్ గ్రామ అధ్యక్షులు చిలక శ్రీనివాస్, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# నిత్య జాతీయ పతాకావిష్కరణ 100 వ రోజు కార్యక్రమం





**సిరిసిల్ల /ప్రజావాణి :**కష్టపడితేనే విజయాన్ని సాధిస్తారని చేనేత కళాకారుడు వెల్ది హరిప్రసాద్ తెలిపారు.రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో సోమవారం "నిత్య జాతీయ పతాకావిష్కరణ 100 వ రోజు కార్యక్రమంలో" భాగంగా సిరిసిల్ల చేనేత కళాకారుడు వెల్ది హరి ప్రసాద్ పతాకావిష్కరణ చేశాడు. అగ్గిపెట్టెలో చీర , సూది బెజ్జం లో దూరే చీర , ప్రముఖుల ముఖ చిత్రాలతో నేసిన వస్త్రాలతో అంతర్జాతీయ ఖ్యాతి గడించిన చేనేత కళాకారుడు వెల్ది హరిప్రసాద్ మాట్లాడుతూ..... జాతీయ పతాకావిష్కరణ అవకాశం మాన్యులకే కాకుండా సామాన్యులకు కూడా అందించేటువంటి నిత్య జాతీయ పతాకావిష్కరణ అభినందనీయమని, ప్రతిరోజు విద్యార్థుల చేత జాతీయ పతాకావిష్కరణ చేయించడం ఒక వినూత్న కార్యక్రమమని ఈ విధంగా ఈ విధమైన కార్యక్రమాన్ని నిర్వహించే రాష్ట్రంలోని ఏకైక కళాశాల ప్రభుత్వ జూనియర్ కళాశాల అని తెలిపారు.ప్రతి విద్యార్థి దేశభక్తి భావాలను పెంచుకోవాలని క్రమశిక్షణతో చదివితే ఎలాంటి ఉన్నత ఉద్యోగాలైన సాధించవచ్చు అని పేర్కొన్నారు. విద్యతోపాటు పుస్తక పఠనం చేయాలని ప్రతి విద్యార్థి సెల్ ఫోన్లకు దూరంగా ఉండి, మీ గురువులు చెప్పే విషయాలను పాటించి. (ఇష్టపడి) కష్టపడి చదివితేనే మీ లక్ష్యాన్ని చేరగలుగుతారని ఉద్యోగ అవకాశాలు కలుగుతాయని వారు తెలిపారు. పట్టుదలతో కష్టపడి ఇష్టంతో ఏ రంగంలో , ఏ కళ లోనైనా పనిచేసిన విజయాన్ని సాధిస్తారని వారు తెలిపారు. కార్యక్రమంలో వారు తయారు చేసిన చేనేత వస్త్రా న్ని విద్యార్థులకు ప్రదర్శించారు.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ కనక శ్రీ విజయ రఘునందన్ . అధ్యాపకులు శ్రీధర్, కేదారేశ్వర్,బి.వెంకటేశం, సామల వివేకానంద్,ఈ కనకయ్య, అరుంధతి, విజయ,రాజయ్య, ఆంజనేయులు, చంద్రమౌళి, సురేష్ , సరోజ, ,చంద్రశేఖర్, రాజశేఖర్, శ్రీనివాస్, సుజిత , మమత, నర్మద, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# నాయి బ్రాహ్మణుల ఆధ్వర్యంలో అయ్యప్ప స్వాములకు అన్నదానం



**చిలుకూరు నవంబర్03(మన ప్రజావాణి):**కార్తీక మాసంలో అయ్యప్ప స్వాములు చేసే పూజలు,అన్నదానాలు పుణ్య కార్యాలని చిలుకూరు మండల నాయి బ్రాహ్మణులు అన్నారు.చిలుకూరు నాయి బ్రాహ్మణుల ఆధ్వర్యంలో అయ్యప్ప స్వాములకు,శివ స్వాములకు, నాయి బ్రాహ్మణుల కుటుంబ సభ్యులకు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అయ్యప్ప మాలదారులు 41 రోజు ఉపవాసాలతో భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించి దీక్షలు చేపడతారని స్వాములకు అన్నదానం ఏర్పాటు చేయటం ఎంతో సంతోషంగా ఉంటుందని అయ్యప్ప స్వామి ఆశీస్సులు అందరిపై ఉండాలని అన్నారు.ఈ కార్యక్రమంలో మండల పరిధిలోని వివిధ గ్రామాల నాయి బ్రాహ్మణులు,వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## మైనింగ్, క్వారీ లీజుకు పర్యావరణ అనుమతికి జిల్లా సర్వే నివేదిక కు

# ప్రజాభిప్రాయం సేకరణ..?

■ గనులు, భూగర్భ శాఖ సహాయ సంచాలకులు రమేష్ ■ మన ప్రజావాణి ప్రత్యేక కథనం.




**ఖమ్మం బ్యూరో ప్రతినిధి మన ప్రజావాణి**

జిల్లాలో మైనింగ్, క్వారీ లీజుల మంజూరుకు పర్యావరణ అనుమతికి అత్యంత ఆవశ్యకమైన జిల్లా సర్వే నివేదిక ను ప్రజాభిప్రాయం కోసం ఖమ్మం జిల్లా వెబ్ సైట్ లో పొందు పర్చినట్లు ఇంచార్జ్ గనులు, భూగర్భ శాఖ సహాయ సంచా లకులు ఏ. రమేష్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు.

కేంద్ర పర్యావరణ, అటవీ మంత్రిత్వ శాఖ, సుప్రీంకోర్టు ల మార్గదర్శకాల మేరకు జిల్లా సర్వే నివేదికను రూపొందించినట్లు సహాయ సంచాలకులు అన్నారు. జిల్లాలో ఉన్న చిన్న తరహా ఖనిజాలకు కొత్తగా క్వారీ లీజుల మంజూరు కావాలన్నా, ప్రస్తు తం నడుస్తున్న క్వారీ లీజుల రెన్యూవల్ కావాలన్నా పర్యావరణ అనుమతి తప్పనిసరి అని తెలిపారు. రాష్ట్ర స్థాయి పర్యావరణ ప్రభావ అధ్యయన సంస్థకు పర్యావరణ అనుమతులు మంజూరుకు ఈ జిల్లా సర్వే నివేదిక ఒక కరదీపిక, రెఫరెన్స్ డాక్యుమెంట్ గా దోహదపడుతుందని అన్నారు.

జిల్లాలోని ఖనిజ వనరులు, క్వారీ లీజులు, భౌగోళిక స్వరూపం, వాతావరణ, శీతోష్ణస్థితి, వర్షాపాతం, వాగులు, వంకలు, అడవులకు సంబంధించి సమస్త సమాచారంతో ఈ నివేదికను ప్రజలకు సమాచారార్థం జిల్లా పోర్టల్ లో ఉంచినట్లు, దీనిపై ఎలాంటి అభిప్రాయాలు వెల్లడించాలనుకున్న 21 రోజుల్లో తెలపాలని, తదుపరి అంతిమ జిల్లా సర్వే నివేదిక రాష్ట్ర స్థాయి పర్యావరణ ప్రభావ అధ్యయన సంస్థ (సియా) కు సమర్పించడం జరుగుతుందని గనుల, భూగర్భ శాఖ సహాయ సంచాలకులు ఆ ప్రకటనలో పేర్కొన్నారు.


రెవెన్యూ రికార్డుల దాగుడుమూతలు వెనుక మతలబు ఏంటో..

ఇంతకీ.. 333వెనుక ఉన్న మర్మం రెవెన్యూ అధికారులకే ఎరుక..? ఏ సమాచారం ఇచ్చారో వివరాలు తీసుకొని ఆఫీసుకి రమ్మంటున్న మండల


గ్రానైట్ వ్యవహారంలో కీలక పరిణామాలు ఎన్నో..?


మన ప్రజావాణి ప్రత్యేక కథనాలకు విశేష స్పందన


చంద్రమ్మ గుట్ట అడ్డాలో.. ఎటు తేల్చని అధికారులు...?


చెరువు మాదారంగ్రానైట్ వ్యవహారంపై మందా కృష్ణ మాదిగ ఆరా..!

కాగా ఖమ్మం జిల్లాలో ఉన్న కొన్ని సంవత్సరాలుగా పన్నులు ఎగవేస్తూ.. కోట్లాది రూపాయల బకాయిలు పేరుకుపోయాయని సామాజిక కార్యకర్తలు కొందరు ఆరోపిస్తున్నారు. కాగా అన్ని అనుమతులు తీసుకొని మైనింగ్ నిబంధనలకు విరుద్ధంగా కొందరు యాజమాన్యాలు అధికారులు కుమ్మక్కై కోట్లాది రూపాయల అవినీతికి పాల్పడినట్లు ఆరోపణలు ఖమ్మం జిల్లా వ్యాప్తంగా ఉన్నాయి. గత ప్రభుత్వ హయాములో రాయల్టీ ఎగ్గొట్టి ఓ రాయల్ దర్జాగా ఖమ్మం జిల్లాలో తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా కొనసాగుతున్న వ్యవహారం ప్రభుత్వ రికార్డులకు అధికారులకు తెలిసినప్పటికీ పట్టించుకోవడం లేదనే ఆరోపణలు. పైగా అవినీతి అక్రమాలకు పాల్పడుతూ కొందరు అధికారులు తప్పుడు నివేదికలు సమర్పిస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి. ఇప్పటికైనా సంబంధిత అధికారులు ప్రజాభిప్రాయ సేకరణ ప్రకారం ప్రభుత్వనిబంధనలకు లోబడి చర్యలు తీసు కోవాలని పలువురు సామాజిక కార్యకర్తలు హక్కుల సంఘాల నేతలు రైతులు కార్మికులు వ్యవసాయ కూలీలు కోరుతున్నారు.

కాగా ఖమ్మం జిల్లా పాలేరు నియోజకవర్గంలోని నే లకొండపల్లి మండల పరిధిలో కొన్ని సంవత్సరాలుగా గతంలో అనుమతులు మంజూరు చేసి ఆ తర్వాత లీజు గలీజు రద్దుచేసిన వ్యవహారంలో సంబంధిత అధికారులకు జిల్లా రాష్ట్ర స్థాయిలో ఫిర్యాదులు అందినప్పటికీ పట్టించుకున్న దాఖలాలు లేవని దళితులు ఆరోపిస్తున్నారు. ఇదే విషయంపై ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ కు ఫిర్యాదులు చేసిన వ్యవహారం ఉమ్మడి ఖమ్మం జిల్లా వ్యాప్తంగా తెలిసిందే. ఇదే వ్యవహారంపై మన ప్రజావాణి ఖమ్మం బ్యూరో ప్రతినిధి వీరభద్రం సంచలన కథలో అందించిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో జరిగిన పరిణామాలపై ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక జాతీయ అధ్యక్షుడు పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ఖమ్మం జిల్లా పర్యటనలో స్పందించి చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించిన వ్యవహారం తెలిసిందే .ఇప్పటికైనా సంబంధిత అధికారులు ఉన్న రెవెన్యూ రికార్డుల ప్రకారం సక్రమంగా లేని లీజులను రద్దుచేసి దళితులకు న్యాయం చేయాల్సిన అవసరం ఎంతైనా ఉన్నదని పలువురు కోరుతున్నారు.

# రాష్ట్రీయ బాల స్వాస్థ్య కార్యక్రమం




**సత్తుపల్లి,నవంబర్ 3, మన ప్రజావాణి ప్రతినిధి:** RBSK (రాష్ట్రీయ బాల స్వాస్థ్య కార్యక్రమం) మొబైల్ హెల్త్ టీమ్, సత్తుపల్లి టీమ్ A, ZPHS తుంబురు (జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, తుంబురు) నందు CPR (Cardiopulmonary Resuscitation), మానసిక ఆరోగ్యం, మరియు అనీమియా ముక్త్ భారత్ (రక్తహీనత రహిత భారతదేశం) పై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించింది." CPR అనేది ప్రాణాలను కాపాడే కీలకమైన నైపుణ్యం మరియు దీనిపై ప్రతి ఒక్కరూ ప్రాథమిక అవగాహన పెంచుకోవడం చాలా అవసరం. RBSK మొబైల్ హెల్త్ టీమ్, డాక్టర్ మహ్మద్ అజర్, కె. నాగరాజు, జి. శివపార్వతి, కె. నరేష్ మరియు పాఠశాల సిబ్బంది ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# పోలీస్ గ్రీవెన్స్ డే లో పలు ఫిర్యాదులను పరిశీలించిన - జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ ఐపీఎస్



**నల్గొండ జిల్లా ప్రతినిధి, నవంబర్ 3 (మన ప్రజావాణి):**

ప్రతి సోమవారం ప్రజల సౌకర్యార్థం నిర్వహించే పోలీస్ గ్రీవెన్స్ డే లో బాగంగా ఈ రోజు జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన దాదాపు 45 మంది అర్జీదారులతో నేరుగా మాట్లాడి తమ సమస్యలను తెలుసుకొని సంబంధిత అధికారులతో ఫోన్ లో మాట్లాడి బాధితులకు సత్వర న్యాయం జరిగే విధంగా పనిచేయాలని ఆదేశించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజలకు పోలీస్ శాఖను మరింత చేరువ చేయడం లక్ష్యంగా ప్రజా సమస్యలను పరిష్కరించే విధంగా కృషి చేస్తున్నామని అన్నారు.బాధితుల సమస్యలు తక్షణ పరిష్కారానికి చర్యలు తీసుకొవాలని, పోలీస్ స్టేషన్ కి వచ్చిన ఫిర్యాదుదారులతో మర్యాదగా మాట్లాడి వినతులు స్వీకరించి సంబంధిత ఫిర్యాదులపై క్షేత్ర స్థాయిలో పరిశీలించి వేగంగా స్పందించి చట్ట పరంగా బాధితులకు న్యాయం జరిగే విధంగా చూడాలని అన్నారు.

# నిజాయితీకి కేరాఫ్ అడ్రస్ సూర్యాపేట పోలీస్

**సూర్యాపేట :** సూర్యాపేట పట్టణంలో ఈరోజు బంగారం షాపు ఓపెనింగ్ సందర్భంగా ప్రజలు ఎక్కువగా వస్తారనే ఉద్దేశ్యంతో స్పెషల్ పార్టీ సిబ్బంది విధులు నిర్వహిస్తుండగా అక్కడకి వచ్చిన ఒక వ్యక్తి నగదు రూ.1,50,000/- పోగొట్టుకోగా అవి అక్కడ విధుల్లో ఉన్న సూర్యాపేట జిల్లా స్పెషల్ పార్టీ అర్మడ్ హెడ్ కానిస్టేబుల్ లింగయ్య కు దొరికినవి.. దొరికిన నగదును సూర్యాపేట పట్టణ పోలీస్ స్టేషన్ సిబ్బంది సాయంతో బాధితునికి అందజేయడం జరిగినది. బాధితుడు మోతే మండలానికి చెందిన వ్యక్తిగా గుర్తించడం జరిగినది. నిజాయితీ చాటుకున్న హెడ్ కానిస్టేబుల్ లింగయ్య ను పోలీసు అధికారులు, పౌరులు అభినందించారు.

# తప్పు ఎవరు చేసినా తప్పే : మున్సిపల్ కమిషనర్ సిహెచ్ హనుమంత్ రెడ్డి

**సూర్యాపేట :** పట్టణంలో గాంధీ విగ్రహం సెంటర్లో సోమవారం సంతోషి మనీ ముఖర జువెలరీ నూతన ప్రారంభోత్సవ కార్యక్రమం జరిగింది, దుకాణ యాజమాని ప్రారంభోత్సవం ఘనంగా నిర్వహించారు, ప్రారంభోత్సవ నిర్వహణ కార్యక్రమంలో కొన్ని విషయాలు మర్చిపోయారు, ఇరుగుపొరుగు దుకాణదారుల మనో భావాలను తుంగలో తొక్కారు, సూర్యాపేట మున్సిపల్

# ఆర్టీసీ బస్సును ఢీకొట్టిన కంకర లారీ - 21 మంది దుర్మరణం - మృతుల వివరాలివే

**రంగారెడ్డి జిల్లా:** రంగారెడ్డి జిల్లా లో ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. తాండూరు డిపోనకు చెందిన ఆర్టీసీ బస్సును కంకర లోడుతో వెళ్తున్న లారీ ఒక్కసారిగా ఢీకొట్టింది. చేవెళ్ల మండలం మీర్జాగూడ సమీపంలో ఈ దారుణ ఘటన చోటుచేసుకుంది. బస్సుపై కంకర లోడు పడటం కారణంగా పలువురు ప్రయాణికులు దానికింద కూరుకుపోయారు. ఈ ప్రమాదంలో 21 మంది ప్రాణాలు కోల్పోగా, పలువురు తీవ్రంగా గాయపడ్డారు.ఆర్టీసీ బస్సును ఢీకొట్టిన కంకర లారీ - 20 మంది మృతి, సీఎం దిగ్భ్రాంతి ప్రమాద ఘటన జరిగిన సమయంలో ప్రయాణికుల ఆర్తనాదాలతో ఆ ప్రాంతమంతా హృదయ విదా రకంగా మారింది. దీనిపై సమాచారం అందుకున్న పోలీసులు హుటాహుటిన ఘటనా స్థలికి చేరుకుని మూడు జేసీబీల సాయ ంతో సహాయక చర్యలను చేపట్టారు. కంకరలో కూరుకుపోయిన ప్రయాణికులను బయటకు తీస్తున్నారు. క్షతగాత్రులను చేవెళ్ల గవర్నమెంట్ హాస్పిటల్?కు తరలించారు.ప్రమాదంలో నుజ్జునుజ్జ యిన బస్సు ప్రమాదం జరిగిన బస్సులో 72 మంది ప్రయాణి కులు! : ఆర్టీసీ బస్సు తాండూరు నుంచి హైదరాబాద్ వైపు వెళ్తుండగా ఈ ఘోర ప్రమాదం జరిగింది. ఆ సమయంలో బస్సులో సుమారు 72 మంది ప్రయాణికులు ఉన్నట్లుగా ప్రాథమిక సమా చారం. వీరిలో ఎక్కువగా విద్యార్థులు, ఉద్యోగులు ఉన్నట్లుగా తెలుస్తోంది. విద్యార్థులు హైదరాబాద్‌లోని పలు కాలేజీల్లో చదువుతున్నట్లుగా సమాచారం. ఆదివారం సెలవు కావడంతో ఇళ్లకు వెళ్లి,



నగరానికి తిరిగి వస్తుండగా ఈ విషాద ఘటన జరిగింది. రోడ్డు ప్రమాదంతో హైదరాబాద్-బీజాపూర్ జాతీయ రహదారిపై భారీగా ట్రాఫిక్ జామ్ అయింది. చేవెళ్ల-వికారాబాద్ రూట్?లో పెద్ద ఎత్తున వాహనాలు నిలిచిపోయాయి.పోలీసులు ఫైర్ సిబ్బంది సహాయక చర్యలు15 మంది ప్రయాణికులను కాపాడిన పోలీసులు : ఘటనా స్థలిలో సహాయక చర్యలు ముమ్మరంగా కొనసాగు తున్నాయి. ఇప్పటి వరకు 15 మంది ప్రయాణికులతో పాటు బస్సు కండక్టర్ రాధను స్థానిక పోలీసులు రక్షించారు. సహాయక చర్యలు జరుగుతున్న సమయంలో చేవెళ్ల సర్కిల్ ఇన్‌స్పెక్టర్ భూపాల్ శ్రీధర్‌పైకి జేసీబీ ఎక్కడంతో ఆయన ఎడమ కాలికి గాయమైంది. సీఐను చేవెళ్ల హాస్పిటల్?కు తరలించి చికిత్స అందించారు.బస్సులో నుంచి ప్రమాణికులకు బయటకు తీస్తున్న ఫైర్ సిబ్బందిప్రమాదం జరిగిన స్థలం లోకేష న్ ఇదే



:మృతులందరికీ ఒకేచోట పోస్టుమార్టం : చేవెళ్ల బస్సు ప్రమాద మృతులందరికీ ఒకేచోట పోస్టుమార్టం నిర్వహిం చాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఈ మేరకు మృతదేహాలను అధికారులు ఉస్మానియా ఆసుపత్రికి తరలిస్తున్నారు. పోస్టుమార్టంలో ఉస్మానియా, గాంధీ ఆసుపత్రులకు చెందిన వైద్యులు పాల్గొనాలని అధికారులు ఆదేశించారు. క్షతగాత్రుల కోసం గాంధీ ఆసుపత్రిలో ప్రత్యేక వార్డును ఏర్పాటు చేశారు. బాధితులు వస్తే చికిత్సనందించేందుకు సిద్ధంగా ఉన్నామని అక్కడి వైద్యులు తెలిపారు. పరిస్థితి విషమించిన వారికోసం వైద్య బృందాలు సిద్ధంగా ఉంచాలని సీఎం రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. హెల్త్ ఎమర్జెన్సీ తరహాలో గాయపడ్డ వారికి మెరుగైన వైద్యం అందించాలని అధికారులకు సూచించారు.

# ఆర్టీసీ బస్సులలో ప్రయాణీకులకు ఇన్సూరెన్స్ ఎందుకు లేదు

**రంగారెడ్డి జిల్లా::** ఆర్టీసీ బస్సు ఎక్కితే సేఫ్ అని అంటారు. కానీ, నేటి ఖానాపూర్ గేట్ దగ్గర మీరా జగూడ ప్రమాదంలా ఏదైనా జరిగితే ప్రయాణికులకు ఇన్సూరెన్స్ లేదు! టికెట్‌లో రూ.1 'సేఫ్టీ సెస్' కడుతు న్నా. అది బీమా కాదు. కేవలం ఎక్స్-గ్రాషియా ఫండ్ మాత్రమే. మరి బాధితులు, వారి మీద ఆధారపడిన కుటుంబాల ఆర్థిక పరిస్థితి ఏంటిన్నది ఇప్పుడు జనం అడుగుతున్న ప్రశ్న.మోటార్ వెహికల్ యాక్ట్ 1988 ప్రకారం



ప్రైవేట్ బస్సులు, ట్రావెల్స్ బస్సుల ప్రయాణికులకు బీమా తప్పనిసరి (అదనపు ఎండార్స్‌మెంట్). కానీ ఆర్టీసీ లాంటి ప్రభుత్వ రవాణా వ్యవస్థలకు మినహాయింపు ఎందుకని ఇప్పుడు జనం నిలదీస్తున్నారు. అయితే, 10 వేల పైచిలుకు బస్సులకు ఏటా కోట్ల రూపాయల ప్రీమియం కట్టడం ఆర్టీసీకి తలకుమించిన భారం అంటూ సంస్థ ప్రతినిధులు పలు సందర్భాల్లో తేల్చి చెప్పారు.ఆర్టీసీ టికెట్‌లో బీమా యాడ్ చేయాలని.. దీని కోసం టికెట్ ధరలో రూ.2 నుంచి 5 వసూలు చేసి బీమా తీసుకోవాలని 2010 ఆలోచన చేసినప్పటికీ వివిధ కారణాలతో అమలు చేయలేకపోయారు. అయితే, ఏవైనా ప్రమాదాలు సంభవిస్తే, బీమా లేకపోయినా ఎక్స్-గ్రేషియా (ప్రభుత్వ సహాయం) ఉంది. మృతి చెందిన వ్యక్తి కుటుంబానికి రూ. 5 లక్షలు (ప్రభుత్వం) ఇంకా, రూ. 3-5 లక్షలు (ఆర్టీసీ ఫండ్) కలిపి మొత్తం రూ. 8 నుంచి 10 లక్షలు వరకు ఆర్టీసీ ప్రయాణీకులకు నష్టపరిహారం అందిస్తున్నారు.అయితే, ప్రమాదం జరిగిన విషయం తెలిసిన వెంటనే సీఎం రేవంత్ రెడ్డి సర్కారు తక్షణమే స్పందించింది. సహాయక చర్యల్ని సీఎం స్వయంగా పర్యవేక్షిస్తున్నారు. మృతి వ్యక్తి కుటుంబానికి ఐదు లక్షలు, గాయపడ్డవారికి రెండు లక్షలు తక్షణ సాయం ప్రకటించారు.

# చేవెళ్ల ప్రమాదం రాజకీయ నాయకులకు నిరసన సెగ

**హైదరాబాద్:** చేవెళ్ల ప్రభుత్వ ఆసుపత్రి వద్ద రాజకీయ నాయ కులను మృతుల కుటుంబ సభ్యులు నిలదీశారు. చేవెళ్ల ప్రభుత్వ ఆసుపత్రికి ఎంపీ విశ్వేశ్వర్ రెడ్డి, స్థానిక ఎమ్మెల్యే కాలె యా దయ్య చేరుకున్నారు. దీంతో వారిని చూసిన మృతుల కుటుంబ సభ్యులు ఒక్కసారిగా.. ఆగ్రహానికి గురయ్యారు. రోడ్డు నిర్మాణ పనుల్లో ఎందుకు ఆలస్యం చేశారని మండిపడ్డారు. నిత్యం ఈ మార్గంలో రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో మాజీమంత్రి సబితా ఇంద్రారెడ్డి, రోహిత్ రెడ్డిలకు కూడా నిరసన సెగ తగిలింది.మరోవైపు మీర్జాగూడ బస్సు ప్రమాదం ఘటన స్థలంలో ఉద్రిక్తత చోటుచేసుకుంది. పోలీసులతో స్థానికులు వాగ్వాదానికి దిగారు. బస్సును ఇక్కడ నుంచి తొలగించవద్దని మండిపడ్డారు. అయితే.. సంఘటనా స్థలానికి చేరుకున్న స్థానిక ఎమ్మెల్యే కాలె యాదయ్యపై స్థానికులు రాళ్లు విసిరే ప్రయత్నం చేశారు. ఎమ్మెల్యే డౌన్.. డౌన్.. అంటూ



నినాదాలు చేశారు. దీంతో ఎమ్మెల్యే తన కారు ఎక్కి సంఘటనా స్థలం నుంచి వెళ్లిపోయారుఈ ప్రమాదంలో ఇప్పటివరకు 19 మంది మృతి చెందినట్లు అడిషనల్ డీజీపీ మహేష్ భగవత్ అధికారకంగా వెల్లడించారు. మృతుల్లో పది మంది మహిళలు, 8 పురుషులు, ఒక చిన్నారి ఉన్నట్లు పేర్కొన్నారు. మృతుల సంఖ్య పెరిగే అవకాశం ఉందని పేర్కొన్నారు. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వం మృతల కుటుంబాలకు రూ. 5 లక్షలు ఎక్స్‌గ్రేషియా, క్షతగాత్రులకు రూ.2 లక్షల పరిహారం ప్రకటించింది. గాయ పడిన వారికి మెరుగైన వైద్యం అందిస్తున్నట్లు పేర్కొంది. పోస్టుమార్టం పూర్తయ్యాక ఒక్కో మృతదేహానికి ఒక్కో అధికారిని కేటాయించి సభ్యులకు అప్పగిస్తామని అధికారులు వెల్లడించారు.

# కబళించిన మృత్యువు బస్సు ప్రమాదంలో ముగ్గురు అక్కాచెల్లెళ్లు మృతి

**రంగారెడ్డి జిల్లా :** తెలంగాణ రాష్ట్రంలో ఘోర రోడ్డు ప్రమాదం సంభవించింది. రంగారెడ్డి జిల్లా చేవెళ్ల సమీపంలో ఆర్టీసీ బస్సును కంకర లోడుతో వెళు తున్న టిప్పర్ ఢీకొట్టిన విషయం తెలిసిందే . ఈ దుర్ఘటనలో ఇప్పటి వరకూ 19 మంది ప్రాణాలు కోల్పోయారు. ఈ ఘటన ఎన్నో కుటుంబాల్లో విషాదాన్ని నింపింది. కొందరు తల్లిదండ్రులను కోల్పోగా..



మరికొందరు తమ పిల్లల్ని కోల్పోయారు. ఇక ఈ ఘటన ఓ కుటుంబంలో అంతులేని విషాదం నింపింది. ఒకే తల్లికి పుట్టిన ముగ్గురు అక్కాచెల్లెళ్లు రోడ్డు ప్రమాదంలో మరణించారు.వికారాబాద్ జిల్లా తాండూరు పట్టణంలోని గాంధీనగర్‌లో నివాసం ఉండే ఎల్లయ్య గౌడ్‌కు ముగ్గురు కుమార్తెలు నందిని, సాయిప్రియ, తనూష ఉన్నారు. వారు హైదరాబాద్‌లో చదువుతున్నారు. ఇటీవలే బంధువులు పెళ్లి ఉండటంతో సొంతూరికి వచ్చారు. వేడుకలను ముగించుకొని నగరానికి పయనమయ్యారు. ముగ్గురూ ఇవాళ ఉదయం బస్సులో బయల్దేరారు. ఎంతో సంతోషంగా ఉన్న వారిని మృత్యువు కబళించింది. పెళ్లివేడుకలో సందడిగా గడిపిన అక్కాచెల్లెళ్లు ముగ్గురూ ఇవాళ విగత జీవులుగా మారారు. బస్సు ప్రమాదంలో స్పాట్‌లోనే ప్రాణాలు కోల్పోయారు. ప్రమాదంలో ముగ్గురు కుమార్తెలు మరణించడంతో తండ్రి ఎల్లయ్య కన్నీరుమున్నీరుగా విలపిస్తున్నారు.

# చేవెళ్ల ఘటన సంతాపం ప్రకటించిన కేసీఆర్, కేటీఆర్, కవిత

**చేవెళ్ల, నవంబర్ 3:** రంగారెడ్డి జిల్లా చేవెళ్ల మండలం మీర్జాగూడ దగ్గర ఆర్టీసీ బస్సు టిప్పర్ ఢీకొన్న ఘోర ప్రమాదంలో 20 మంది దుర్మరణం పాలైన ఘటనపై బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. వారి కుటుంబాలకు సంతాపాన్ని ప్రకటించారు. మరణించిన వారి కుటుంబాలను ఆర్థికంగా ఆదుకోవడంతో పాటు గాయపడిన ప్రయాణికులకు మెరుగైన వైద్య సదుపాయం అందించాలని ప్రభుత్వాన్ని కోరారు. మృతుల కుటుంబాలకు కేసీఆర్ తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. రంగారెడ్డి జిల్లా చేవెళ్ల మండలం ఖానాపూర్ స్టేజి వద్ద జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంపై కేటీఆర్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. తాండూర్ డిపోకు చెందిన ఆర్టీసీ బస్సు, టిప్పర్ ఢీకొన్న ఈ



దుర్ఘటనలో 20 మంది ప్రయాణికులు మృతి చెందడం, పలువు రు తీవ్రంగా గాయపడటం పట్ల ఆయన సంతాపం తెలిపారు. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. గాయపడిన వారికి మెరుగైన వైద్య సాయం అందించాలని, మృతుల కుటుంబాలను, గాయపడిన వారిని ప్రభుత్వం తక్షణమే ఆదుకోవాలని ఆయన రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు.చేవెళ్ల ఘోర రోడ్డు ప్రమాదంలో 20 మందికి పైగా మృతి చెందడం తీవ్ర దిగ్భ్రాంతికి గురి చేసిందని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత పేర్కొన్నారు. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నానని తెలిపారు. ప్రమాదంలో గాయపడిన ప్రయాణికులకు ప్రభుత్వం వెంటనే మెరుగైన వైద్యం అందించాలని.. మృతుల కుటుంబాలను ఆదుకోవాలని కోరారు.

# మవోయిస్టు పార్టీ కీలక నిర్ణయం కాల్పుల విరమణ పొడిగింపు

**హైదరాబాద్ :** మావోయిస్టులపై కేంద్ర ప్రభుత్వం ఉక్కు పాదం మొపుతున్న నేపథ్యంలో తాజాగా మావోయిస్టుల నుంచి సరికొత్త ప్రకటన వెలువడి ంది. తెలంగాణలో కాల్పుల విరమ ణను మరో ఆరు నెలల పాటు పొడిగిస్తున్నట్లు మావోయిస్టు పార్టీ ప్రకటించింది. గత ఏప్రిల్, మే, జూన్ నెలల్లో తెలంగాణ రాష్ట్రంలో అన్ని పార్టీలు, ప్రజాసంఘాలు, సామాజిక వర్గాలు శాంతియుత వాతావరణం కొనసా గాలని పెద్దఎ త్తున ఉద్యమాలు చేసారని ప్రజల ఆకాంక్షలకు



అనుగుణంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కూడా స్పందించిందని. ఈ క్రమంలో గత మే నెలలో తాము 6 నెలల పాటు కాల్పుల విరమణను ప్రకటించామని పేర్కొంది. గడిచిన 6 నెలల కాలంలో అనుకున్న పద్ధతులను తమ వైపు నుండి అమలు జరిపి శాంతియుత వాతావరణం కొనసాగేలాగా వ్యవహరించామని.. భవిష్యత్తులోనూ ఇలాంటి వాతావరణానే ప్రజలు కోరుకుంటున్నారని రాసుకొచ్చారు.కాబట్టి ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా మరో 6 నెలల పాటు కాల్పుల విరమణను ప్రకటిస్తున్నాము. గతంలో కొనసాగిన విధంగానే మా వైపు నుండి శాంతియుత వాతావరణాన్ని కొనసాగించేందుకు కృషిచేస్తాము. ప్రభుత్వం వైపు నుండి కూడా గతంలో వ్యవహరించిన విధంగానే సహకరించాలని విజ్ఞప్తి చేశారు.అయితే, కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం మాత్రం తెలంగాణలో నెలకొన్న శాంతి వాతావరణానికి భంగం కలిగించేందుకు ప్రయత్నిస్తోందని జగన్ తన లేఖలో తీవ్ర ఆరోపణలు చేశారు. కేంద్ర ప్రభుత్వ దుందుడుకు చర్యలను అన్ని పార్టీలు, ప్రజాసంఘాలు, విద్యార్థులు, మేధావులు ఏకతాటిపైకి వచ్చి వ్యతిరేకించాలని పిలుపునిచ్చారు.

# రాజకీయ దురుద్దేశంతోనే ఎస్ఎల్‌బీసీ ప్రాజెక్టును పక్కకు పెట్టారు

**నాగర్ కర్నూల్ జిల్లా, నవంబరు3 :** రాజకీయ దురుద్దేశంతోనే కేసీఆర్ హయాంలో ఎస్ఎల్‌బీసీ ప్రాజెక్టును పక్కకు పెట్టారని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిసంచలన వ్యాఖ్యలు చేశారు. తప్పులు చేసి.. అప్పులు చేసి దోపిడీ చేశారనే కారణంతోనే ప్రజలు బీఆర్ఎస్‌ని పక్కన బెట్టారని ఆరోపించారు. ఈ ప్రాజెక్టు పూర్తి చేయకపోతే తెలంగాణ ప్రజలు బీఆర్ఎస్ నేతలని క్షమించరని హెచ్చరించారు. ఎట్టి పరిస్థితుల్లోనైనా ఎస్ఎల్‌బీసీ టన్నెల్‌ని తమ ప్రభుత్వంలో పూర్తి చేస్తామని సీఎం రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు. ఎస్ఎల్‌బీసీ విషయంలో తమ ప్రభుత్వంపై హరీశ్‌రావు చిల్లర మాటలు మానుకోవాలని హితవు పలికారు. నాగర్ కర్నూల్ జిల్లాలోని ఎస్ఎల్‌బీసీ టన్నెల్ ప్రాంతంపై సీఎం రేవంత్‌రెడ్డి జియో ఫిజికల్ సర్వే నిర్వహించారు. ఈ సందర్భంగా మన్నెవారిపల్లిలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ముఖ్య మంత్రి రేవంత్‌రెడ్డి మాట్లాడారు.ఏ ప్రాజెక్టునూ కేసీఆర్ పూర్తి చేయలేదుగత పదేళ్లలో ఏ ప్రాజెక్టునూ కేసీఆర్ పూర్తి చేయలేదని మండిపడ్డారు. ఇప్పుడు ఆయా ప్రాజెక్టులపై ఏపీ అభ్యంతరం చెబుతోందని పేర్కొన్నారు. కేసీఆర్ నిర్వాకం వల్లే ఆంధ్రప్రదేశ్‌కు అలుసైపోయామని ఆవేదన వ్యక్తం చేశారు. కేసీఆర్‌కు చిత్తశుద్ధి ఉండి ఉంటే టన్నెల్ పనులు ఎప్పుడో పూర్తయ్యేవని చెప్పుకొచ్చా రు. ఎస్ఎల్‌బీసీని గత కేసీఆర్ ప్రభుత్వం గాలికొదిలేసిందని ధ్వజమెత్తారు. కమీషన్లు రావని కేసీఆర్, హరీశ్‌రావు





ఎస్ఎల్‌బీసీని పట్టించుకోలేదని ఫైర్ అయ్యారు. పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో 10 కిలోమీటర్లు కూడా టన్నెల్ పనులు పూర్తికాలేదని చెప్పుకొచ్చారు. టన్నెల్ పూర్తి చేస్తే కాంగ్రెస్‌కు పేరొస్తుందనే కారణంతోనే గాలికొదిలేశారని తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి.తెలంగాణ వాటా మనకు దక్కాల్సిందేనని ట్రిబ్యునల్‌లో ఈ విషయంపై తాము వాదనలు వినిపిస్తూ ఒక కొలిక్కి తీసుకొస్తున్నామని వివరించారు. ఇంత తక్కువ ఖర్చుతో 30 టీఎంసీల నీటిని తీసుకెళ్లే ప్రాజెక్టు దేశంలో ఎక్కడా లేదని స్పష్టం చేశారు. తాము అధికారంలోకి వచ్చాక ఎస్ఎల్‌బీసీ ప్రాజెక్టు పనులు మొదలు పెట్టామని తెలిపారు. అయితే, ఈ పనుల నేపథ్యంలో దురదృష్టవ శాత్తూ 8 మంది కార్మికులు చనిపోయారని ఆవేదన వ్యక్తం చేశారు. తమకు బాధ ఉన్నా.. ఆ కుటుంబాలను ఆదుకుని పనులు పూర్తి చేసేందుకు ప్రయత్నం చేస్తున్నామని చెప్పుకొ చ్చారు. మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డికి ఆర్మీలో ఉన్న పరిచ యాలతో ఎస్ఎల్‌బీసీ ప్రాజెక్టును పూర్తి చేసేందుకు కృషి చేస్తు న్నారని పేర్కొ న్నారు. ముంపునకు గురవుతున్న మర్లపాడు, కేశ్యతండా, నక్కలగండి తండా ప్రజలను ఆదుకుని, డిసెంబర్ 31వ తేదీలోగా సమస్యలని పరిష్కరిస్తామని మాటిచ్చారు. ఇప్పుడు కాకపోతే ఈ ప్రాజెక్టును ఇంకెప్పుడూ పూర్తి చేసుకోలేమని చెప్పుకొచ్చారు. ఎన్ని అడ్డంకులు వచ్చినా పరిష్కరించి ఈ ప్రాజెక్టు పూర్తి చేస్తామని స్పష్టం చేశారు. ఈ ప్రాజెక్టు పూర్తి చేసుకోకపోతే నల్గొండ, మహబూబ్‌నగర్ జిల్లాల ప్రజలకు తీరని నష్టం కలుగుతుందని సీఎం రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు.

# తెలంగాణ వాసులకు బిగ్ అలర్ట్ మళ్లీ భారీ వర్షాలు

**హైదరాబాద్, నవంబర్ 3:** ఇటీవలే మొంథా తుఫాన్ కారణంగా తెలంగాణలోని పలు జిల్లాలు చిగురుటాకులా వణికిపోయాయి. వరంగల్, హన్మకొండ జిల్లాలు నీట మునిగాయి. ఆ తుఫాన్ నుంచి జనాలు ఇప్పుడిప్పుడే మెల్లమెల్లగా కోలుకుంటున్నారు. ఈ క్రమంలోనే తెలంగాణ వాసులకు మరో బిగ్ అలర్ట్ వచ్చింది. హైదరాబాద్ వాతావరణ శాఖ రాష్ట్రానికి మరోసారి వర్ష సూచనలు జారీ చేసింది. రానున్న మూడు రోజుల పాటు పలు జిల్లాల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందనిపేర్కొంది.వాతావరణ శాఖ తెలిపిన వివరాల ప్రకారం.. ఆదివారం విదర్భ, ఆ పరిసర ప్రాంతంలో కొనసాగిన ఉపరితల ఆవర్తన ద్రోణి సోమవారం నాటికి బలహీనపడింది. ఈ కారణంగా తెలంగాణలోని పలు జిల్లాలో మోస్తరు నుంచి భారీ వర్షాలు కురుస్తాయని ఐఎండీ అంచనా వేసింది. అయితే ఇప్పటికే భాగ్యనగరంతో సహా పలు జిల్లాల్లో వర్షాలు కురుస్తున్నాయి. సోమవారం మధ్యాహ్నం సమయంలో హైదరాబాద్ లో అకస్మాత్తుగా వర్షం కురిసింది. దీంతో వాహనదారులు ట్రాఫిక్ లో ఇబ్బందులు పడ్డారు. మంగళ, బుధ వారాల్లో కూడా రాష్ట్రం తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు పడతాయని వాతావరణ శాఖ తెలిపింది. అలాగే మరికొన్ని జిల్లాల్లో ఉరుములు మెరుపులు, 30 నుంచి 40 కి.మీ. వేగం కలిగిన ఈదురు గాలులతో కూడిన వానలు పడే అవకాశం ఉందని వాతావరణ శాఖ అధికారులు వెల్లడించారు.మొంథా తుఫాన్) కారణంగా పలు ప్రాంతాల్లో కురిసిన భారీ వర్షాల కారణంగా పంట పొలాలు నీట మునిగి.. రైతులు తీవ్ర నష్టాన్ని ఎదుర్కొన్నారు. ఇలాంటి నష్టం మరోసారి జరగకుండా రైతులు ముందస్తు చర్యలు తీసుకోవాలని అధికారులు సూచించారు. పంట పొలాల వద్ద కల్లాల్లో ధాన్యం ఉంటే వాటిని వెంటనే సురక్షిత ప్రాంతాలకు తరలించాలని తెలిపారు. అత్యవసరమైతే తప్ప.. బయటకు, పొలాలకు వెళ్లొద్దని సూచిస్తున్నారు.

# సర్పంచ్, ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికలపై కొనసాగుతున్న ఉత్కంఠ

**హైదరాబాద్ :** బీసీ రిజర్వేషన్ల అంశంపై నెలకొన్న సందిగ్ధత నేపథ్యంలో తెలం గాణ స్థానిక సంస్థల ఎన్నికలకు ఇచ్చిన నోటిఫికేషన్‌ను ఎన్నికల సంఘం రద్దు చేసిన సంగతి తెలిసిందే. దీంతో ఇప్పటికే దాదాపు 3 ఏళ్లుగా వాయిదా పడుతూ వస్తున్న స్థానిక సంస్థల ఎన్నికలు వాయిదాకే పరిమితమయ్యాయి. ఇక ఎన్నికలను రద్దు చేస్తూ.. ఎన్నికల సంఘం తీసుకున్న నిర్ణయాన్ని తెలంగాణ హైకోర్టులో సవాల్ చేయడంతో.. ఇప్పుడు విచారణ జరుగుతోంది. ఈ క్రమంలోనే తాజాగా ఈ అంశం విచారణకు రాగా.. ఎన్నికలు ఎప్పటిలోగా నిర్వహిస్తారు అనేది చెప్పాలని తెలంగాణ సర్కార్, రాష్ట్ర ఎన్నికల సంఘానికి హైకోర్టు ప్రశ్నలు సంధించింది. దీనికి ప్రభుత్వ లాయర్, ఈసీ స్పందించింది.తెలంగాణలో సర్పంచ్, ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికల నిర్వహణకు సంబంధించి విడుదల చేసిన నోటిఫికేషన్‌ను రాష్ట్ర ఎన్నికల సంఘం అక్టోబర్ 9వ తేదీన రద్దు చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. ఈ ఉత్తర్వులను సురేందర్ అనే న్యాయవాది తెలంగాణ హైకోర్టులో సవాల్ చేస్తూ ఒక పిటిషన్‌ను



దాఖలు చేశారు. ఎప్పుడు నిర్వహిస్తారని రాష్ట్ర ప్రభుత్వంతోపాటు, ఎన్నికల సంఘాన్ని ప్రశ్నించింది. అయితే సమాధానం చెప్పేందుకు గడువు కావాలని తెలంగాణ సర్కార్ చెప్పగా.. ఎన్నికలు నిర్వహించేందుకు తాము సిద్ధంగా ఉన్నామంటూ ఎన్నికల సంఘం వెల్లడించింది. దీంతో కోర్టు విచారణను వాయిదా వేసింది.ఆ పిటిషన్‌పై తాజాగా మరోసారి కోర్టు విచారణ చేపట్టి.. కీలక వ్యాఖ్యలు చేసింది. స్థానిక ప్రభుత్వంతో పాటు, రాష్ట్ర ఎన్నికల సంఘాన్ని ధర్మాసనం ప్రశ్నించింది.ఈ ప్రశ్నకు స్పందించిన తెలంగాణ ప్రభుత్వం తరఫు లాయర్.. ఎన్నికల నిర్వహణపై బెంచ్‌కు తమ అభిప్రాయం చెప్పేందుకు మరింత గడువు ఇవ్వాలని కోరారు. ఇక ఇదే ప్రశ్నపై స్పందించిన రాష్ట్ర ఎన్నికల సంఘం.. ఎన్నికలు నిర్వహించేందుకు సిద్ధంగా ఉన్నామని తెలిపింది. రెండు వైపులా వాదనలు విన్న తెలంగాణ హైకోర్టు .. ఈ కేసులో తదుపరి విచారణకు ఈ నెల 24వ తేదీకి వాయిదా వేస్తున్నట్లు ప్రకటించింది. అప్పటిలోగా ఎన్నికల నిర్వహణపై ప్రభుత్వం స్పష్టమైన అభిప్రాయాన్ని కోర్టుకు సమర్పించాల్సి ఉంటుంది.

11 | మన ప్రజావాణి manaprajavaani.net Follow us on : సమగ్ర తెలుగు దిన పత్రిక | మంగళవారం , నవంబర్ 04, 2025



# కన్నీళ్లు పెట్టుకున్న రోహిత్ శర్మ



భారత్ మహిళల జట్టు విశ్వవిజేతలుగా నిలిచిన వేళ యావత్ భారతావని భావోద్వేగానికి గురైంది. మైదానంలో ప్లేయర్లు, స్టేడియంలో అభిమానులతోపాటు టీవీలకు అతుక్కుపోయిన ప్రతీ ఒక్కరూ ఎమోషనల్ అయ్యారు. దశాబ్దాల నిరీక్షణకు తెరపడిందన్న ఆనందంలో అందరి కళ్లలో నీళ్లు తిరిగాయి. ఈ క్రమంలో మైదానంలో భారత ప్లేయర్లు సంబరాలు చేసుకుంటుండగా కెమెరాలు ఒక్కసారిగా మాజీ కెప్టెన్ రోహిత్ శర్మ వైపునకు తిరిగాయి. భారత్ విశ్వవిజేతగా నిలవడంతో హిట్‌మ్యాన్ కూడా తన ఎమోషన్స్ కంట్రోల్ చేసుకోలేకపోయాడు.నవీ ముంబయి వేదికగా సౌతాఫ్రికాతో జరిగిన ఫైనల్ మ్యాచ్‌ను లైవ్ చూసేందుకు రోహిత్ శర్మ హాజరయ్యాడు. మ్యాచ్ ఆసాంతం టీమ్ఇండియాను ప్రొత్సహిస్తూ మ్యాచ్‌ను ఉత్కంఠగా తిలకించాడు. ఇక మ్యాచ్‌ను భారత్ నెగ్గగానే రోహిత్ సంతోషంలో చప్పట్లు కొడుతూ విన్నింగ్ మూమెంట్‌కు ఎంజాయ్ చేశాడు. ఈ క్రమంలోనే రోహిత్ భావోద్వేగానికి గురయ్యాడు. ఎమోషన్స్ కంట్రోల్ చేసుకోలేక కళ్లలో నీళ్లు తిరిగాయి. దేవుడి థాంక్స్ చెబుతున్నట్లుగా పైకి చూస్తూ చప్పట్లు కొట్టాడు. దీనికి సంబంధించిన వీడియోలు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి.2023 పురుషుల వన్డే వరల్డ్ కప్‌లో టీమ్ఇండియా ఫైనల్ చేరింది. టోర్నీ ఆసాంతం రాణించిన భారత్ ఫైనల్‌లో దెబ్బతింది. ఆస్ట్రేలియాతో టైటిల్ ఫైట్‌లో ఓటమి పాలైంది. దీంతో రోహిత్, విరాట్ హార్ట్ బ్రేక్ అయ్యింది. దీన్ని త్రుటిలో తన లైఫ్ టైమ్ అచీవ్‌మెంట్ వన్డే వరల్డ్‌కప్ చేజారడంతో రోహిత్ మైదానంలోనే కన్నీళ్లు పెట్టుకున్నాడు. కాస్త అటుఇటుగా రెండేళ్ల తర్వాత ఇప్పుడు మహిళల జట్టు వన్డే వరల్డ్‌కప్ ఫైనల్‌కు చేరుకుంది. ఈసారి మహిళల జట్టు నెగ్గడంతో రోహిత్ ఎమోషనల్ అయ్యాడు. దీంతో ఫ్యాన్స్ 'రెండేళ్ల కిందట చేజారిన కప్పు, ఇప్పుడు మహిళలకు దక్కడంతో భావోద్వేగానికి గురవుతున్నాడు', 'భారత్ విజయాన్ని రోహిత్ సెలబ్రేట్ చేసుకుంటున్నాడు', 'రోహిత్ శర్మ కూడా వన్డే వరల్డ్ కప్ నెగ్గాలి', 'రోహిత్ నిజమైన జెంటిల్‌మెన్' అంటూ కామెంట్లు చేస్తున్నారు.




# సిక్సర్ల క్వీన్ రిచా ఘోష్..

మహిళల వన్డే ప్రపంచ కప్ 2025 ఫైనల్లో అరుదైన ఘట్టం ఆవిష్కృతమైంది. నవీ ముంబైలోని డివై పాటిల్ స్పోర్ట్స్ అకాడమీలో జరిగిన ఫైనల్లో దక్షిణాఫ్రికాపై భారత్ ఘన విజయం సాధించింది. ఈ ఫైనల్ మ్యాచ్‌లో రెండు సిక్సర్లు బాదడంతో భారత వికెట్ కీపర్ బ్యాటర్ రిచా ఘోష్ అరుదైన ఘనత సాధించారు. ప్రపంచ కప్‌లో ఒక ఎడిషన్‌లో అత్యధిక సిక్సర్లు కొట్టిన బ్యాటర్‌గా రిచా ఘోష్ నిలిచింది. ఈ మ్యాచులో రిచా ఘోష్ 24 బంతుల్లో 3 ఫోర్లు, 2 సిక్సర్ల సహాయంతో 34 పరుగులు చేసింది. ఆమె 2025 ప్రపంచ కప్‌లో 12 సిక్సర్లు కొట్టి చరిత్ర సృష్టించింది. వెస్టిండీస్ కు చెందిన డియాంద్రా డాటిన్, దక్షిణాఫ్రికాకు చెందిన లిజెల్ లీ లు కూడా ఒక వరల్డ్ కప్ ఎడిషన్‌లో 12 సిక్సర్లు కొట్టారు.టీమిండియా వికెట్ కీపర్ రిచా ఘోష్ మహిళల ప్రపంచ కప్ ఒక ఎడిషన్‌లో అత్యధిక సిక్సర్లు కొట్టిన బ్యాటర్. రిచా 2025 మహిళల వన్డే ప్రపంచ కప్‌లో 12 సిక్సర్లు కొట్టి చరిత్ర సృష్టించింది.మహిళల ప్రపంచ కప్ ఒక ఎడిషన్‌లో అత్యధిక సిక్సర్లు కొట్టిన రెండవ బ్యాటర్ వెస్టిండీస్‌కు చెందిన డియాంద్రా డాటిన్. డాటిన్ 2013 మహిళల వన్డే ప్రపంచ కప్‌లో 12 సిక్సర్లు కొట్టింది.దక్షిణాఫ్రికాకు చెందిన లిజెల్ లీ మహిళల ప్రపంచ కప్ ఒక ఎడిషన్‌లో అత్యధిక సిక్సర్లు కొట్టిన బ్యాటర్. లిజెల్ కూడా 2017 మహిళల వన్డే ప్రపంచ కప్‌లో 12 సిక్సర్లు కొట్టింది.మహిళల ప్రపంచ కప్ ఒక ఎడిషన్‌లో అత్యధిక సిక్సర్లు కొట్టిన 4వ బ్యాటర్ భారత కెప్టెన్ హర్మన్‌ప్రీత్ కౌర్. హర్మన్‌ప్రీత్ 2017 మహిళల వన్డే ప్రపంచ కప్‌లో 11 సిక్సర్లు బాదింది.దక్షిణాఫ్రికా ఆల్ రౌండర్ నాడిన్ డి క్లార్క్ మహిళల ప్రపంచ కప్ ఒక ఎడిషన్‌లో అత్యధిక సిక్సర్లు కొట్టిన 5వ బ్యాటర్. నాడిన్ 2025 మహిళల వన్డే ప్రపంచ కప్‌లో 10 సిక్సర్లు కొట్టింది.వన్డే వరల్డ్ కప్ ఫైనల్ మ్యాచ్‌లో దక్షిణాఫ్రికాపై 2 సిక్సర్లు కొట్టడం ద్వారా రిచా ఘోష్ మొత్తం 12 సిక్సర్లతో భారత కెప్టెన్ హర్మన్‌ప్రీత్ కౌర్ రికార్డును బద్దలు కొట్టింది. రిచా ఇప్పుడు ప్రపంచ కప్‌లో ఒక ఎడిషన్‌లో అత్యధిక సిక్సర్లు కొట్టిన భారత బ్యాటర్ మాత్రమే కాదు, ప్రపంచంలోనే నెంబర్ వన్ గా డాటిన్, లిజెన్ లీలతో కలిసి సంయుక్తంగా అగ్రస్థానంలో నిలిచింది. హర్మన్‌ప్రీత్ 2017 ప్రపంచ కప్‌లో ఈ రికార్డును నెలకొల్పింది. ఆ ప్రపంచ కప్‌లో హర్మన్ ప్రీత్ 11 సిక్సర్లు కొట్టింది. తాజా ఎడిషన్లో 12 సిక్సర్లతో వికెట్ కీపర్ రిచా ఘోష్ ఈ రికార్డు తిరగరాసింది.




# గేమ్‌ఛేంజర్ దీప్తి శర్మ

భారత మహిళా క్రికెట్ జట్టు చిరకాల స్వప్నం సాకారమైంది. ఆల్‌రౌండర్ దీప్తి శర్మ అద్భుత ప్రదర్శనతో భారత్ తొలిసారిగా మహిళల ప్రపంచకప్ కిరీటాన్ని కైవసం చేసుకుంది. ఆదివారం నవీ ముంబయిలో జరిగిన ఫైనల్లో భారత్, దక్షిణాఫ్రికాను ఓడించి సరికొత్త చరిత్ర లిఖించింది. ఫైనల్‌లో ఆల్‌రౌండర్ ఆటతీరుతో రాణించిన దీప్తి శర్మ ఆటను ఎంత మెచ్చుకున్నా తక్కువే అవుతుంది. టోర్నీ మొత్తంలో అద్భుతమైన ప్రదర్శన కనబర్చి గేమ్ ఛేంజర్‌గా నిలిచింది. దీప్తి టోర్నమెంట్ మొత్తంలో 215 పరుగులు చేసి, 22 వికెట్లు పడగొట్టింది. ఈ అసాధారణ ప్రదర్శనకు గాను ఆమెకు 'ప్లేయర్ ఆఫ్ ది టోర్నమెంట్' పురస్కారం లభించింది. ఈ క్రమంలోనే ఆల్ రౌండర్ ప్రదర్శనతో దీప్తి కొన్ని అరుదైన రికార్డులను సొంతం చేసుకుంది. పురుషుల వరల్డ్ కప్‌లోనూ సాధ్యం కాని రికార్డును దీప్తి శర్మ సాధించి ప్రపంచ క్రికెట్ యవనికపై కొత్త చరిత్రను లిఖించింది.దీప్తి శర్మ పురుషులు, మహిళల ప్రపంచ కప్‌ల చరిత్రలో ఒకే ఎడిషన్‌లో 200కు పైగా పరుగులు, 20కిపైగా వికెట్లు సాధించిన మొట్టమొదటి క్రీడాకారిణిగా నిలిచింది. దీంతో ప్రపంచ క్రికెట్‌లో సరికొత్త బెంచ్‌మార్క్‌ను సెట్ చేసింది. బౌలింగ్‌లో దీప్తి ప్రత్యర్థులను ఓ ఆటాడేసింది. కీలకమైన ఫైనల్‌లో దక్షిణాఫ్రికా బ్యాటింగ్ ఆర్డర్‌ను కూల్చింది. ఏకంగా 5/39




గణాంకాలతో అదరగొట్టింది.దీంతో ప్రపంచ కప్ ఫైనల్లో ఐదు వికెట్లు తీసిన భారత తొలి మహిళగా రికార్డు సృష్టించింది. ఈ టోర్నమెంట్‌లో దీప్తి 22 వికెట్లు తీసి, ప్రపంచకప్ సింగిల్ ఎడిషన్‌లో అత్యధిక వికెట్లు తీసిన భారత బౌలర్‌గా రికార్డు కొట్టింది. ఈ క్రమంలోనే శుభాంగి కులకర్ణి, నీతూ డేవిడ్ (20 వికెట్లు) రికార్డును బద్దలు కొట్టింది. అలాగే, ఓవరాల్‌గా భారత తరపున ప్రపంచ కప్‌లో అత్యధిక వికెట్లు తీసిన వారిలో జులన్ గోస్వామి (43) తర్వాత 36 వికెట్లతో రెండో స్థానంలో నిలిచింది.ఫైనల్‌లో భారత జట్టు విశ్వవిజేత కావడంలో దీప్తి శర్మ కీలక పాత్ర పోషించింది. ఫైనల్ మ్యాచ్‌లో ఎలాంటి ఒత్తిడి లేకుండా ఒకవైపు స్కోర్‌బోర్డ్‌ను పరిగెట్టిస్తూ మరోవైపు భాగస్వామ్యాలను నిర్మిస్తూ తమ మైండ్‌తో గేమ్ ఆడింది. బ్యాటింగ్‌లో జట్టు కష్టాల్లో ఉన్నప్పుడు జట్టుకు అండగా నిలిచి, 58 పరుగులు చేసి స్కోరు బోర్డును పటిష్టం చేసింది. టోర్నీ మొత్తంలో 215 పరుగులు చేసింది. అందులో మూడు హాఫ్ సెంచరీలు ఉన్నాయి. ముఖ్యంగా ఫైనల్లో ఒత్తిడిని తట్టుకొని ఆమె చేసిన 58 పరుగులు ఎంతో అమూల్యమైనవి.టాస్ ఓడి బ్యాటింగ్‌కు దిగిన భారత జట్టులో స్మృతి మంధాన (45), షఫాలీ వర్మ (87) శుభారంభం ఇచ్చారు. ఆ తర్వాత, దీప్తి శర్మ (58), రిచా ఘోష్ (34) మెరుపు ఇన్నింగ్స్‌లతో భారత్ 298/7 భారీ స్కోరు సాధించింది. అనంతరం 299 పరుగుల లక్ష్య ఛేదనలో దక్షిణాఫ్రికా కెప్టెన్ లారా వోల్వార్ట్ (101) అద్భుత సెంచరీతో పోరాడింది. సెమీఫైనల్లో 169 పరుగులు చేసిన వోల్వార్ట్, ఇక్కడ కూడా అదే ఫామ్‌ను కొనసాగించింది. అయితే, ఆమె సెంచరీ సాధించిన వెంటనే దీప్తి శర్మ తన 'గేమ్ ఛేంజింగ్' స్పెల్‌తో వోల్వార్ట్‌ను, ఆనరీ డెర్క్‌సెన్ (37)ను అవుట్ చేసింది. ఈ దెబ్బతో దక్షిణాఫ్రికా 246 పరుగులకే ఆలౌట్ అయింది. ఫలితంగా, భారత జట్టు తమ క్రీడా చరిత్ర లో సరికొత్త అధ్యాయాన్ని లిఖించి, తొలి మహిళల ప్రపంచ కప్ ట్రోఫీని గెలుచుకుంది.

# ఉమెన్ ఇండియా క్రికెటర్స్‌కు బీసీసీఐ భారీ నజరానా




మహిళ క్రికెట్ లో విశ్వ విజేతగా నిలిచిన క్రికెట్ టీమ్ కు రూ. 51 కోట్ల రూపాయలు ప్రైజ్ మనీ ఇవ్వబోతోంది. ఇంతటి మొత్తాన్ని పురుషుల జట్లకు కూడా ఇప్పటివరకూ బీసీసీఐ ఇవ్వలేదు. అటు, గత ఎడిషన్‌తో పోలిస్తే ఈసారి ఐసీసీ కూడా ప్రైజ్ మనీనీ దాదాపు మూడు రెట్లు పెంచింది. దీంతో మన మహిళా క్రికెటర్లు పండుగ చేసుకోబోతున్నారు. ఇదే కాదు, భారత మహిళల విజయానికి ఇంకా ఎన్నో సంస్థలు భారీగా క్యాష్ రివార్డులు అందించేందుకు ముందుకు వస్తున్నాయి.ఈ టోర్నీలో విజేత, రన్నరప్, ఇతర జట్ల కోసం మొత్తంగా ఐసీసీ 13.88 మిలియన్ డాలర్లు (రూ.123 కోట్లు) ప్రైజ్ మనీ పూల్‌ను ఏర్పాటు చేసిన సంగతి తెలిసిందే. అంతకుముందు, వరల్డ్ కప్ టోర్నీతో పోలిస్తే ఇది 297 శాతం ఎక్కువ. ఇక విజేతకు ఇచ్చే ప్రైజ్ మనీ కూడా గతంతో పోలిస్తే 239 శాతం మేర పెరిగింది. 2023 వరల్డ్ కప్ విజేతగా నిలిచిన పురుష జట్టుకు ఇచ్చిన ప్రైజ్ మనీ కంటే ఇది అధికం. ఇక ఐసీసీ మహిళల ప్రపంచకప్ ఫైనల్‌లో భారత జట్టు చరిత్ర సృష్టించింది. శఫాలీ వర్మ అద్భుత ఆల్‌రౌండ్ ప్రదర్శనతో భారత్‌కు తొలి వరల్డ్‌కప్ టైటిల్ అందించింది. నాకౌట్ దశకు ముందు జట్టులోకి చివరి వేళ చేర్చబడిన శఫాలీ, ఫైనల్‌లో 87 పరుగులు సాధించి, తర్వాత కీలక వికెట్లు తీసి మ్యాచ్‌ను భారత్ వైపు తిప్పింది. ఆమెతో పాటు దీప్తి శర్మ కూడా అద్భుత ఆల్‌రౌండ్ ప్రదర్శన కనబర్చింది.ఫలితంగా భారత్ దీర్ఘ కాలంగా ఎదురుచూస్తున్న తొలి ప్రపంచకప్ ట్రోఫీని గెలుచుకుంది. లారా వోల్వార్డ్ శతకంతో పోరాడిన దక్షిణాఫ్రికా మరోసారి రన్నరప్‌గా ముగిసింది. భారత్ తొలి బ్యాటింగ్‌లో 7 వికెట్ల నష్టానికి 298 పరుగులు చేసింది. శతకం లేకుండా జట్టు సాధించిన మూడవ అతిపెద్ద స్కోరు ఇది. ఓపెనర్ స్మృతి మంధాన హిస్టరీ క్రియేట్ చేసింది. ఫైనల్‌లో

# ఈ కల కోసం 20 ఏళ్లు ఎదురుచూశా..

## ● విజయంపై మిథాలీ రాజ్ ఎమోషనల్ పోస్ట్

భారత మహిళా క్రికెట్ జట్టు తొలిసారిగా ఐసీసీ ప్రపంచకప్ టైటిల్‌ను గెలుచుకోగానే, రెండు దశాబ్దాలుగా ఆ కలను మోసిన దిగ్గజ క్రీడాకారిణి, మాజీ కెప్టెన్ మిథాలీ రాజ్ భావోద్వేగానికి లోనయ్యారు. ఆదివారం నవీ ముంబైలోని డీవై పాటిల్ స్టేడియంలో జరిగిన థ్రిల్లింగ్ ఫైనల్‌లో భారత్ 52 పరుగుల తేడాతో దక్షిణాఫ్రికాను ఓడించి విశ్వ విజేతగా నిలిచింది. 2005, 2017లో భారత్‌ను రెండు ప్రపంచకప్ ఫైనల్స్‌కు నడిపించిన మిథాలీకి, ఈ విజయం ఆమె జీవితకాలపు స్వప్నం నెరవేరిన మధుర క్షణం. రెండు దశాబ్దాలకు పైగా భారత మహిళా క్రికెట్‌కు సేవ చేసిన దిగ్గజ బ్యాటర్ మిథాలీ రాజ్, జట్టు ప్రపంచకప్ గెలిచిన వెంటనే తన భావోద్వేగాన్ని సోషల్ మీడియా వేదికగా పంచుకున్నారు. "వరల్డ్ ఛాంపియన్.. భారత మహిళల జట్టు ఆ ప్రపంచకప్ ట్రోఫీని ఎత్తుకోవడం చూడాలని నేను రెండు దశాబ్దాలకు పైగా ఈ కల చూశాను. నేడు ఆ కల ఎట్టకేలకు నిజమైంది" అని మిథాలీ లో పోస్ట్ చేశారు. "2005లో గుండె పగిలిన బాధ నుంచి 2017లో పోరాటం వరకు.. ప్రతి కన్నీరు, ప్రతి త్యాగం, ఇక్కడ మనం ఉన్నామని నమ్మి బ్యాట్ పట్టిన ప్రతి యువతి.. ఇవన్నీ ఈ క్షణానికి దారితీశాయి. మీరు కేవలం ఒక ట్రోఫీని గెలవలేదు, భారత మహిళల క్రికెట్ కోసం కొట్టుకున్న ప్రతి హృదయాన్ని మీరు గెలిచారు. జై హింద్" అని మిథాలీ ముగించారు. మిథాలీ రాజ్ పోరాట పటిమ, మహిళా క్రికెట్‌కు ఆమె చేసిన అసాధారణ కృషిని హర్మన్‌ప్రీత్ కౌర్ నేతృత్వంలోని జట్టు గుర్తించింది. విజయోత్సవ ర్యాలీ సమయంలో హర్మన్‌ప్రీత్ కౌర్ జట్టు సభ్యులు ప్రపంచకప్ ట్రోఫీని మిథాలీ రాజ్ చేతికి అందించారు. తమ విజయం ఆమె కృషికి దక్కిన ఫలితమేనని ఆటగాళ్లు కీర్తించారు. ఈ చారిత్రక విజయం తర్వాత మిథాలీ మీడియాతో మాట్లాడుతూ.. "భారత్ ఎట్టకేలకు ప్రపంచకప్ గెలవడం పట్ల నేను చాలా సంతోషంగా, భావోద్వేగంగా ఉన్నాను. ఇది సంవత్సరాలుగా మేమంతా ఎదురుచూస్తున్న విషయం చివరకు మేము దానిని చూశాం" అని అన్నారు. భారత జట్టు అమోల్ మజుందార్ కోచ్‌గా, హర్మన్‌ప్రీత్ కౌర్ కెప్టెన్‌గా గ్రూప్ దశలో మూడు వరుస ఓటముల నుంచి పుంజుకుని చరిత్ర సృష్టించడం విశేషం.

మన ప్రజావాణి
Follow us on :
సమగ్ర తెలుగు దిన పత్రిక



# ముగ్గురు భామలతో నాగ్ రొమాన్స్



టాలీవుడ్ మన్మథుడు అక్కినేని నాగార్జున సోలో హీరోగా సినిమా వచ్చి చాలా కాలమవుతుంది. ఆయన్నుంచి ఆఖరిగా వచ్చిన సినిమా నా సామిరంగ. 99వ సినిమాగా వచ్చిన నా సామిరంగ మంచి హిట్ అవడంతో అక్కినేని ఫ్యాన్స్ కు నాగ్ 100వ సినిమాపై భారీ అంచనాలేర్పడ్డాయి. ల్యాండ్ మార్క్ మూవీని చాలా భారీగా ప్లాన్ చేయాలని నాగ్ కూడా చాలానే ప్రయత్నాలు చేశారు. కుబేర, కూలితో మంచి సక్సెస్‌లు.. అందులో భాగంగానే ఎంతో మంది డైరెక్టర్లు చెప్పిన కథలను విన్నారు. కానీ నాగ్ ను మెప్పించే కథలు రాకపోవడంతో ఆయన వేరే దారిలోకి వెళ్లి ఇతర హీరోలు నటించే సినిమాల్లో కీలక పాత్రల్లో కనిపించారు. అలా చేసిన సినిమాలే కుబేర, కూలీ. ఈ రెండు సినిమాలతో నటుడిగా మంచి సక్సెస్ అందుకున్న నాగ్ రీసెంట్ గానే తన 100వ సినిమాను సెట్స్ పైకి తీసుకెళ్లారు. తమిళ డైరెక్టర్ తో నాగ్100వ సినిమా ఎంతో మంది డైరెక్టర్ల కథలను విన్న నాగార్జునకు తమిళ డైరెక్టర్ రా కార్తీక్ చెప్పిన కథ నచ్చడంతో వెంటనే ఆయనకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చి ఆ సినిమాను సెట్స్ పైకి తీసుకెళ్లగా, ఈ మూవీ పవర్ ప్యాక్డ్ యాక్షన్ ఎంటర్టైనర్ గా ఉండబోతుందని నాగ్ ఇప్పటికే క్లారిటీ ఇచ్చారు. ఇదిలా ఉంటే ఇప్పుడీ సినిమా గురించి ఓ ఇంట్రెస్టింగ్ అప్డేట్ తెలుస్తోంది. మెయిన్ హీరోయిన్ గా టబు కింగ్100 వర్కింగ్ టైటిల్ తో తెరకెక్కుతున్న ఈ సినిమాలో నాగ్ సరసన ముగ్గురు హీరోయిన్లు నటించనున్నారని తెలుస్తోంది. అందులో సీనియర్ హీరోయిన్ టబు కీలక పాత్రలో నటిస్తుండగా, రీసెంట్ గా సుస్మితా భట్ మరో హీరోయిన్ గా ఎంపికైనట్టు సమాచారం. మూడో హీరోయిన్ గా ఓ ప్రముఖ హీరోయిన్ ను ఫిక్స్ చేయడానికి మేకర్స్ డిస్కషన్స్ చేస్తున్నారని, రీసెంట్ గానే ఈ మూవీకి సంబంధించిన ఓ చిన్న షెడ్యూల్ కూడా పూర్తైనట్టు తెలుస్తోంది. మరి ముగ్గురు భామలతో నాగ్ ఈసారి ఏ మేరకు మెప్పిస్తారో చూడాలి.



# కియారా చెప్పేసింది కాస్కోండిక!

అలనాటి అందాల బాలీవుడ్ తార మీనా కుమారి బయోపిక్ కి రంగం సిద్ధమవుతోన్న సంగతి తెలిసిందే. సిద్దార్ద్ పి. మల్హోత్రా ఈ సినిమా బాధ్యతలు తీసుకున్నారు. ప్రస్తుతం స్టోరీ సహా ప్రీ ప్రొడక్షన్ పనులు వేగంగా జరుగు తున్నాయి. అన్ని పనులు పూర్తి చేసి ఈ ఏడాదిలోనే పట్టాలెక్కించడానికి రెడీ అవుతున్నారు. అయితే మీనా కుమారి పాత్రలో బాలీవుడ్ నుంచి ఏ నటి రంగంలోకి దిగుతుంది? అన్నది ఇంత వరకూ సరైన స్పష్టత లేదు. తొలుత కృతి సనన్ పేరు తెరపైకి వచ్చింది. అటుపై కియారా అద్వాణీ వెలుగులోకి వచ్చింది. కానీ అధికారికంగా ఎలాంటి కన్పర్మేషన్ లేకపోవడంతో నటి ఎవరు? అన్నది క్లారిటీ లేకుండా పోయింది. అటు మేకర్స్ గానీ..ఇటు నటీమణులు గానీ ఎవరూ స్పందించలేదు. తాజాగా ఈ ప్రచారంపై కియారా పూర్తి క్లారిటీ ఇచ్చేసింది. మీనా కుమారి పాత్రలో తానే నటిస్తున్నట్లు అధికారికంగా వెల్లడించింది. కమల్ ఔర్ మీనా టైటిల్ తో ఈ సినిమా తెరకెక్కనుంది. ఇందులో మీనా కుమారి భర్త కమల్ పాత్ర ఏ నటుడు పోషిస్తారు? అన్నది ఆసక్తికరం. ఇంత వరకూ ఆ పాత్రకు సంబంధించి ఎంపిక కూడా పూర్తి కాలేదు. ఆమె జీవితం తెరిచిన పుస్తకం: కొంత మంది యువ నటుల పేర్లు పరిశీలిస్తున్నారు. ఈ పని మినహా ప్రీ ప్రొడక్షన్ పనులు పూర్తయ్యాయి.అయితే ఈ సినిమా మాత్రం వచ్చే ఏడాది ఆరంభంలోనే ప్రారంభించాలని మేకర్స్ సన్నాహాలు చేస్తున్నారు. ఈ లోగా మిగతా పనులు కూడా పూర్తి చేయనున్నారు. ఒక్కసారి మీనా జీవితంలోకి వెళ్తే... బాలీవుడ్లో ట్రాజెడీ క్వీన్ మీనా కుమారి కి పేరు గాంచారు. వృత్తి, వ్యక్తిగత జీవితం తెరిచిన పుస్తకం లాంటింది. నటిగా ఎన్నో క్లాసిక్ హిట్స్ తో తనకంటూ బాలీవుడ్ చరిత్రలో కొన్ని పేజీలు రాసిపెట్టారు. జీవితాన్ని చిన్నాభిన్నం చేసిన కారణాలు: సాహిబ్ బివి ఔర్ గులాం–, –దిల్ ఏక్ మందిర్–, –ఫూల్ ఔర్ పత్తర్–, –పకీజా లాంటి చిత్రాలో అప్పట్లో మీనా కుమారి ఓ సంచలనం. సినిమాలు చేస్తున్నంత కాలం మీనా కుమారి బాలీవుడ్ లో ఓ మెరుపు. అలాగే ఆమె వ్యక్తిగత జీవితం ఎంతో విషాధకరమైంది. ప్రేమ, నిరాశ, మద్యపానం అనే అంశాలు మీనా కుమారి జీవితాన్ని చిన్నాభిన్నం చేసాయి. వృత్తి గత జీవితంలో ఎంత గొప్ప సక్సెస్ సాధించిందో వ్యక్తిగత జీవితంలో అంతకంతకు కోల్పోయింది.

# లక్ష మందితో గ్రాండ్ ఈవెంట్!

## నవంబర్ 15న ఎస్ఎస్ఎంబి 29ఫస్ట్ లుక్ టీజర్ ,టైటిల్






ప్రస్తుతం దేశం మొత్తం చూపు దర్శక ధీరుడు రాజమౌళి ఇచ్చే అప్డేట్ పైనే ఉంది. రాజమౌళి ప్రస్తుతం మహేష్ బాబుని హీరోగా పెట్టి పాన్ వరల్డ్ లో ఓ సినిమా చేస్తున్న సంగతి మనకు తెలిసిందే. అయితే ఈ సినిమా అనౌన్స్ చేసి ఇన్ని రోజులైనా కూడా దీని నుంచి టైటిల్ కానీ హీరో ఫస్ట్ లుక్ కానీ అధికారికంగా రాలేదు.దాంతో మహేష్ బాబు అభిమానులు కాస్త నిరాశలో ఉన్న ఈ సమయంలో రాజమౌళి మహేష్ బాబు అభిమానుల్లో కొత్త జోష్ నింపబోతున్నారు. నవంబర్ 15న ఎస్ఎస్ఎంబి 29కి సంబంధించి ఫస్ట్ లుక్ టీజర్ తో పాటు టైటిల్ కూడా అనౌన్స్ చేయబోతున్నట్టు వార్తలు వినిపిస్తున్నాయి. ఇప్పటికే చిత్ర యూనిట్ రామోజీ ఫిలిం సిటీ లో ఈవెంట్ కి సంబంధించి సన్నాహాలు చేస్తున్నట్టు కూడా తెలుస్తోంది. ఫస్ట్ లుక్ టీజర్ లాంచ్ హైదరాబాదులో జరుగుతుందని, అలాగే అది జియో హాట్ స్టార్ లో లైవ్ స్ట్రీమింగ్ అవుతుందని కూడా వార్తలు వినిపిస్తున్నాయి.ఈ నేపథ్యంలోనే ఎస్ఎస్ఎంబి 29 మూవీకి సంబంధించిన గ్రాండ్ ఈవెంట్ ని రామోజీ ఫిలిం సిటీ లో చేయబోతున్నారట. ఈ ఎస్ఎస్ఎంబి 29 ఈవెంట్ కి దాదాపు లక్ష మంది హాజరు కావాలని ఓ పెద్ద ప్లాన్ చేస్తున్నట్టు ఇండస్ట్రీ వర్గాల్లో ఒక రూమర్ వినిపిస్తోంది. రామోజీ ఫిలిం సిటీ లో ఈ గ్లోబ్ ట్రోటర్ ఈవెంట్ సందడి ఇప్పటికే నెలకొన్నట్టు వార్తలు వినిపిస్తున్నాయి.. అలాగే జియో హాట్ స్టార్ లో లైవ్ స్ట్రీమింగ్ ద్వారా అక్కడున్న ప్రేక్షకులకు అందుబాటులోకి రానున్నట్టు తెలుస్తోంది. ఈ మధ్యకాలంలో హై ప్రొఫైల్ ఫిల్మ్ ఈవెంట్ల కోసం డిజిటల్ ఫ్లాట్ ఫారంలను ఎక్కువగా ఉపయోగిస్తున్నారు. అలా ఈ ఈవెంట్ కోసం కూడా రాజమౌళి డిజిటల్ ప్లాట్ఫారం ని ఉపయోగిస్తున్నట్లు తెలుస్తోంది.ఈ ఈవెంట్ ని ప్రత్యక్షంగా వీక్షించే వారితో పాటు ఆన్లైన్ వీక్షకుల్ని కూడా ఆకర్షించడం కోసం ఈ ఏర్పాట్లన్నీ జరుగుతున్నట్టు తెలుస్తోంది. ఇలా డిజిటల్ వేదిక ద్వారా లైవ్ స్ట్రీమింగ్ చేయడంతో పాటు ఇలాంటి ఒక పెద్ద ఈవెంట్ ని పెడితే ఈ సినిమా ప్రేక్షకుల్లోకి బలంగా వెళ్తుంది అనే ఉద్దేశంతోనే రాజమౌళి ఈ ప్లాన్ చేసినట్టు సమాచారం.అలాగే ఈ ఈవెంట్లో హాలీవుడ్ డైరెక్టర్ జేమ్స్ కామెరూన్ చేతుల మీదుగా ఈ సినిమా టైటిల్ లాంచ్ ఉంటుంది అనే వార్తలు కూడా వినిపిస్తున్నాయి. ఇక ఈ ఈవెంట్ లో మహేష్ బాబు, ప్రియాంక చోప్రా, రాజమౌళి, పృథ్వీరాజ్ సుకుమారన్ లతో పాటు చిత్ర యూనిట్ అందరూ హాజరవుతారని సమాచారం.

# శివగామిని కొత్త అవతార్‌కి మార్చిన వర్మ...!

రామ్ గోపాల్ వర్మ నుంచి సినిమా వస్తుందంటే ఒకప్పుడు ఉన్నంత ఉత్సాహం, ఆసక్తి ఇప్పుడు లేదు అని చెప్పక తప్పదు. ఆయన సినిమాల మేకింగ్ పై ఆసక్తి తగ్గించడం వల్లే ప్రేక్షకులు ఆయన సినిమాల పట్ల ఆసక్తి తగ్గించారు అనేది చాలా మంది అభిప్రాయం. వర్మ శ్రద్ధ పెట్టి సినిమాలు తీస్తే ఇప్పటికీ అద్భుతాలను ఆవిష్కరిస్తాడు అంటూ ఆయన అభిమానులు చాలా నమ్మకంగా ఉన్నారు. కానీ వర్మ ప్రతి సినిమాను సరదాగా ప్రకటిస్తున్నాడు, సీరియస్‌నెస్ లేకుండా రూపొందిస్తున్నాడు, లైట్ మోడ్ అన్నట్లుగా విడుదల చేస్తున్నాడు. దాంతో సినిమాలన్నీ కూడా ఇలా వచ్చి అలా వెళ్లి పోతున్నాయి. ఆయన మార్క్ ఎక్కడ కూడా కనిపించలేదు. ప్రస్తుతం రామ్ గోపాల్ వర్మ చేస్తున్న సినిమా ఏంటి అంటే చాలా తక్కువ మంది మాత్రమే చెప్పగలరు. చాలా మంది వర్మ మళ్లీ ఒక సినిమా తీస్తున్నాడా అన్నట్లుగానే మాట్లాడుతారు. వర్మ ఇప్పుడు పోలీస్ స్టేషన్ మే భూత్ సినిమాను రూపొందిస్తున్న విషయం తెల్సిందే. రామ్ గోపాల్ వర్మ కొత్త సినిమా... సాధారణంగా వర్మ ప్రతి సినిమాను కొన్ని నెలల గ్యాప్‌లోనే పూర్తి చేయడం మనం చూస్తూ ఉంటాం. కానీ రామ్ గోపాల్ వర్మ తాజా చిత్రం పోలీస్ స్టేషన్ మే భూత్ సినిమాకు ఎక్కువ సమయం తీసుకుంటున్నాడు. మనోజ్ బాజ్‌పాయి, జెనీలియా ముఖ్య పాత్రల్లో ఈ సినిమాను వర్మ ప్రకటించిన విషయం తెల్సిందే. సినిమా షూటింగ్ ప్రారంభం అయినప్పటి నుంచి ఏదో ఒక అప్‌డేట్‌ను వర్మ ఇచ్చి వార్తల్లో ఉంచే ప్రయత్నం చేస్తున్నాడు. కానీ జనాలు మాత్రం ఈ సినిమా సైతం వర్మ నుంచి వచ్చిన గత చిత్రాల మాదిరిగానే పేలవంగా ఉంటుందని భావిస్తున్నారు. అందుకే ఈ సినిమాను పెద్దగా పట్టించుకోవడం లేదు. కానీ కొందరు మాత్రం ఈ సినిమాలో మ్యాటర్ ఉంటుంది అనే విశ్వాసంను వ్యక్తం చేస్తున్నారు. తాజాగా ఈ సినిమాలో సీనియర్ హీరోయిన్ రమ్యకృష్ణ కీలక పాత్రలో కనిపించబోతుందని వర్మ స్వయంగా ప్రకటించాడు.





# వందేళ్ల తర్వాత చూద్దాం...

## అభిమాని ప్రపోజల్‌కు రష్మిక ఫన్నీ రిప్లయ్

సోషల్ మీడియాలో ఎప్పుడూ చురుగ్గా ఉండే ప్రముఖ నటి రష్మిక మందన్న, సోమవారం ఇన్‌స్టాగ్రామ్‌లో అభిమానులతో ముచ్చటించారు. 'ఆస్క్ మీ ఎనీథింగ్' సెషన్‌లో భాగంగా ఫ్యాన్స్ అడిగిన పలు ప్రశ్నలకు ఓపికగా, ఆసక్తికరంగా సమాధానాలిచ్చారు. ఈ క్రమంలో ఓ అభిమాని అడిగిన ప్రశ్నకు ఆమె ఇచ్చిన జవాబు ఇప్పుడు వైరల్‌గా మారింది."కాస్త తొందరగానే అడిగేస్తున్నా.. రాబోయే 400–500 ఏళ్ల పాటు నా వాలెంటైన్‌గా ఉంటారా?" అని ఓ నెటిజన్ రష్మికను ప్రశ్నించాడు. ఈ ఊహించని ప్రపోజల్‌కు రష్మిక అంతే చమత్కారంగా స్పందించారు. "ఈ 100 సంవత్సరాల తర్వాత కూడా మనం ఇదే జన్మలో బతికి ఉంటే.. అప్పుడు తప్పకుండా ఉందాం" అంటూ నవ్వుతూ, హృదయం ఎమోజీని జోడించి సమాధానమిచ్చారు.ఇదే సెషన్‌లో తన తదుపరి చిత్రం 'ది గర్ల్‌ఫ్రెండ్' షూటింగ్ అనుభవాల గురించి కూడా పంచుకున్నారు. "ఇతర సినిమాలతో పోలిస్తే 'ది గర్ల్‌ఫ్రెండ్' షూటింగ్ అనుభవం ఎలా ఉంది?" అని మరో నెటిజన్